మనలో మాట

"పంచతంత్రం లోని అయిదవ బాగం 'అసంప్రేక్ష్యకారిత్వం' బొమ్మల కథలు శ్రీ నండూరి రామమోహనరావుగారి మృదుమధుర కథనంతో శ్రీ "బాపూ" అపురూప రూప కల్పనగా చాలా సంవత్సరాల క్రితం ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులను ఉర్రూత లూగించాయి! మళ్ళీ మూడు దశాబ్దాల అనంతరం వాటిని యీతరం పాఠకులకు అందిస్తున్నాము– చాలా ఆనందంగా వుంది

పరీక్షలైపోయాయి శలవులైపోతున్నాయి ఫలితాలు వెలువడుతున్నాయి ఇదే సమయమని యింత కాలం ఆపిన– జెట్ స్పీడ్ సీరియల్సుని యిక మీదట– వరుసగా పాఠకులకు అందిస్తున్నాము– ఈ సంచికలో మీకు యీ సీరియల్స్ రూపురేఖలు కొంచెంగా అందుతాయి! ద్రౌపది సీరియల్ గత సంచికలో నే ప్రారంభమైంది రచయిత శ్రీ ప్రయాగ రామకృష్ణ – యిటీవల ముగిసిన శ్రీకృష్ణ కళ్యాణామృతం కథల ద్వారా పాఠకులకు యింకా సన్నిహితులైన కారణంగా చర్విత చర్వణం కాగలదన్న అనుమానంతో వారి పరిచయం మరోసారి యివ్వటం లేదు! పురాణ కథలు గాథలు చెప్పటంలో యీయన అందె వేసిన చెయ్యి కదా!

వీక్లీ పోస్ట్

శీర్షికలు

నిత్య నూత్న యవ్వనవతిలా కళ కళలాడుతున్న మా ఆంధ్ర పత్రిక వారం వారం ప్రవర్ధమానమవుతున్నది పత్రిక స్వరూప స్వబావాలు పూర్తిగా మారిపోయినప్పటికీ కథలలో గాని సీరియల్స్‌లో గాని క్వాలిటీ తగ్గకపోవటం ముదావహం కాలానుగుణంగా ఒక రకమైన దిగజారుతనం కనిపించినప్పటికీ నేటి తరం పాఠకులకు విందు బోజనంలా తయారు చేస్తున్నారు ముఖ్యంగా పాఠకులు ఎక్కువగా పాలొనే టిట్ పర్ టాట్ సాహితీ పజిల్ నలబీమపాకం వంటి శీర్షికలు ప్రవేశ పెట్టడం సంతోషించదగ్గ విషయం వేసవి సెలవులు కాబట్టి పిల్లల శీర్షిక ఏదైనా ప్రవేశపెట్టండి

– కె ప్రబాకరరావు చద్రాచలం

బిన్నమైన పత్రిక

నేడు వస్తున్న పత్రికలు ఎక్కువగా అన్నీ ఒకే మూసలో వుంటున్నాయి శృతిమించిన శృంగారమే పత్రిక పరమావధిగా బావిస్తున్నారు కొందరు అలాగే ఇంకొన్ని పత్రికల్లో అసలు కొత్త రచయితలు అన్నవారే కనబడరు ఎప్పుడూ స్టాండర్డ్ రచయితల రచనలు కార్టూన్లు మరెన్నో శీర్షికలతోనే వెలువడుతున్నాయి ఈ పద్ధతి మంచిది కాదు ఇలా అయితే ఆ అబిమానులకు పత్రికలపై మోజు తగిపోయే ప్రమాదం ఉంది అయితే ఇలాంటి పత్రికలకు బిన్నమైన ప్రవృత్తి గల శృంగారానికి తావివ్వని పత్రిక మన ఆంధ్ర సచిత్ర వారపత్రిక అంటే అతిశయోక్తి కాదేమో నేనెలా చెప్పగలుగుతున్నానంటే ఆంధ్ర పత్రికతో చేసిన ఇన్నేళ్ళ సంసారంలో (అయి మీన్ సన్నిహితం) నేను తెల్సుకున్న అనుబవం ఏమిటంటే పాత రచయిత (త్రు)లను పోషించడమే కాదు కొత్త రచయిత (త్రు)లను ప్రోత్సహించడం ఆంధ్రపత్రిక ప్రత్యేకత

– మడగల గోవిందరావు విజయనగరం

(74 వ పేజీ చూడండి)

పదండి లోపలికి!

విడి ప్రతి వెలరు 3 50



ముఖచిత్రం
రమ్యతార రజని
(కాజాస్)
క్రికెట్‌కింగ్ రిచర్డ్స్

పైవారం
ప్రపంచ టేబుల్ టెన్నిస్‌పై
ప్రత్యేక వ్యాసం

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి 1914 మద్రాసు | సంచిక 38

12-5-1989 విజయవాడ

వ్యవస్థాపకులు: దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారు

సంపాదకులు శివలెంక శంభుప్రసాద్ (1938-1972)

శ్రీశుక్లనామ సం చైత్ర శు సప్తమి

మన క్రికెట్ జట్టు తిరోగమనం!

వెస్టుయిండీస్‌లో దిలీప్ వెంగ్‌సర్కార్ నాయకత్వంలో భారత క్రికెట్ జట్టు పర్యటన పూర్తి అయింది ఒన్‌డే పోటీలలో గాని టెస్టు పోటీలలో గాని– మన వాళ్ళు సిరీస్ తీసుకుంటారని ఎవ్వరూ అనుకోలేదు కాని కనీసం ఒక్క వన్‌డే ఒక్క టెస్టు మ్యాచ్ అయినా గెలిచి వస్తే– పరువు ప్రతిష్ఠలు యినుమడించేవి! కాని ప్రపంచ వ్యాప్తంగా మంచి పేరు ఆకర్షణ సంపాదించుకున్న మన క్రికెటర్‌లు యీ సారి టీము స్పిరిట్ లేనివాళ్ళు అనిపించుకున్నారు నిజానికి వెస్టిండీస్‌ని వారి గడ్డ మీద ఓడించి రావడం అసాధ్యం అజిత్ వాడేకర్ టీము తరువాత అటువంటి ఘనత మన వాళ్ళెవ్వరికీ రాలేదు ఈ సారి మన టీములో అనుభవజ్ఞులు– పరుగులు ధుంత్రవతుగా తీయగల బ్యాటింగ్ దీరులు వున్నారనే పరిశీలకులు భావించారు ప్రపంచంలో నే నెంబర్ వన్ బ్యాట్స్‌మాన్‌గా కీర్తింపబడుతున్న దిలీప్ వెంగ్‌సర్కార్ నాయకత్వంలో వెళ్తున్న యీ టీములో శ్రీకాంత్ అజారుద్దీన్ సిద్ధూ అరుణ్‌లాల్, విజయ్ మంజ్రేకర్ రవిశాస్త్రి లాంటి స్పెషలిస్టు బ్యాట్స్‌మన్ వుండంగా వీరంతా ఒకసారి కాకపోతే ఒకసారైనా టీమ్ కోసం పెద్ద స్కోరు చేస్తారనుకుంటే ప్రతీసారి చావు తప్పి కన్ను లొట్టోయినట్లు– యీ జట్టు బ్యాటింగ్ పెద్ద స్కోరు సాధించడంలో విఫలమైపోతూ వచ్చింది క్యాప్టన్సీ బాధ్యత మీద పడటంతో దిలీప్ వెంగ్‌సర్కార్, టెస్టు మ్యాచ్‌లలో మరీ– బ్యాటింగ్‌లో విఫలమవుతూ రావడం– అందరినీ కలత పరిచింది! అంతే గాకుండా ఓడిపోయిన వెంటనే మన జట్టు నాయకుడు కొంత హుందాతనం ప్రదర్శించడానికి బదులు అంపైరింగ్ మీద బౌలర్‌ల వైఫల్యం మీద మాట్లాడటం భారతీయ క్రికెట్ ప్రియులను కొంత యిరకాటంలో పడవేసిన మాట నిజమే రెండో టెస్టు మ్యాచ్ బ్రిడ్జ్ టవున్‌లో మన జట్టు ఓడిపోగానే మాట్లాడుతూ తన స్థాయికి తగని విధంగా దిలీప్ మాట్లాడటం విచారించవలసిన అంశం మా జట్టులో బౌలర్ లెక్కడ? అని భారతీయ క్రికెట్ టీము నాయకుడు అనడం– ఇండియాలోని అతని ఫ్యాన్స్‌ని కూడా కష్టపెట్టింది వాస్తవానికి విఫలమైంది బ్యాట్స్‌మన్! బౌలర్‌లు కాదు మాల్కమ్ మార్షల్ అంబ్రోస్ కర్ట్నీ వాల్ష్ బిషప్‌ల షార్ట్ పిచ్‌డ్ బంతులను ఏం చేయాలో తోచక– తాము గాయపడుతూ – అవుట్ సైడ్ ది ఆఫ్ స్టిక్ అవే ఫ్రమ్ ది వికెట్– బంతులను వెంటాడుతూ అవుట్ అయిపోడం లేదా తల మీద భుజం మీద బౌన్సర్‌లను తీసుకొని గాయపడటం చేస్తూ ఆడిన బ్యాట్స్‌మన్ కన్నా– రిచీ రిచర్డ్‌సన్ గ్రీనిడ్జ్, హేయన్స్, రిచర్డ్స్ లాంటి బ్యాట్స్‌మన్ ధాటికి తట్టుకుంటూ మన బౌలర్‌లు ముఖ్యంగా కపిల్‌దేవ్ పేరు పెట్టి పేర్కొనదగిన రీతి బౌలింగ్ చేయడం వొక్కటే– మరే విధంగాను తృప్తి నివ్వని-యీ పర్యటనలో కొసమెరుపు

శాస్త్రి సిద్ధూ మంజ్రేకర్‌ల సెంచురీలు వారి వ్యక్తిగత రికార్డ్‌లకే తప్ప టీము ప్రత్యర్థి జట్టుకి గట్టి పోటీ యివ్వటానికి పనికి రాలేదు పాపం హిర్వానీ, అర్షాద్ అయూబ్‌లు అట్టా చెయ్యి త్రిప్పుతూనే వున్నారు!– పైగా రిచర్డ్స్‌ని అంతా కింగ్ అంటూంటారు కాని అతను మైదానంలో ఆడుతున్నప్పుడు ప్రత్యర్థి బ్యాట్స్‌మన్ సంయమనం కోల్పోయే రీతి హావభావ చేష్టలు చేస్తాడు ఆ మాట కొస్తే అతని టీమ్ మేట్స్ కూడా స్థాన బలిమి వున్నప్పుడు– చాలా అల్లరి చేష్టలు చేస్తారు–


ఒకనాటి క్రికెట్‌లో సి కె నాయుడు నాటి నుంచి సునీల్ గావాస్కర్ దాకా వుండే జెంటిల్మన్ క్రికెట్ యివాళ లేదు– యుద్ధరంగానికో రోదసీ యాత్రకో వెళ్తున్నట్టు– రకరకాల కవచాలతో రంగంలోకి దిగుతున్న బ్యాట్స్‌మన్– బంతి వికెట్‌కి ఎడంగా గెంతి పారిపోయినా హవీజ్‌దాట్ అంటూ అంపైర్‌ని బెదరగొట్టే రీతి అంతెత్తు ఎగురుతూ అరిచే బౌలర్‌లు– సందర్భశుద్ధి లేని వ్యాఖ్యానాలు ఫీల్డులో నే చేసే క్రికెట్ యోధులు యివాళ తయారైనారు పిచ్ మీద ఎంత ప్రతాపం చూపుతారో వీరిలో చాలా మంది కలం పట్టుకొని ఆ తరువాత కాలమిస్టులుగా పత్రికలలో కూడా అంత ప్రతాపం చూపుతూ వుంటారు మనదేశంలో యిటీవల క్రికెట్ కంట్రోలు బోర్డుకీ ఆటగాండ్రకీ మధ్య సయోధ్య సాంతన పరస్పర గౌరవాదరణలు కూడా బాగా తగ్గిపోతూ వస్తున్నాయి! శ్రీకాంత్ అజారుద్దీన్‌లు అన్‌ఫిట్ అవడం దురదృష్ణమే కాని అదే అన్‌ఫిట్ అజారుద్దీన్ చివరి టెస్టు ఆడవలసి రావడం విచారకరం! క్రికెట్ బోర్డు క్రికెట్ ఆటగాళ్ళు ఇరుపక్షాలవారు అవసరానికి మించి సంయమనం పాటిస్తే తప్ప క్రికెట్ ఆట కాగితాల మీద కలాల తో ఆడే దుస్థితి యివాళ మనకి తొలగిపోదు! వైఫల్యానికి వెయ్యి కారణాలు– విజయానికి విజయమొక్కటే కారణం అన్న సామెత వుంది అందుకనే తాను చివరి టెస్టు వరకూ బ్యాట్‌తో విఫలమవుతున్నా– తన జట్టును విజయపంథాలో నడుపుతూ చివరి ఒక శతకం కొట్టి భారతీయ బౌలర్‌ల గుండెల్లో చెరగని ముద్ర వేసిన కింగ్ రిచర్డ్స్‌ను అతని టీమునూ అభినందిస్తున్నాము సందర్భవశాత్తు– నాలుగు వేల పరుగులు సాధించి రికార్డు దక్కించుకున్న కపిల్‌ని చివరి టెస్టులో అతని బౌలింగ్ దాటిని కూడా అభినందిస్తున్నాము! వెస్ట్ యిండీస్ పిచ్ విదేశీ క్యాప్టన్‌లకి బలిపీఠం అంటారు అదే మన దిలీప్ వెంగ్‌సర్కార్ విషయంలో నిజమైతే – కపిల్‌దేవ్ తిరిగి నాయకత్వం అందుకున్నట్లే! ఏది ఏమైనా భారతీయ జట్టు ఒక టీము స్పిరిట్‌తో ఆడటంలో యింకా శిక్షణ పొందవలసి వున్నది! ●

ముఖ్య సంపాదకుడు శివలెంక రాధాకృష్ణ

ముద్రాపకుడు, ప్రచురణకర్త శివలెంక నాగేశ్వరరావు


ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ 3, ఫోన్‌లు 75667, 6[illegible]247, 6[illegible]5569





కాం(గ్రెస్‌కి వటవృక్ష చాయ!

ఆం(ధ(ప్రదేశ్ కాం(గ్రెస్‌లో ఆది నుంచి వుంటూ– మద్యలో తిరుగుబాటు ద్వజం ఎత్తినా– తిరిగివచ్చి అదే మన్నన పొందుతూ– అనేక యుద్ధముల నారియు తేరిన వృద్ధమూర్తి డా మ(ర్రి చెన్నారెడ్డి మరో సారి చాలా కాలం తరువాత పీఠాదిపతి అయినాడు పెద్దమనుషుల వొడంబడిక మీద సంతకాలు చేసిన పెద్దమనుషులలో ఆయన ఒకడు– (ప్రదానమం(త్రుల రా(ష్ట్రం ఉత్తర(ప్రదేశ్‌లోను అల్లకల్లోల రా(ష్ట్రం పంజాబ్‌లోను గవర్నర్‌గా పని చేసిన డాక్టర్ మ(ర్రి చెన్నారెడ్డికి– దేశ రాజకీయాలు అదిష్టానవరం మనస్తత్వం– తెలుసు మాజీ రా(ష్ట్ర ముఖ్యమం(త్రులతో అతిముఖ్యుడు కనుక రా(ష్ట్ర కాం(గ్రెసు వ్యవహారాలు కూడా ఆయనకి బాగా తెలుసును అయితే యిప్పటి రా(ష్ట కాం(గ్రెస్ పార్టీలోని మురా తగాదాలకి – ఆయన కాలం నాటి తగాదాలకి మద్య వున్న అంతరం అంచనా కట్టగలగటంలోనే ఆయన గొప్పతనం అంతా యిమిడి వుంటుంది చెన్నారెడ్డికి అదిష్టానవరం అందించిన కార్యవర్గం చాలా పెద్దది ముందు దాన్ని మేనేజ్ చేయడంలోనే వుంటుంది మజా అంతా! శ్రీ జనార్ధనరెడ్డిని ఎన్నో తర్జనబర్జనల తరువాత– నియమించి ఆరు మాసాలలో (ప్రచార కమిటీలోకి పంపించిన అదిష్టానవరం అందుకు తగిన కారణాలు చూచాయగానైనా చెప్పలేదు అప్పటి కార్యవరాన్ని ఎయిర్ బస్ కార్యవరం అన్నారు యిప్పుడు పార్టీ (ప్రదానకార్యదర్శికె యస్ సంగ్ తయారు చేసి (ప్రకటించి కాపీ డాక్టర్ చేత వుంచినట్లు చెన్నారెడ్డి గారే చెబుతున్న (ప్రదేశ్ కాం(గ్రెస్ కార్యవరం కూడా చిన్నదేం కాదు– 12 మంది ఉపాద్యక్షులు 14 మంది (ప్రదాన కార్యదర్శులు వున్నారిందులో వీరు గాక మరి 14 మంది జాయింటు సె(క్రటరీలు 32 మంది విభిద మురాలకు (వరా ల నాలి కాబోలు సారీ) చెందిన కార్యవర సభ్యులూ వున్నారు యింకా శాశ్వత ఆహ్వానితులున్నారు కొత్తగా ఎర్పాటైన (ప్రచార కమిటీ వున్నది ఇందులో హేమాహేమీలయిన మాజీలున్నారు రా(ష్ట్రంతో పునరావాసం కోరుకునే ఎ వి శివశంకర్‌ల సహా జలగం ఎన్ జి రంగా బాగారెడ్డి విజయ బాస్కరరెడ్డి మున్నగు మాజీలెందరో వున్న (ప్రచార కమిటీలో జనార్ధన్‌రెడ్డి తాజా మాజీ (ప్రదేశ్‌కాం(గ్రెస్ అద్యక్షుడు కూడా ముఖ్యసభ్యుడు– చెన్నారెడ్డి గారు పదవి



స్వీకరిస్తూనే– జనార్ధన్‌రెడ్డి గారికి చురుక్కుమనిపించే వ్యాఖ్య చేశారు గత ఆరు మాసాలుగా పార్టీ శూన్యంలోవుందన్నారట ఆయన ఈయన వెంటనే రియాక్ట్ అయినాడు–

అసలు జిల్లా కృష్ణాలో నేయీ ఎయిర్ బస్ కార్యవరం పట్ల గొప్ప నిరుత్సాహం అసంతృప్తి కనపడ్డది ఏది ఏమైనా డాక్టర్ మర్రి కప్పావిప్పా సమర్ధునిగా వాసికెక్కిన అనుభవజ్ఞుడు 1971 లో లోక్‌సభకి ఆయన తెలంగాణా ప్రజాసమితి పేరిట 14 లోక్‌సభ స్థానాలకు పోటీ చేసి యిందిరమ్మ మీద 10 స్థానాలు గెల్చుకొని అందర్నీ చకితుల్ని చేసిన వాడు ఇవాళ రాష్ట్రంలో విశ్వామిత్ర ప్రభంజనానికి ఎదురు నిలిచేలా కాంగ్రెస్ పార్టీని– ఒక త్రాటి మీదికి – కనీసం ఎన్నికలయ్యేంత వరకైనా నడిపించగల సమర్ధుడాయనే అని పొలిటికల్ పండిట్స్ అంచనా

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ యిప్పుడు 1984 నాడున్నంత గట్టిగా లేకపోయినా యింకా గ్రామ ప్రాంతాలలో పటిష్టంగా వుంది పెరిగిన పాల దరలు బస్సు రేట్‌యి– ఆత్మగౌరవం కోసం ఎన్నికల సమయంలో మరిచిపోగల తెనుగు వోటర్‌లను ఆకట్టుకోడానికి తిట్టు కవిత్వం కన్నా– పకడ్బందీ వ్యూహం– అమలు చేయగల ఎన్నికల ప్రణాళిక– గ్రామ ప్రాంతాల కేడర్ యివీ కాంగ్రెసు (ఐ)కి యివాళా డా మర్రి అందించవలసిన టానిక్స్– అప్పుడు మంచి పోటీ వుంటుంది– అంతేకాని చిల్లరమల్లర పాయల వల్ల టి డి ఎ కేడర్ దెబ్బతిన్నదనుకుంటే కాంగ్రెసును మరి 10 మంది చెన్నారెడ్లు కూడా కాపాడలేరు

పాల ధరల పొంగు!

ఆంధ్రదేశం అంటే తేనె పాలూ దాన్యం యింకా యేవేవో పొంగుతాయంటారు కాని యిక్కడ వాటి దరలు మాత్రం పొంగుతూ వుంటాయి నీళ్ళ పాలకి చక్కటి పేరు టోన్డ్ మిల్క్– వెన్నె తీసేసిన తెల్లని నీళ్ళకి ప్రాజెక్టు పాలు అని పేరు దీని కోసం నెల మొదటి వారంలో క్యూలో నిలబడి కార్డు కొనుక్కొని– తెల్లారగట్ల లేచి మళ్ళీ పాల కేంద్రానికి వెళ్ళి అక్కడ– మళ్ళీ క్యూలేని గుంపు ద్వారా పాల పొట్లాం తెచ్చుకోవాలి రూలు ప్రకారం ఎనిమిది గంటల దాకా ప్యాకెట్‌లు వుంచాలి కాని ఐదున్నరకి వెళ్ళినా ఎండాకాలం కదూ అయిపోతాయి అంటాడు మిల్క్ బూత్ యజమాని (అతను యజమాని కదా) అక్కడసలు ఎవ్వరూ వుండరు లేట్‌గా వెళ్తే– అయినాసరే యిన్ని తంటాలు పడి గవర్నమెంట్ మీద నమ్మకంతో పాల ప్రాజెక్టు పాలు కొనుక్కొని అందులో సోడా బైకార్బనేట్ కలిపి కాచుకొని ఎలాగో జీవనం వెళ్ళదీసే మద్యతరగతి ఎటీ ప్రాణులకి– తరుచుగా దరలను పెంచే గండం తప్పదు పాల సేకరణ దరలు పెరిగినా– వుద్యోగులు జీతాలు పెరిగినా పవర్ కట్స్ వాటర్ కట్ వచ్చినా ఏమొచ్చినా వోటర్ ల మీదకే ప్రమాదం– దరలు పెంచడం గవర్నమెంట్ ఆజ్ఞాయిషీ క్రింద వున్న సంస్థలకి హాబీ లాగుంది బస్సు రేట్‌లు పెంచుతాం పెంచుతాం అని బెదిరిస్తూ– ఎన్నికల సంవత్సరంలో అందులోనూ ఎండాకాలంలో ఒక్కసారి పాల రేటు (టోన్డ్ పాల రేటు)ని లీటర్‌కి అరవై పైసలు పెంచడం ఎంత దారుణం!? అన్నా రామచంద్రా పాలు కొనలేక పోతున్నామయ్యా అంటున్నారు యిల్లాండ్రు బస్సు రేట్‌లు పెంచడానికి తటపటాయిస్తున్న పెద్దలు– పాల రేటు నిస్సంకోచంగా పెంచడం చూస్తే– పట్టణాలలో వుండే వాళ్ళ మీద యింత ఎసరు కనికరం లేదన్నమాటేగా! అని ఒక రిటైర్డ్ స్కూలు టీచర్ మిల్క్ బూత్ వోనర్‌ని అడిగితే– వెళ్ళి ఎన్ టి ఆర్ నడగండి– అని జవాబిచ్చాడు అచ్చం వోనర్ లాగే! గవర్నమెంటు పెంచింది కదా దరలు అని ప్రయివేటు పాల దరలు మండుటెండా కాలంలో మరింత పెరుగుతాయి దాంతో టీ దరలు పెరుగుతాయి టీ దరలు పెరుగుతే రిక్షా కార్మికులకు అన్యాయం జరుగుతుంది– ఇదంతా చాలా గొలుసు వ్యవహారం– కాని పాల కార్డులు యీపాటికి అందరూ బుద్ధిగా కొనేసి వుంటారు


అందుకే అన్నాడో కవి

పాలకై పంచదారకై
కిలో అక్కుళ్ళకై క్యూలోన
నిల్చు జనులు పయోజనులు అన్నాడు

పయోజనులు అనగా వోటర్‌లు



ఈ ఘటోత్కచుని పేరు "ఆంద్రే"




ఏడడుగుల ఏడంగుళాల పొడవు 237 కిలోల బరువు వున్న "కాటా కుస్తీ వస్తాదు ఆంద్రే" గోదాలోకి ఒక పెద్ద రాక్షసుడిలాగ దిగుతాడు— అతడంటే అమెరికాలో కుస్తీ అభిమానులు పిచ్చెత్తిపోతారు.

ఒక కుస్తీ ప్రదర్శన ఏర్పాటు చేస్తే 90 వేల మంది కుస్తీ పిచ్చిజనం హాజరైనారట! అది ఒక రికార్డు. పోప్‌గారి సభలకే 70 వేలకి మించి జనం రారు. అందరికన్నా ఘనుడైన మల్లుడు "హల్క్ హోగాన్" మల్లులకి మల్లుడిగా వాసికెక్కినవాడు. అతణ్ని యీ జైంట్ ఆంద్రే "ఉఫ్" మని వూదేశాడు. నడిచే కొండలాంటి ఆంద్రే అసలు ఫ్రెంచివాడు. అక్కడ యితణ్ని ఎవ్వరూ పట్టించుకోలేదు. అమెరికా వచ్చాడు. ఇతనికి అమెరికన్‌లు "కనక వర్షం" కురిపిస్తున్నారు. ఇరవై లక్షల డాలర్లు, గోదాలో ప్రత్యర్థులను చావచంపి సంపాదించిన— ఆంద్రేని— అమెరికాలో చాలామంది "ఆండి" అని పిలుస్తుంటారు. అతను అమెరికన్ అని వాదిస్తుంటారు – ఈ కలియుగ ఘటోత్కచుడికి మామూలు ఇండ్లు— వాహనాలు— కుర్చీలు అవీ చాలవు. అందుకని (బొమ్మ చూడండి) పెద్ద యిల్లు కట్టుకుంటున్నాడు. అందులో 8 అడుగుల పొడవు వున్న గట్టి మంచం ఒకటి తయారు చేయించుకుంటున్నాడు. కాని అతనితో కాపురం చేయగల అందాలభామయే దొరకటంలేదు. తనలాగ ఆరడుగులు అంత లావు వున్న తాటకిలాంటి భామిని తనకక్కరలేదంటున్నాడు "ఆంద్రే"— చక్కని చుక్క అతి నాజూకైన అమ్మాయి— యించక్కా తన ఎదలో వొదిగిపోయే 'మరుదంతి' కావాలంటున్నాడు ఆంద్రే. అతనంటే పడిచచ్చే "లేడీ ఫ్యాన్స్" ఉన్నారు కాని అతనితో పడకగదికి రాగల ధైర్యం లేదు ఎవరికీ. ఈ మహాబలుడు సినిమాల్లో నటించాడు. "ప్రిన్సెస్ బ్రైడ్" అనే చిత్రంలో ఒక మంచి బలశాలి వేషం వేశాడు. అందరూ చకితులైనారు. చూస్తేనే భయంవేస్తుంది. అతని నవ్వు పిడుగులు పడ్తట్లుంటుంది. అట్లాంటిది పెద్ద మనిషి వేషమా?— అని ఇవాళ తాను వూహించలేనంత ధనం ఆర్జించాడు యీ మహాకాయుడు. అందుకే అతనికి అతని శరీరమంటే గొప్ప యిష్టం— దాంతోనే అందరికీ "కష్టం" కలిగించకలిగినా సరే— కలిగించకుండా వినోదం ప్రసాదించి, బంగారం పండించుకుంటున్నాడు ఆంద్రే. అవును అతని "కాయ కష్టమే" కదా యివాళ లక్షల ఆస్తి.



"వధువు" కావాలంటున్నాడు!!


మీ పాపాయికి ఇవ్వండి కూరగాయలలోని మంచి పుష్టి
ముందుగానే వండిన
ఫారెక్స్®-వెజ్
6 నెలల నుంచి
క్రొత్త ఫారెక్స్-వెజ్ విటమిన్లు సమృద్ధిగా గల కాయగూరలు - క్యారట్లు, టమాటాలలోని మరియు పేసరపప్పులోని సహజమైన పోషణ గుణములతో కూడినది.
ముందుగానే వండినది, కనుక మీ పాపాయి యొక్క సున్నితమైన జీర్ణశక్తికి అనుకూలమైనది.
ఫారెక్స్-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.
Nutritious
Farex-veg®
WITH CEREAL VEGETABLES, DAL AND MILK
ఫారెక్స్ పోషకాహారాల శ్రేణిలో ఇప్పుడు కలవు: 1. పాలతో కూడిన ఫారెక్స్-సిరియల్ 2. ఫారెక్స్-వెజ్ 3. ఫారెక్స్-ఎగ్



టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ జంబులింగం– తనా పదవిలోకి వచ్చేక డిపార్టు మెంటులో ప్రవేశపెట్టిన మార్పుల గురించీ – సాదించిన అబివృద్ధి గురించీ తన క్రింది ఉద్యోగికి ఉపన్యాస రూపంలో చెబుతూండగా ఫోన్ మ్రోగింది ఆయన వెంటనే రిసీవరందుకుని – హలో! టెలి కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ జంబులింగం స్పీకింగ్! అన్నాడు

పేరుకు ముందు తన హోదాను తగిలించడం ఎన్నడూ మరువని కారణంగా చాలా మందాయన ఇంటిపేరే టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ అని పొరబడుతూంటారు ఇంట్లో వాళ్ళయితే ఇంటి పేరు మరిచిపోయారు

నమస్కారం సార్! నా పేరు వీర వెంకట సత్యనారాయణ అర్జంటుగా మీరు నా ఎర్యాదు వినాలి సార్! అంటూ తన ఇంటి చిరునామా ఫోన్ నంబరు చెప్పి – మా ఫోన్ తిన్నగా పనిచేయడం లేదుసార్ ఎన్ని సార్లు ఎర్యాదు చేసినా ఎవరూ రావడం లేదు సార్! అన్నాడు ఫోన్లో మాట్లాడుతున్న అవతలివ్యక్తి


ఇలాంటి కంప్లయింట్సు జంబులింగానికి కొత్తకాదు ఆయన వెంటనే – సరే – మీ వివరాలు నోట్ చేసుకున్నాను మా వాళ్ళు వస్తారు– అని ఫోన్‌పెట్టేశాడు

ఆయన క్రింది ఉద్యోగి కుతూహలంగా – ఎవరు సార్ ఫోన్ చేసి ? అనడిగాడు

ఆఁ ఏదో పెర్సనల్ కాల్‌లే– అన్నాడు జంబులింగం అంత వరకూ తను సాదించిన అబివృద్ధి గురించి చెబుతున్న మూలాన జంబులింగానికీ ఎర్యాదు గురించి క్రింది ఉద్యోగికి చెప్పడానికిది సమయం కాదని ఎంచింది

ఆ సాయంత్రం జంబులింగం ఇంటికి అతిథులొచ్చారు డిపార్టుమెంటులో తను సాధించిన విశేషాల గురించి ఆయన వారికి వివరిస్తూండగా ఫోన్ వచ్చింది సాధారణంగా ఎప్పుడూ ఫోన్‌కు పక్కగా కూర్చోవడం జంబులింగం అలవాటు అందుకని ఆయన వెంటనే రిసీవరెత్తి – హల్లో! టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ జంబులింగం స్పీకింగ్! అన్నాడు

జంబులింగం గారా– నమస్కారం సార్– నా



వాషింగ్టన్‌లో యిటీవల జ... సమావేశంలో యాపిల్ పండ్ల ప్రయో... చర్చ జరిగింది. ప్రముఖ నటి మెరిల్ స్ట్రీప్ ఈ చర్చలో పాల్గొని ప్రసంగించారు. ఈమె 'మదర్ అండ్ అదర్స్' అనే ఆహార కార్యాచరణ సంఘం అధ్యక్షురాలిగా వుంటోంది. యాపిల్స్ సురక్షితమైనవన్న సాక్ష్యాధారాలున్నట్టు ఫెడరల్ ఏజెన్సీలు చెప్పటాన్ని ... విశ్వసించటం లేదంటోంది స్ట్రీప్. ఏపిల్ పండ్ల తొక్కల్లో కేన్సర్ ప్రమాదం వుందని ఒక వాదం!

పేరు వీరవెంకట సత్యనారాయణ. నా ఫిర్యాదు విషయమేం చేసారు. సార్!" అన్నాడవతలి వ్యక్తి.

"మా వాళ్ళు రాలేదా?" అన్నాడు జంబులింగం చిరాగ్గా.

"వచ్చారు సార్. ఓ అరగంటసేపు నా టెలిఫోన్తో ఆడుకుని ఏ లోపమూ లేదని చెప్పి వెళ్ళిపోయారు....."

"అయితే వాళ్ళు చెప్పిందే నిజం–" అని ఫోన్ పెట్టేశాడాయన. తన మాట మేరకు డిపార్టుమెంటు మనుషులు వెంటనే వెళ్ళి నందు కాయనకు రవంత గర్వంకూడా కలిగి తనలో తనే ముసిముసిగా నవ్వుకున్నాడు.

"ఏమిటిసార్–" అనడిగారతిథులు కుతూహలంగా.

"ఏమీలేదు. మా డిపార్టుమెంటును మెచ్చుకుంటూ ఎవరో ఫోన్ చేశారు. ఇది నాకు మామూలే–" అన్నాడు జంబులింగం.

మర్నాడాయనకు బయటెక్కడో అఫీషియల్ మీటింగుంది. ఆరోజే కూతురి పెళ్ళి గురించి – చూపులకొచ్చిన వారు నిర్ణయం తెలియబరుస్తారు. కబురు తీసుకుని బావమరిది పదకొండింటికి రావాలి.

"కబురు తెలియగానే – ఇంట్లో ఎవరో ఒకరు నాకు ఫోన్ చేయండి–"అంటూ ఆయన భార్యకు ఫోన్ నంబరిచ్చి వెళ్ళాడు.

మీటింగులో ఉండగా కూడా తను ఫోన్ దగ్గరే కూర్చుని – సరిగ్గా పదకొండు గంటల ప్రాంతంలో నాకు ఫోన్ వస్తుంది–" అని మిగతా వారికి చెప్పాడు.

మీటింగు పదిగంటలకు ప్రారంభమయింది. వివిధ సంస్థలకు సంబంధించిన అధినేతలు డిపార్టుమెంట్సు నిర్వహించడంలో తమకున్న సమస్యల గురించి చెప్పుకుంటున్నారు. కాసేపటికి జంబులింగం కలగజేసుకుని తను డిపార్టుమెంటులో సాధించిన ఘన విజయాల గురించి చెబుతూండగా బల్లమీద ఫోన్ మ్రోగింది. ఆయన టైము చూసుకున్నాడు. పదకొండూ అయిదయింది.

"బావమరిది వచ్చేశాడన్నమాట – ఏం కబురు తెచ్చాడో–" అనుకుంటూ రిసీవరెత్తి –"హలో టెలికమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ జంబులింగం స్పీకింగ్–" అన్నాడు జంబులింగం.

"మీరేనా? నమస్కారం సార్! నా పేరు వీరవెంకట సత్యనారాయణ. మీకు గుర్తుండే ఉంటాను. నా ఫిర్యాదు విషయం ఏం చేశారుసర్!"

"మావాళ్ళొచ్చి చూశారుగా – కొన్నాళ్ళు వేచి చూడండి....."

"ఏం వేచిచూడడం సార్! మా చెల్లాయిని అత్తారు మాయింటికి రానివ్వడం లేదు. మా బావ మంచివాడే కానీ ఏమీ చేయలేక ఫోన్లో మాట్లాడుకోండని సలహా యిచ్చాడు. ఇప్పటికి ముప్పై సార్లు ఫోన్ చేశాను ముప్పై రోజుల్లో – ఒక్కసారీ ఆ నెంబరు దొరకదే!" అందవతలిగొంతు అసహనంగా.


"నేను నమ్మను ఫిర్యాదులు చేయడం మీకలవాటై ఉంటుంది. నేనెక్కడుంటే అక్కడికి వెదుక్కుంటూ ఫోన్ చేస్తున్నారు. ఇది మర్యాదకాదు......"


"నిజం చెప్పాలంటే నాకు మీనంబరు తెలియదు సార్.... నేను మా చెల్లాయికి ఫోన్ చేయాలనుకున్నప్పుడల్లా ఏదో రాంగ్ నంబరు తగుల్తోంది. ముప్పై సార్లలో మూడు సార్లు మీనంబరు తగిలింది. ఎలాగూ తగిలింది కదా అని ఓ ఫిర్యాదు చేస్తున్నాను......" అందవతలిగొంతు దీనంగా.

జంబులింగం ముఖం అదోలాగైపోయింది.

"ఏమిటి విశేషం?" అన్నాడు జంబులింగం పక్కనున్న వ్యక్తి.

పాపం.... జంబులింగం... ఏం చెబుతాడు? ●





(గత సంచిక తరువాయి)

జరిగినకథ- 1 ద్రుపదరాజ పుత్రిక కృష్ణ స్వయంవరం ధృష్టద్యుమ్నుడు మత్స్యయంత్రాన్ని ఛేదించిన వానినే తన చెల్లెలు పెళ్ళాడుతుందని ప్రకటించాడు. రాజకుమారులందరూ విఫలులయ్యారు ఒక విప్ర కుమారుడు మత్స్యయంత్రాన్ని ఛేదించి ద్రౌపది చెయ్యినందుకోగలిగాడు. ద్రుపదునికి గతం కళ్ళ ముందు కనబడసాగింది

అది గంగ నదీ తీరంలో బరద్వాజ మహర్షి ఆశ్రమం ఆ మహర్షి ఆశ్రమం యీ భూమ్మీదనే అందంగా ఆహ్లాదకరంగా వుంటుంది ఆశ్రమం ముందు భాగంలో పవిత్ర హోమగుండం వుంది అల్లంత దూరంలో మదుమాలతి తీగ ఒకటి మామిడి చెట్టును హాయిగా ఆలింగనం చేసుకుంటోంది ఆశ్రమం లోపలా వెలుపలా లేడి కూనలు పసిపిల్లల్లా అటూ యిటూ చంద్రకాంత శిలలమీద తిరుగాడుతున్నాయి నెమళ్ళు ఆనందంగా నాట్యం చేస్తుంటాయి

గంగమీద నుంచి వచ్చే చల్లగాలి ఈ పువ్వుతో కాసేపు ఆ పువ్వుతో కాసేపూ ఆనందంగా ఆడుకుంటోంది

ఆశ్రమం చుట్టూ రకరకాల వనవృక్షాలు కోటను కాపలా కాసే సైనికుల్లా గంబీరంగా పచార్లు చేస్తుంటాయి

తాపసులు దైవ సమానులని వాటికి కూడా తెలుసు పులులూ సింహాలూ సైతం నమస్కరిస్తున్నట్టు బరద్వాజుణ్ని చూడగానే ప్రేమగా తలాడిస్తాయి

బరద్వాజ మహర్షి అంగిరస గణంలో నివాడు గొప్ప తపస్వి సద్దర్ముడు

ఋష్యాశ్రమంలో ద్రోణుడు-ద్రుపదుడు

అప్పటికి అరుణోదయమై కొంతసేపైంది

బరద్వాజుడు ప్రబాత సంధ్య ముగించుకుని వచ్చాడు ఆయన వెనకే ఇద్దరు పిల్లలు వచ్చారు వాళ్ళు పదిహేను పదహారేళ్ళ వయస్సులో మేలిమి రంగులో వున్నారు మోకాలిపైనుంచి నార పంచెలు కట్టారు వాళ్ళ చేతులకు మురుగులున్నాయి మెడలో రుద్రాక్షలు! మౌనంగా నడుస్తున్న ద్రుపదుడితో ద్రోణుడు

మిత్రమా! గున్న మామిడి ఈ ఏడు విరగ కాసింది కదూ! అన్నాడు

ద్రుపదుడు తల పైకెత్తి చూశాడు గుత్తులు గుత్తులుగా మామిడి కాయలు వ్రేలాడుతున్నాయి ద్రోణుడు చటుక్కున కిందకు వంగి చిన్న రాయి ఒకటి తీసుకుని గురిచూసి కొట్టాడు

టపీమని కాయ కింద పడింది!

ఇద్దరూ పరిగెత్తుకుంటూ వెళ్ళారు కాని ముందుగా ద్రోణుడే కాయను దొరక పుచ్చుకున్నాడు

ఆ తరువాత బండరాయితో దాన్ని రెండుగా పగలగొట్టి మిత్రులిద్దరూ ఆరగించారు తరువాత లోనికి వెళ్ళి విల్లూ బాణాలూ తెచ్చుకున్నారు

కాసేపు సాదన చేశాక ద్రుపదా! ఇవేళ నువ్వెందుకో అన్యమనస్కంగా వున్నావు అన్నాడు ద్రోణుడు

ద్రుపదుడు మాట్లాడలేదు

ఏమిటి ఆలోచిస్తున్నావు నీ తండ్రిగారు గుర్తుకు వచ్చాడా

లేదు

మరి

ద్రోణా! చిన్నప్పటినుంచి నువ్వు నేనూ ఒకటిగా వున్నాం నీ ప్రేమ, నీ స్నేహం నా మనస్సుమీద చెరగని ముద్ర వేశాయి మన స్నేహం ఇక్కడితో ఆగిపోవటానికి వీల్లేదు నీకు తెలుసుగా నా తండ్రి పృషత మహారాజు! ఆయన అనంతరం పాంచాల దేశానికి నేనే రాజు నవుతాను అప్పుడు నాతో పాటు నిన్నూ తీసుకుపోతాను నీ కేది కావాలంటే అది ఇస్తాను అప్పుడు కూడా మన స్నేహం ఇలాగే కొనసాగాలి సరేనా అన్నాడు

ద్రోణుడు నవ్వి సరేనన్నాడు

ద్రుపదుడు ద్రోణుడిచేత చేతిలో చెయ్యి వేయించుకున్నాడు

ద్రోణా! బరద్వాజ మహర్షి మొన్న మా తండ్రిగారితో చెబుతుంటే విన్నాను మరో రెండేళ్ళే మనం కలిసి వుంటాము

తరువాత

నీ తండ్రి నిన్ను అగ్నివేశ మహాముని దగ్గరకు అస్త్ర విద్యాద్యయనం కోసం పంపుతారట

పోనీ అదే నిజమైతే నువ్వూ నా వెంట రావచ్చుగా

రావచ్చు కాని ఇక్కడ నా వేదాద్యయనం ముగిశాక నన్ను పాంచాల రాజ్యానికి పట్టాభిషిక్తుణ్ణి చేసి మా తండ్రిగారు దైవ ధ్యానంలో కాలం గడపాలనుకుంటున్నట్టు తెలిసింది

ఆ మాట విన్నాక ద్రోణుడికి కూడా చెలికాడు దూరమవుతాడేమోనన్న భయం కలిగింది

దానితో ముఖం చిన్నబోయింది

ఇంతలో అక్కడికి బరద్వాజ మహాముని వచ్చాడు ఆరడుగుల మనిషి తపస్సుతో సాన బట్టిన శరీరం మోకాలివరకూ కట్టుకున్న నార పంచె జుట్టు పైకి ఎత్తి కట్టిన పెద్ద ముడి తెల్లటి గడ్డం వెనక సన్నటి చిరునవ్వు ఆయనను చూడగానే ఎవరికయినా చేతులెత్తి దణ్ణం పెట్టాలని పిస్తుంది సహాధ్యాయులిద్దరూ ఆయనకు అబివాదం చేసి పాఠానికి వుపక్రమించారు

కాసేపు గురువుగారి ప్రవచనం సాగింది

నాయనలారా! జ్యోతిస్సులలో సూర్యుడూ భూతాలలో అగ్ని విద్యలలో సావిత్రి దేవతలలో ప్రజాపతి గొప్పవాళ్ళు అలాగే వాయువుల్లో ప్రాణవాయువు పశువులలో ఆవు యజ్ఞ విదానాలలో హోమం దాతువుల్లో బంగారం శ్రేష్ఠాలు నదులలో గంగ పవిత్రమైనది ప్రజాపతులలో బ్రహ్మ బ్రహ్మకంటే విష్ణువూ ఎక్కువ దేవతలందరికంటే ఈశ్వరుడు అదికుడు అయితే ఇవన్నీ పైకి మనం అనుకునే తేడాలు నిజానికి బ్రహ్మ విష్ణువు మహేశ్వరులది ఒకే శక్తి అహంకారాన్ని విడిచిన వాళ్ళు మాత్రమే ఆ శక్తిని చూడగలుగుతారు

బాలకులారా! మీ మనస్సే మీకు శత్రువు

దాన్ని జయించి శాంతి పొందండి అని ఉద్బోధించాడు

మిత్రులిద్దరూ శ్రద్ధగా విన్నారు

లేవండిక ప్రసాదానికి వేళయింది అన్నాడు బరద్వాజుడు ద్రుపదుడు లేచి గురువుకు నమస్కరించి దగ్గరగా వెళ్ళి నిలబడ్డాడు

ఏం కావాలి ద్రుపదా? అని మహర్షి ప్రేమగా అడిగాడు

అధ్యయనం పూర్తయ్యాక కూడా నన్నెక్కడికీ పంపరు కదూ?

మహర్షి చిరునవ్వు నవ్వుతూ నాయనా! నువ్వు రాజకుమారుడివి చదువు కోసం నీ తండ్రి నిన్ను నా దగ్గర దిగవిడిచాడే కాని ఎప్పుడో ఒకప్పుడు రాజ్యభారం నిర్వహించవల్సిన వాడివే రాజు అన్నవాడు భోగం గర్వం విడిచి ధర్మం అవలంబిస్తూ తపం దానం అధ్యయనం యాగాలూ చేస్తే సమస్త భూతాలూ అనుగ్రహిస్తాయని మీ నాయనకు తెలుసు యాగం దానం తపస్సు వేదాధ్యయనం గురు శుశ్రూష పురుషుడికి పరిణతి కలిగిస్తాయని నిన్ను మా వాడికి సహాధ్యాయిని చేశాను నువ్వు మంచి రాజువీ ప్రజ్ఞావంతుడివీ కావాలనీ నా కోరిక అన్నాడు

ద్రుపదుడు మెల్లగా కదిలి వెళ్ళిపోయాడు

మహర్షి ద్రోణుణ్ని ద్రుపదుణ్ని మార్చి మార్చి చూసాడు

నిన్నగాక మొన్న పుట్టినట్టున్న ద్రోణుడు అప్పుడే ఎంత పెద్దవాడయ్యాడు అనుకున్నాడు

ఒకరోజు తను అగ్నిహోత్ర విధిని నిర్వహిస్తుంటే ఘృతాచి అనే అప్సర స్త్రీ కనిపించింది ఆమె సౌందర్యనిధిలా వెన్నెల బొమ్మలా వుంది ఆమె ముఖం అత్యద్భుతంగా ఆమె కన్నులు విశాలంగా స్వచ్ఛంగా ఆమె పెదవులు కోమలంగా హుందాగా వున్నాయి కాలికి మువ్వల అందియలు వున్నాయి ఆమె దివికీ భువికీ వరంలా వుంది ఆమె గంగా తీరంలో విహరిస్తున్నప్పుడు ఏటి గాలికి పల్చటి వల్వపాటు వక్షస్సునుంచి తొలిగింది అప్పుడు 'ఆ అపూర్వ సౌందర్యం చూసేసరికి తన ప్రాణ మెగిరిపోయి ఆమె చరణ సరోజాల ముందు వాలింది తనకు తెలీకుండానే వీర్యస్ఖలనం జరిగింది ఆ వీర్యాన్ని వృథా పోనీకుండా ద్రోణం లోకి పట్టాడు తను (ద్రోణం అంటే కొలతకు ఉపయోగించే కుంచం అని అర్థం) ఆ ద్రోణంలోకి పట్టిన వీర్యం నుంచి పుట్టిన పిల్లవాడు కాబట్టే తను వాడికి ద్రోణుడని పేరు పెట్టాడు

నిజానికి వీడు కలశ సంభవుడు అనుకున్నాడు లేచి పాకశాల వైపు నడిచాడు

అప్పటికే శిష్యులిద్దరు తన కోసం భిక్ష సిద్ధం చేశారు పాద ప్రక్షాళన కోసం పెరట్లోకి వెళ్ళిన మహర్షి నడి నెత్తిన సూర్యుణ్ని చూసి ఈరోజు చిరంజీవులకు భోజనానికి బాగా ఆలస్యమయిందనుకున్నాడు

త్వర త్వరగా తనభిక్ష అయిందనిపించాడు తరువాత ద్రోణుడు ద్రుపదుడు భోజనానికి కూర్చున్నారు ఉత్త అన్నం పప్పు నెయ్యి ఆవు పెరుగు ఇంచుమించు రోజూ అవే పదార్థాలు


లోపల శిష్యులు భోజనం చేస్తుంటే బయట గురువుగారు దర్భ చాపమీద నడుం వాల్చారు

ద్రోణుడ్ని అగ్నివేశ మహర్షి దగ్గరకు పంపేటప్పుడే తనను కూడా పాంచాల దేశానికి పంపాలని మహర్షి గట్టిగా నిర్ణయించినట్టున్నారు తను మానసికంగా ఆశ్రమాన్ని వదిలి వెళ్ళేందుకు సిద్ధం కావాలి అనుకున్నాడు ద్రుపదుడు

అన్నం సహించక లేచి వెళ్ళి చెయ్యి కడుక్కున్నాడు

ముని వాటిక నుంచి రాచ వాకిటికి

పృషత మహారాజు సపరివారంగా గంగానది దాటి భరద్వాజ మహర్షి ఆశ్రమ ప్రాంతానికి వచ్చేసరికి సాయంకాలమైంది బోయీలు పల్లకీని పర్ణ కుటీరానికి అల్లంత దూరంలో ఆపారు సేవకు డొకడు ముందు వెళ్ళి మహామునీ! పాంచాల దేశాధీశుడు పృషత మహారాజు వచ్చారు అని భరద్వాజునికి వార్త చెప్పాడు ముని ఎదురు వెళ్ళి పృషతునికి స్వాగతం చెప్పాడు



మహారాజు రాకతో మా పర్ణశాల పావనమైంది అన్నాడు మహర్షి

పృషతుడు నవ్వి మహారాజుగా రాలేదు' మీ మిత్రుడిగా వచ్చాను నాబిడ్డకు విద్యా దానం చేస్తున్న మహానుభావుడికి కృతజ్ఞతలు చెల్లించుకునేందుకు వచ్చాను మీ శిక్షణలో నాబిడ్డ సకల విద్యా సంపన్నుడు సద్గుణాభిరాముడు, సర్వ జన శ్రేయోభిలాషి కావాలని ఆశిస్తున్నాను అన్నాడు

ద్రుపదుణ్ణి గురించి మీకేమీ చింత అక్కరలేదు ముందు లేవండి చీకటి పడింది అలసివచ్చారు కొంచెం చేతివంట రుచిచూద్దురు గాని అన్నాడు మహర్షి

ఇప్పుడు భిక్షార్ధులం మేమన్నమాట అన్నాడు రాజు నవ్వుతూ

ద్రోణుడు పృషతుడికి పళ్ళరసం తెచ్చియిచ్చాడు

ఈ లోగ సేవకులు పడవ లోంచి వంట సంభారాలు తీసుకు వచ్చారు ద్రోణుడు పాలు తీసేందుకు గోశాలలోకి వెళ్ళాడు ద్రుపదుడు సమిదశాలలోంచి చితుకులు తీసుకువచ్చి పొయ్యి అంటించాడు అంగంటకల్లా అన్నం- పెసరపప్పు పాయసం తయారయ్యాయి వంటయ్యాక ద్రుపదుడే గురువుగారికి తండ్రికి భోజనం వడ్డించాడు రాజ ప్రాసాదంలో నిత్యం ఎందులు విలాసాలలో మునిగి తేలే పృషతుడికి ఆశ్రమ భోజనం ఆర్భాటం లేకుండా హాయిగా వుంది కూర్చునేందుకు కింద కృష్ణాజినం పరిచారు కదళీ పత్రంలో భోజనం వడ్డించారు త్రాగేందుకు గంగాజలం అందించారు అన్నిటికన్నా విశేషం సుపుత్రుడి వడ్డన!

అన్నం పరబ్రహ్మ స్వరూపమని గురువుల వారు చెప్పారేమో- ఏదీ ఎక్కువై వదిలివేసే వీలు లేకుండా పదార్థాలన్నీ తూచితూచి వడ్డించాడు అతిది మర్యాదకు భంగం లేకుండా కొసరి కొసరి అడిగాడు

భోజనమయ్యాక పర్ణశాల ప్రాంగణంలో భరద్వాజుడితో ఇష్టాగోష్టిగా ముచ్చటిస్తున్నాడు మహారాజు కొస్సేపటికి ద్రుపదుడు, ద్రోణుడు కూడా వచ్చి చేరారు

ఈ బాలకుల విద్యాభ్యాసం ఎప్పుడు పూర్తవుతుంది? అని రాజు అడిగాడు

విద్యకు అంతమేముంది? అభ్యాసం పూర్తి కావడమనేదేముంది? పదిహేనేళ్ళుగా ఈ ఆశ్రమంలో వుండి ద్రుపదుడు నియమబద్ధమైన జీవితం అలవరుచుకున్నాడు క్రమశిక్షణ అబ్బింది సంస్కారం అలవడింది రాజ్యపాలన చేసే వాడికి అవే ముఖ్యం ముని కుమారులకు వలె వేదాలు సాంగంగా అధ్యయనం చెయ్యక్కర్లేదు అన్నాడు మహర్షి

ద్రుపదుడు తల వంచుకుని అన్నాడు-

అంటే నన్ను వెళ్ళిపొమ్మని ఆజ్ఞా గురువర్యా!

మహర్షి పాదాల్ని గట్టిగా పట్టుకున్నాడు శిష్యుడు గురువు శిష్యుణ్ణి ఆర్తిగా దగరకు తీసుకున్నాడు

ద్రుపదుడి కళ్ళల్లో నీళ్ళు చిందాయి

మహర్షి విచలితుడయ్యాడు

మళ్ళీ ఆలోచనలో పడ్డాడు మునులు మమకారాలకు దూరంగా వుండాలనుకున్నాడు

ద్రుపదా! దనం విద్య వంశం సజ్జనులకు వినయవిధేయతలు కలిగిస్తాయి నీకు మంచి నడవడిక కూడా వుంది పైగా మున్యాశ్రమంలో పెరిగిన వాడివి నీబోటి బుద్ధిమంతుడు తప్పని సరిగా దరణీపాలన చెయ్యాలి ప్రజలు మీ బోంట్ల పాలనలో సుఖంగా వుండ లి నీచులు రాజ్యపాలన చెయ్యడం ఎంత తప్పో - యోగ్యులు ఉత్తములు సమర్ధులు అయిన వారు రాజ్యపాలన చేపట్టక పోవడం కూడా అంత తప్పు మంచి రాజుకు వుండవలసిన లక్షణాలన్నీ నీ దగ్గర వున్నాయి నా మాట కాదనకు నువ్వు మహారాజు వెంట వెళ్ళి రాజ్య నిర్వహణలో నీ తండ్రికి సహాయంగా వుండాలని నేను కోరుతున్నాను అన్నాడు

మీ ఆశీర్వాదం అని వినయంగా శిరస్సు వంచి నమస్కరించాడు ద్రుపదుడు

రేపు ఉదయిమే ప్రయాణం నీ తండ్రితో వెళ్ళేందుకు సద్ధంగావుండు

ద్రుపదుడు గిర్రున లోపలికి వెళ్ళి ద్రోణుణ్ని కౌగలించుకుని పెద్దగా ఏడ్చాడు

ద్రోణుడు కూడా బావురుమన్నాడు

ద్రుపదుడి చేతులు పట్టుకుని నువ్వు పాంచాల దేశ రాకుమారుడివి నీ మాటకు తిరుగేముంటుంది? నువ్వు తలచుకుంటే మేము తలపుకొస్తే ఏ క్షణానైనా నువ్వు రాగలవు అన్నాడు

ద్రుపదుడు నిర్లిప్తంగా నవ్వాడు

పడుకునే ముందు కృష్ణాజినం సాన గందపు చెక్క సమిదలు దర్భ చాప అన్నీ ఒక సంచీలో సర్దుకుంటుంటే రేపటి నుంచి నువ్వు రాకుమారుడి వని చెప్పానా లేదా? మరి ఇవన్నీ ఎందుకు? అన్నాడు ద్రోణుడు

ద్రుపదుడి కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి

నీ గురుస్మృతిగా ఇవి తీసుకు వెళ్తానురా ద్రోణా! ఇంకేమి వద్దు అనేసరికి ద్రోణుడు బాద ఆపుకోలేక మిత్రుణ్ని గట్టిగా కౌగలించుకుని పెద్దగా ఏడ్చాడు

ఏడ్చి ఏడ్చి ఇద్దరూ నిద్రలోకి జారారు

రాకుమారుడికి స్వాగతం

పూర్తిగా ఇంకా తెల్లవారకమునుపే పృషత మహారాజు పాంచాల దేశానికి తిరుగు ప్రయాణ మయ్యాడు

పరివారమంతా హడావిడిగా వున్నారు

బోయీలు పల్లకి సద్ధం చేస్తున్నారు

మీ ఆదరాబిమానాలకు సర్వదా కృతజ్ఞులం మునివర్యా! అని మహారాజు చేతులు జోడించాడు

ద్రుపదుడు మునికి సాష్టాంగ నమస్కారం చేశాడు

ముని శాంతిరస్తు పుష్టిరస్తు సర్వ శ్రేయోబి వృద్ధిరస్తు అని దీవించి ద్రుపదుడి శిరస్సును చేతుల్లోకి తీసుకుని ముద్దాడాడు

ద్రోణుడు కన్నీళ్ళతో మిత్రుడికి వీడ్కోలు చెప్పాడు

పల్లకి కదిలింది

గంగా తీరానికి వెళ్ళాక బోయీలు పల్లకీని కిందకు దింపారు ఆ తరువాత మహారాజు రాకుమారుడు పడవలోకి మారారు

పడవ నెమ్మదిగా నది దాటుతోంది

ద్రుపదుడు అంతకంతకూ దూరమవుతున్న మిత్రుడ్ని కనుమరుగవుతున్న ఋష్యాశ్రమాన్నీ ఇన్నేళ్ళుగా తాను పెరిగిన పరిసరాలనూ తదేకంగా చూస్తున్నాడు

కుమారుడి విచారాన్ని పోగొట్టాలనుకుని పృషతుడు ద్రుపదుణ్ని దగ్గరకు తీసుకుని పాంచాల రాజ్యంలోని వింతలూ విశేషాలూ చెప్పటం ప్రారంబించాడు



రేఖ సహాయ నిరాకరణ

సినిమా ఫీల్ములో రేఖ సహాయ నిరాకరణ ప్రారంబించిందట

రమేష్ సిప్పీని కూడా ముప్పతిప్పలు పెడుతోంది రేఖ భ్రష్టాచార్ చిత్రానికి సంతకాలు చేసే ముందు చాలా సహకారిగా వుంది అలాంటిది యిలా మారిపోయిందేమి టబ్బా అని ముక్కు మీద వేలేసుకుంటున్నాడట సిప్పీ కారణం ఏమిటయ్యా అని విచారిస్తే అందులో హీరో మిదున్ చక్రవర్తిట మరి మిదున్‌కి- రేఖకి ఏమన్నా బెడిస కొట్టిందేమో!

ముఖ్య పట్టణం కాంపిల్య నగరం గురించి దాని అందచందాలు గురించి వివరించాడు పూర్వం బ్రహ్మదత్తుడు అనే మహారాజు ఆ ప్రాచీన పట్టణాన్ని ఎలా పాలించింది కొడుక్కి కథలా చెప్పాడు

సాయంకాలానికి పాంచాల దేశ రాజదాని చేరుకున్నారు అప్పటికే అక్కడ మంత్రులూ సేనాపతులూ వంది మాగదులూ మహారాజుకు యువరాజుకు స్వాగతం చెప్పేందుకు వేచివున్నారు

బహుపరాక్ పృషత మహారాజా బహుపరాక్ పాంచాల వంశ తిలకా రాకుమారా పరాక్ అని ఘనంగా స్వాగతం పలికారు

రాజునీ యువరాజునీ పట్టపు టేనుగుమీద అంబారీ ఎక్కించారు రెండు ప్రక్కలా దాస దాసీ జనం ఊరేగింపు ముందు బాగాన ప్రజలు నృత్యాలు చేస్తున్నారు పాటలు పాడుతున్నారు కోలాటం ఆడుతున్నారు

కాంపిల్య నగరమంతా అందంగా అలంకరించారు రాజమార్గాన్ని శుభ్రం చేసి రంగ పల్లులు దిద్దారు రంగురంగుల తోరణాలు కట్టారు ప్రతి చోట ఉత్సవ సంరంబం కనిపిస్తోంది

ఈ హడావిడి అంతా దేనికి? అని అడిగాడు ద్రుపదుడు పరిచారకుల్లో ఒకరిని దగ్గరకు పిలిచి

రాకుమారుడు వస్తున్నాడని నగరానికి ముందే కబురందింది మీ రాకకు సంతోషం ప్రకటిస్తూ ప్రజలు పండగ చేసుకుంటున్నారు అన్నాడు సేవకుడు

ద్రుపదుడికి ఇదంతా చిత్రంగా వుంది

ఊరేగింపు ఇంకా సాగుతూనే వుంది

రాచమార్గానికి ఇరు వేపులా నిలబడి జనం హర్ష ద్వానాలు చేస్తున్నారు

సబా మందిరం ముందు మహారాజు అంబారీ ఆగింది రకరకాల దీపాలతో పూలమాలలతో ముస్తాబు చేసుకున్న మందిరం దూరం నుంచే కళ్ళకు మిరుమిట్లు గొలుపుతోంది

మహారాజు ఆయన వెనకే రాకుమారుడూ దిగారు సబా వేదిక మధ్యగల ఎత్తయిన బంగారు సింహాసనం మీద రాజు కూర్చున్నాడు

యువరాజు కోసం పక్కనే మరో ఆసనాన్ని సిద్ధం చేశారు

ఆ క్షణాన మహారాజు పృషతుణ్ని చూస్తే ద్రుపదుడికే ఆశ్చర్యం వేసింది ఋష్యాశ్రమంలో రాత్రి దర్భశయ్య మీద పవ్వళించిన తన తండ్రేనా ఇతను అనిపించింది

ఎంత ఠీవిగా వున్నాడు!

మహారాజుకు కుడి వేపున మంత్రీ ఎడమ వేపున సేనాపతి కూర్చున్నారు

వెనకగా నిలబడ్డ పరిచారకులు అష్టచామరాలను వీస్తున్నారు

సబా బవనమంతా ప్రేక్షకులతో క్రిక్కిరిసివుంది

మంత్రి లేచి ద్రుపదుణ్ని సబకు పరిచయం చేశాడు

ఈ పాంచాల వంశోద్భవుడు పృషత మహారాజు ప్రియ పుత్రుడు ద్రుపద నామదేయుడు భరద్వాజ మహర్షి ఆశ్రమంలో యీ చిరంజీవి పెరిగి పెద్దవాడయ్యాడు ఇతని విద్యా వినయ గుణ సంపత్తి దీరత్వం ముందు ముందు మన పాంచాల రాజ్యానికి శ్రీరామ రక్ష కావాలని ఆశిస్తున్నాను అన్నాడు

సబా మందిరమంతా చప్పట్లతో మారు మ్రోగింది ద్రుపదుడు లేచి సబికులకు నమస్కరించాడు

పురోహితులు మంత్రాక్షతలతో రాజునీ యువరాజునీ దీవించారు

ఒక్క మారుగా వాద్య విశారదులు మంగళ వాయిద్యాలు మ్రోగించారు

సంక్షిప్తంగా సబ ముగిసింది

పృషతుడు రాజ ప్రాసాదం వేపు నడిచాడు ఆయన వెనకే ద్రుపదుడూ వెళ్ళాడు

ఈ రాకుమారుడు పుట్టటమే అడవుల్లో పుట్టాడ్ట అక్కడే ఒక ఋషెవరో పెంచి పెద్ద చేశార్ట అని నగరప్రజలు చెప్పుకోవడం ద్రుపదుడి దృష్టిలోకి వచ్చిందో లేదో కానీ పృషతుడి చెవిన మాత్రం పడింది జరిగిన కథ కళ్ళముందు కదిలింది

(ఇంకా ఉంది)



పిల్లిమొగ్గలు

జాతశ్రీ

"మీ గన్స్ లోడ్ చేయండి అడవి ముంగిటలో జీప్ నాపిన సబ్ఇన్స్‌పెక్టర్ - వెనుక కూచున్న పోలీసులతో అన్నాడు

ఎదురుగా కనిపించే అడవి అందాలను అనుభవిస్తున్న నేను - వులిక్కిపడ్డాను మనసున బయం బుడగేసి పగిలింది చూపు వొంకలొంకలుగా తిరిగి ఎస్ ఐ పైనిలిచింది

అతనూ - నాపాటి వయసున్నవాడే! నాకంటే బలంగానూ ఎత్తుగానూ వున్నాడు మచ్చల ముహం బొద్దు మీసాలు చూపు మృదువుగా లేదు స్వరంలానే అదీ కటువుగా వుంది జీప్ దిగి సూరీడుకు అరచేతి నడ్డంపెట్టి దూర దూరాల్లోకి చూస్తూ గన్ లాక్ చేయకండి పొజిషన్‌లో కూచోండి అన్నాడా ఖాకీ మహానుబావుడు

నా అయోమయం నా బట్టతలపై నాట్యమాడుతూంది ఏదీ అర్థంగావడంలేదు గతంలో ఎన్నో సార్లు ఎన్నికల విదులు నిర్వహించాను ఏ నాడూ యిలా అయోమయం - అనుబవంలోకి రాలేదు పోలింగ్ ప్రశాంతంగా జరగడంకోసం పోలీసులుంటారుగాని వారు తోలుబొమ్మల్లాటి వారే! పగటివేషగాళ్ళలా భేషజాలుపోవడం తప్ప ఈ గన్నూ లోడ్డూ పొజిషన్నూ నేనెరగ!

పోలీసుల మొహాల్లో హుషారేం తొంగిచూడడం లేదు అలాగని ఏకాదశి మొహాల్లో నీరసంగానూ కన్పించడంలేదు విద్యుత్ సాయంతో నడిచే యంత్రాల్లా - ఎస్ ఐ ఆదేశాలను అనుసరిస్తున్న చేతులు గాజు కళ్ళ చూపులు!

పోలీసులు ప్రక్కగా వొదిగి కూచున్న నా పోలింగ్ సిబ్బంది మొహాల్లో చెప్పలేనంత యిబ్బంది బయాన్ని నములుతూ నన్నూ ఎస్ ఐ నీ మార్చి మార్చి చూస్తున్నారు ప్రెసైడింగ్ ఆఫీసర్ గా నా నుండి వా రేదో అబయం కోరుతున్నట్టుగా ఆ దీనమైన చూపులు!

కాని నే నేమని అబయం యివ్వగలను? నాకే గుండెలు నొక్కేస్తున్నంత బయంగా వుంది

ఎస్ ఐ తన పిస్టల్ లోడ్‌చేసుకొంటూ ఓ సారి పోలీసులకేసి చూసి చూపు మరల్చి డ్రైవర్‌తో పోర్‌వీల్ కండిషన్‌లో వుందా? జాగర్త రోడ్ కాదిది సంగరేణి అడవి అంటే - రాడికల్స్ రాజ్యం ఇంజన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపకు అన్నాడు అంటూ నాకేసి అదోలా చూశాడు

నా శరీరంలో వణు కారంబమయింది బేలచూపులతో గువ్వలా వొదుగుతూ డ్రయివర్‌కేసి దీనంగా చూశాను

డ్రయివర్ యువకుడు అతని నున్నని చెంపమీద పొడవాటి గాటు - మన ప్రజాసామ్యం మీద మన ఘనతవహించిన రాజకీయ నాయకుని అడుగులా అసహ్యంగా వుంది క్రమశిక్షణకు దూరంగా బతుకుతున్న అతని తల - చిందరవందరగా ఎన్నికల రంగంలో మన ప్రియమైన అభ్యర్థుల పెడబుద్ధులకు ప్రతీకగా వుంది సినిమావాళ్ళ కీచకుడు వాడి పారేసిన రౌడీ మార్కు బనీనూ పాంటూ అతన్ని దూరాన్నుంచి చూస్తే - మరింత దూరంగా పోవాలనిపిస్తుంది పలుకరించి చూస్తే - వెన్నతిన్న అనుభూతి మిగులుతుంది వినయంగా తలాడిస్తూ ఎస్ ఐ తో నా కీ దార్లు తెలుసు సాబ్ ట్రయిబల్ ఆఫీసర్‌గారితో ఓసారి అడివికొమ్ము కు సుత ఎల్లిన అన్నాడు

అడవికొమ్ము సంగతలావుంచు ముందీ అడివి దాటు వాళ్ళసలే బరితెగించిన పోరగాళ్ళు అంటూ సూరీడు చూపుతో చుట్టూ చూశాడు ఎస్ ఐ

దూరాన -

అడవి అదురుకునేలా ఏదో అరుపు! పక్షో జంతువో లేక రెండూ కలిసో తెలియలేదు నా శరీరంలోంచి చెమట చినుకులు రాలి పడుతున్నాయి పెదాలపైతడి పొడిగా వుంది నా సిబ్బంది మొహాల్లోనూ కళ ఖరీదైపోయింది పోలీసుల కేసి చూసాను ఖాకీలో కళని కనిపెట్టడం కష్టమనిపించింది వారెంతో వున్నతంగా మా రక్షణ దుర్గాల్లా అనిపించారు

రడీ ఎస్ ఐ జీప్‌లో కూచుంటూ అని చటుక్కున నాపై చూపేసి బాలెట్‌పేపర్స్ అన్నాడు

ఇవిగో నా వడిలో బిడ్డలా పొదవి పట్టుకొన్న సంచిని చూపిస్తూ అన్నాను అన్నాననేగాని శబ్దం ఎదవినైనా తాకలేదు

ఎస్ ఐ కనురెప్పల కదలికతో జీప్ కదిలింది

జీప్‌తో పాటు ఎర్రని దుమ్ము మా వెన్నంటి కదులుతూంది

దారి - దారిలా లేదు దారి తప్పిన మన ప్రజాసామ్యంలా వుంది

దారి కిరువైపులా పొదలు - మన స్వాతంత్ర్య మాతను రేప్ చేస్తున్న అదికార అవినీతి అహంకార వున్మాదాల్లా వున్నాయి

ఎస్ ఐ పులికోసం మాటువేసిన వేటగానిలా కూచున్నాడు అతని చూపు బలుసుముళ్ళలా వుంది పిస్టల్ పట్టుకొన్న అతని కుడిచేయి నా ప్రక్కటెముకలకు తగిలినప్పుడల్లా నా బార్యా పిల్లలు గుర్తొస్తున్నారు

వెనుక - పోలీసులు ఎర్రని దుమ్ములోకి మొహాలుపెట్టి రోషిగాళ్ళలా కూచున్నారు పోలింగ్ సిబ్బందీ - నాలానే

జీప్‌లో మౌనం తీతువులా అరుస్తూంది అందరి ఆలోచనలూ ఆపదలకేసి దూసుకపోతున్నాయి ఆపదమొక్కులవాడ్ని గుర్తుకు తెచ్చుకొంటూ గుండెలో అడవి గొర్రెలా గెంతుతున్న బయాన్ని అదుపులోకి తెచ్చుకోసాగాను

ఆ రాడికల్స్ ఏం చేస్తారో ఏమోగాని ఈ ఎస్ ఐ మాత్రం నన్నూ నా సిబ్బంది నీ బయం పాతరలో కుక్కేస్తున్నాడనిపించింది తన ఆధిక్యతను ప్రదర్శించడంకోసం మమ్మల్ని ఎద్దేవాల్ని చేయడంలేదుగదా! అనికూడా అనిపించింది అలూ - చూలూ లేకుండానే పిల్లాడికోసం జోలపాట నేర్చుకొంటున్నట్టుగా వుందతని వ్యవహారం

ఇంకెంత దూరం? అంటూ - నా పోలింగ్ సిబ్బందిలోని ఓ స్పార్టకస్ మౌనం మొహం పగిలేలా గొప్ప కరాటే దెబ్బకొట్టాడు

ఊహించని ఆ దెబ్బకు అందరి గొంతుకలపై కాలేసి నిలుచున్న మౌనం గిజగిజలాడింది

ఇప్పుడెక్కడ? మామకన్ను చేరేందుకే మరో గంటపడుతుంది అక్కడాగాలి మరో పోలింగాఫీసర్

నో నో ఎలక్షన్ మెన్ అండ్ మెటీరియల్ ఎక్కడా ఆక్కూడదు రూలుంది

తెలుసా?

రయితే కాని మనం స్పెషల్ మామకన్ను ఎ ఎ ఎస్ ఎ క్యాంప్ నుండి రిటర్నింగ్ ఆఫీసర్‌కి మెసేజ్ యివ్వాల

మామకన్నెంత దూరం?

అత్తకన్ను కావల ఐదు మైళ్ళు అత్తకన్నో పాతిక

ఆ! నా టి ఏ మైలేజిలో మొత్తం ముప్పయి చూపించి అరవై రూపాయలిచ్చు(ను ఓ పోలింగాపీసర్

మనదీ డిటో గురూ యాడ ఎల్లిందు ! ఎంతలేదన్నా రెండొందలకి తక్కువ రావనుకున్న మా చిన్నోడి ట్యూషన్ ఫీజు గండం గడిచిందను కొన్న ప్ప మరొకతను

రెవెన్యూ మాయలంతే గురూ గోదావరికి వరదలొచ్చినా, దేశానికి ఎన్నికలొచ్చినా వాళ్ళబతుకు మూడు బార్లూ ఆరు కోళ్ళూ

అవ్‌నవును, ఆడిట్‌లేని బడ్జెట్ లోకల్ పర్చేజెస్ పేరుతో కూడబెట్టే డబ్బు లక్షల్లో వుంటుంది

ఎన్నికలంటేనే డబ్బు కోట్లాది రూపాయలు ఏట్లోపోసే తతంగం మాట కలుపుతూ అన్నాను

ఎస్ ఐ నాకేసి అదోలా చూశాడు

ఆ చూపుకు జవాబుగా కాదంటారా? ఈ డబ్బున్న వాళ్ళంతా డబ్బుమీద తప్ప మరే విలువలమీద నమ్మకంలేని వాళ్ళంతా డబ్బుతో కొన్న సీటుని డబ్బుతో గెల్చుకొని ప్రజల పక్షంగా ఆలోచిస్తారంటే – మీరు నమ్ముతున్నారా? నా స్వరంలో ఆవేశం!

మన స్వాతంత్ర్యం నాలుగోపడిలో పడినా ప్రజాసామ్యం ఎన్నికలు అనే పదాల నిజమైన ఉన్నతమైన బావాలను ప్రజలచెంతకు చేర్చకుండా మాటల మాయలతో అదికార పీఠాలెక్కి కులుకుతున్న పార్టీల మొహంమీద ఉమ్మేయాలన్నంతగా ఆవేశం!

దొడ్డిదారి పైరవీలూ దౌర్జన్యాలూ – రాజకీయాలకు ప్రతీకలై బ్రతుకుదెరువులై దేశంలోని ప్రతిబనూ న్యాయాన్నీ నైతిక స్థాయినీ నిర్దయగా సమాదిచేస్తున్న రాజకీయుల పుర్రెల్ని నిలువుగా పగలగొట్టాలన్నంతగా ఆవేశం!

అవ్‌కోర్స్ నాయకుల వీక్‌నెస్‌ని ఎన్నికలకు ఆపాదిస్తే ఎలా? మంచి నాయకుడ్ని ఎన్నుకోవాలి ఎస్ ఐ అన్నాడేగాని చూపు నామీద లేదు పొదలమాటున కుందేళ్ళకోసం వెతుకుతున్న బోయవానిలా అడవిలోకి చూస్తున్నాడు

అసాధ్యం మన రాజ్యాంగంలోనే డబ్బున్న వారి ఆదిక్యతను కాపాడేందుకు బ్రహ్మాండమైన కుట్రసాగింది ఎన్ని సవరణలు జరిగినా మూలరాయిని కదల్చకుండానే ఏడుపులాటి నవ్వును పెదాలపై ఆడిస్తూ అన్నాను

అవున్సార్ మండల ఎన్నికల్లో ఓటుకు వంద దర పలికింది మా వూళ్ళో వెనుకనుంచి వొక పోలీస్

సహకార సంఘ ఎన్నికల్లో మాత్రం ఏ ఊళ్ళో చూసినా – రిగ్గింగ్ రైడింగ్ స్పార్కులస్


వినండి మన ప్రజాసామ్యం చెవిలో పువ్వున్నోడు తప్ప దీన్నెవరూ ప్రజాసామ్యం అనరు ఈ ప్రజాసామ్యం కోసం కోట్లాది దనం తగలేసేబదులు – సీటు కింత రేటో వేలం పాటో ఎడితేపోలే అన్నాను

ఎస్ ఐ నోరు తెరిచాడుగాని సడన్ బ్రేకుతో జీప్ ఆగేసరికి అందరిలానే ఎగిరిపడి పైగా వులికిపాటుతో డ్రయివర్ని చూస్తూ ఏమయింది? అన్నాడు

విల్ మార్చుకోవాలి సాబ్ డ్రయివర్ నింపాదిగా అన్నాడు

సన్నని మలుపు మలుపు తిరుగుతూనే యిసుకవాగు!

ఎస్ ఐ అడవి గర్భాన్ని చీల్చే చూపులతో



కంగారుగా చుట్టూ చూడసాగాడు

ఇప్పుడేమయింది సార్ మరీ అంత కంగారు అన్నాను

చెప్పలేం పరిస్థితి ఎలా వుంటుందో ఏదైనా జరిగితే అటు అదికారులూ యిటు రాడికల్సూ హాయిగా వుంటారు మాకైతే ఎంక్వయిరీలూ సస్పెన్షన్లూ ఛీ ఛీ ఈ పోలీసు బతుక్కంటే పుట్నాలమ్ముకుంటే గౌరవంగా వుంటుంది ఎస్ ఐ ఎటో చూస్తూ అన్నాడు

ఏం చేస్తారేమిటి రాడికల్స్?

ఏమైనా మనమీద దాడి కూడా

మాకా దే ముంది బూడిద వెనుక నున్నతను జోక్‌వేశాననుకొని తనే ముందుగా నవ్వాడుగాని వేరెవరూ నవ్వలేదు

జీప్ యిసు వాగులో కీచురాయిలా అరుసూ సాగుతూంది

వాగు కరువైపులా నే నెన్నడూ చూడని ఎత్తయిన చెట్లు ఎచ్చవనాన్ని కప్పుకొని రంగురంగుల పూల కొప్పులతో నిండైన చెట్లు చల్లనిగాలితో గుసగుస ఊసులు ఊయల లూగు తున్న చెట్లు

ఈపచ్చ చక్కని చల్లని చెట్లేనా? ఎర్రెర్రని జెండాలకు ఆశ్రయమిస్తున్నవి? యువశక్తిని మరణాల మెట్లపైకి నడిపిస్తున్నవి? మేదావుల మనసుల్లో నిరాశల నిట్టూర్పులు నింపుతున్నవి?

ఇసుకవాగు దాటాక–

చిక్కని అడవిలో – ఎగుడుదిగుళ్ళలో మా జీప్ – గాలిలోనో అగాధంలోనో తప్ప భు మ్మీద వున్నట్టుగా లేదు

ఎవడి పెళ్ళికీ కుదుపు వూరేగింపు? నా స్పార్టకస్!

ఎవరు గెలుస్తా రని మీ అంచనా? ఎస్ ఐ

నాలో చిరాకు పొదలో చిక్కుకొన్న దుప్పిలా గెంతుతూంది ఎవడైతేనేం ఒక్కొక్కడో ప్రజాసామ్య హంతకుడు టక్కున అన్నాను

కుందేల్ కుందేటి వెనుకనున్న పోలీసు

కొట్టనా సార్ రాత్రికి పనికొస్తుంది మరోతను ఏయ్ బుల్లెట్ – ఎకౌంటే మనిస్తావ్? ఎస్ ఐ

నోరూరిన పోలీసులు నీళ్ళు నమిలారు

జీప్ మరో గంట సాగి మామకన్నులో ఆగి – ఎ ఎ ఎస్ ఎ క్యాంపు నుండి రిటర్నింగ్ ఆఫీసర్‌కి వైర్‌లెస్ మెసేజ్ యిచ్చి అడవికొమ్ము చేరేసరికి సాయంత్రం నాలుగయింది

2

అడవికొమ్ము – అడవికొమ్మున లేమ అడవి గర్భంలో దాగున్నట్టుగా వుంది చుట్టూ పొట్టి గుట్టలూ దట్టమైన చెట్లూ చెట్ల మధ్యన

పొప్పగూళ్ళలా – మా బీర గుడిసెలు!

ఇదా పోలింగ్ బూత్? గుడిసెకాదు పందిరీకాదు పందిరిపై టేకు కొమ్మలు నీడగా వుంచారు చుట్టూ గాలి తడిక!

ఇక్కడెలా? ఎవరు దిక్కు?

దూరదూరంగా కొందరు పెద్దలు నిలుచున్నారు కోరమీసానికి గోచి మాత్రమే అలంకారంగా వుంది మమ్మల్ని వెలేసినట్టుగా వారి చూపులు!

బుజాలపై గన్స్‌తో పోలీసులు గస్తీ తిరుగు తున్నారు ఎస్ ఐ జనం మద్యలో మృగంలా అదోలా అనుమానపు చూపులు చూస్తున్నాడు

మా దగరకు రాని పెదలకేసి నడిచాను తాతా యిక్కడ షేకసింగ్ లేడా? అన్నాను

ఉందు వొత్తుందు అడ్వీన రొట్టకి బోయిందు కడ్పులకి సూసొక్కవాల్నా – వొద్దా యీ వొట్లంబలి పోస్తయా నిర్దయగా చూసూ నిర్మొహంగా అన్నాడా తాత!

దుమ్ములో పొరేగుతూ వచ్చిన న సిబ్బంది దిగుడుబావి దగ్గర స్నానం చేసు న్నారు

ఇక్కడ తిండీ తిప్పలూ దారిపొడవునా వులలా కన్పించిన ఎస్ ఐ ఎలి లా గొణిగాడు

నా మనసు తిండీ – తిప్పలీక దు ఎ గొడవా లేకుండా బయటపడాలని ఆలోచిస్తూంది

దొరా పెడత దణ్ణం ఒకతను చేతులు జోడిస్తూ దగ్గరగా వస్తూ అన్నాడు

మనిష చాలా చాలా బలహీనంగా వున్నాడు వయసు మన ప్రజాసామ్య మంత వుండొచ్చు

షేకసింగ్‌ని దొరా నా చూపుకు జవాబుగా అన్నాడు

నిట్టూర్పొకటి విడుస్తూ వచ్చావా? అన్నాను అనన్నేగాని అతనికి పనిచెప్పడానికి నోరు రాలేదు పాలుగారే వయసులో తప్ప మిగతా కాలమంతా రోగాలతో గడిచినట్టుగా వుందతని రూపు! చూపులో

వెట్టిచాకిరికి అలవాటుపడిన లక్షణా లున్నాయి

అతనికి చెప్పాల్సిన పనులన్నీ కాక చెప్పక తప్పని పనులు చెప్పి నా పనుల్లోకి పోయాను

* * *

రాత్రి ఎనిమి దయింది

ఆకాశంలో చుక్కల వెలుగూ అక్కడక్కడ నెగడు వెలుగూ తప్ప కిరసనాయిల్ వెలుగు మచ్చుకేనీ కన్పించడంలేదు

ఈ మద్యలో ఆ వూరి పరిస్థితిని కొంత వరకు తెలుసుకోగలిగాను ఆ ఊరి చుట్టు ప్రక్కలా ఉన్న రెండు వందల ఎకరాల సాగుభూమి ఒక భూస్వామిదే! అతను తన కూతుర్ని నైజాం నవాబుగారి కప్పజెప్పి ఇనాం గా ఆ భూమిని సంపాయించాడట! సంపాయించాడేగాని యిరవై ఏళ్ళ గా– అతను హైదరాబాద్‌లోనే వుంటున్నాడు ప్రస్తుతం అతని గుమాస్తాలే అతనిలా జులుం చెలాయిస్తూ ఆ ఊరి శ్రమను దోచేసు న్నారు

షేకసింగ్ పందిరి ప్రక్కగ నెగడు వేశాడు అంచరంలో కాబిరామాయణంలో మునిగి పోయాం పోలీసులేదో చెపుతుంటే నవ్వు●నే మేము– ఓ అగంతకుని రాకతో ఉలిక్కిపడ్డాము

అగంతకుడు నెగడు దగ్గరగా రాలేదు దూరంగా చీకటిలోనే నిల్చుని ఇటురాండి మాస్టారూ అన్నాడు గడుసుగా

ఎవరూ? పొన్నుగర్రలా నిల్చుని గస్తీ చూపుతో అన్నాడో పోలీసు అప్పటికే యస్ ఐ గురక తీస్తు న్నాడు స్వచ్ఛమైన యిప్పసారా పట్టించాక అతను బాద్యతలన్నీ విప్పేసి పందిరి గుంజకు తగిలించి నిద్రలోకి జారిపోయాడు

నిన్నుకాదు ప్రిసైడింగాఫీసర్ని! అగంతకుడు గదమాయింపు స్వరంతో అన్నాడు

ఉలిక్కిపడ్డాను నేనా? నాతో నీకేం పని? పైకి కాదు లోలో అనుకొని పోలీసుకేసి చూస్తూ చీకటిలోకి నడిచాను


రెండు చేతులా నమస్కరిస్తూ ఆ అగంతకుడు కరుకు స్వరంతో మాస్టారూ అన్నలొచ్చి మీతో మాట్లాడతరు అన్నాడు

అన్నలా? నాలో లోలో ఉలికిపాటు

అవును మీరు రమ్మంటే వస్తరు

రమ్మంటే ఏం జరుగునో కాదంటే ఎ కొంప మునుగునో న గొంతు తడారి పోతున్నట్టుగా వుంది

ఒకటీ రెండు నిముషాలు గడిచాక ఆ అగంతకుడు నాకేసి అదోల చూసి మాస్టారూ అన్నలు ర రుగాని ఓ మాట యిక్కడున్న ఓట్లన్నీ పోలవుతాయి ఎవరొచ్చి ఓటేశారో ఎవరెయ్యలేదో మీ కనవసరం మా ఎజెంట్ చెప్పినట్లు వినండి అతి తెలివిని ప్రదర్శించారో హెచ్చరికలాటి సలహాను నా మొహానేసి చీకటిలో కలిసిపోయాడు అగంతకుడు



రు. 1000 లు బహుమతులు గెల్చుకోండి

రు. 400– రు. 250– రు. 150+ రు. 100× 2!

కలువబాల

జులై 1–15 సౌందర్య పోషణ సంచిక

ముగింపు తేదీ
జూన్ 10

'కలువబాల', పఠితల కోసం జులై 1–15 సంచికను 'ఇంపు సొంపుల అందాల సంచిక'గా ప్రత్యేకంగా తీర్చి దిద్దుతున్నాము.

ఈ సందర్భంగా ఒక చిన్న పోటీ

అందంగా అంటే ఎలా వుండాలి?

నిబంధనలు : వ్యాసం నిడివి రెండు అర తావులకి మించి వుండరాదు.

★ కాగితానికి ఒక ప్రక్కనే రాయాలి. కూపన్ పూర్తి చేసి జతచేసి తీరాలి.

★ మీ పూర్తి చిరునామా ఫోటో : యీ ఫోటో మీరు అలంకరించుకుని తీయించుకున్నదైనా ఫర్వాలేదు. దీన్ని వ్యాసంతో పాటు వెయ్యడానికి వీలుగా క్యాబినెట్ సైజులో పంపాలి. లేదా వ్యాసంతో పాటు ప్రచురణకు చిన్న ప్యాస్‌పోర్టు సైజు ఫోటో పంపాలి! మీ యిష్టం. ప్రత్యేక అలంకరణలేని క్యాబినెట్ సైజు ఫోటో లు వద్దు.

పోటీకి అందిన వ్యాసాలలో ఒక దానికి రు. 400లు. ప్రథమ బహుమతి అందుతుంది.

అందంగా అంటే ఎలా వుండాలి?

పేరు :....................వయసు :....................

చిరునామా :..

ఫోటో : క్యాబినెట్ సైజు/లేదా ప్యాస్‌పోర్టు సైజు
(ఏది లేదో ఆ లైను కొట్టేయండి!)

పోటీ నిబంధనలకు కట్టుబడి వుంటాను.

సంతకం..

కూపన్ పెట్టి తీరాలి : ఆఖరు తేదీ 10 జూన్, 89

మరొక బహుమతి

ఈ వ్యాస రచన పోటీలో పాల్గొన్నవారికి మరో లక్కీ అవకాశం. ప్రతి 50 కూపన్‌లకు ఒక లక్కీ డిప్ తీస్తాము. అందులో వచ్చిన వారికి ఆరు మాసాలు కలువబాల బహుమతి అందుతుంది!

ఇది గాక రు. 250లు ద్వితీయ బహుమతి, రు. 150 లు తృతీయ బహుమతి వుంటుంది. + రు. 100లు చొప్పున రెండు ప్రత్యేక బహుమతులు కూడా అదనం!

★ ఇదిగాక సాధారణ ప్రచురణకి తీసుకొనే వ్యాసాలు కూడా కనీసం నాలుగు వుంటాయి!

★ వ్యాసాలు ప్యాస్‌పోర్టు సైజు ఫోటో లు త్రిప్పి పంపబడవు. అయితే క్యాబినెట్ సైజు ఫోటో లు తిరస్కరించబడ్డవి మాత్రం వీలువెంబడి మామూలు టపాలో త్రిప్పి పంపబడతాయి.

★ మార్గ మధ్యంలో పోతే మా పూచీ లేదు.

★ సంపాదకునిదే తుది నిర్ణయం. పేచీ లకి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు. పురుషులు ఈ పోటీలో పాల్గొనరాదు......

– సం.



నా మనస్సు మొద్దుబారి పోయింది కాళ్ళకింద కదలికలు చీకటిలోకి చూస్తూ నిలుచున్నాను

దొరా ఆ వచ్చినాయన పెద్దన్న షేక్‌సింగ్

నా వళ్ళు జలదరించింది పెద్దన్న గురించి పేపర్ చదివే వాళ్ళకు చాలా తెలుసు నా గుండెలపై గోటి దెబ్బలు!

బయమెందుకు సార్? ఇక్కడెవరు మనకి దిక్కు? వాళ్ళే రూలంటూ అలోచిస్తే పెళ్ళాం ఎల్లలకి దూరం కావడం తప్ప వొరిగేదేమీ వుండదు నీ నీతీ న్యాయం విద్యుక్తదర్మం- యీ దేశంలో - సముద్రంలో కాకిరెట్ట ఓ పోలింగాఫీసర్ తాపీగా అన్నాడు

అందరూ అతన్నె బలపరిచారు, పోలీసులతో సహా

సర్కస్ కళాకారులపై అజీజ్ టీ.వి.చిత్రం



బుల్లి తెరపై కనిపించే దనిక- పేద వర్గాల చాంపియన్ అయిన అజీజ్ మిర్జా సర్కస్ కళాకారుల పైన ఒక సీరియల్ తీయాలని ప్లాన్ చేస్తున్నాడట 26 బాగాల ఈ సీరియల్‌ను తీసేందుకు తన టీమ్‌తో నిర్విరామంగా చర్చిస్తున్నాడు అజీజ్ గతంలో టి వి లో ప్రసారమైన నుక్కడ్ మనోరంజన్‌లు వాస్తవ జీవితాల ఆధారంగా నిర్మింపబడినవే అదే విధంగా సర్కస్ కళాకారుల గాథలను కళ్ళకు కట్టినట్టు చూపించేందుకు శోక శృంగార రసాల సమ్మేళనంతో ఈ సీరియల్ రూపొందిస్తున్నారు

నుక్కడ్ మనోరంజన్ ఎంత నవ్వించాయో ఈ సీరియల్ అంత కంట తడి పెట్టిస్తుందట

మన రాజ్యాంగాన్ని మనం రక్షించుకోవద్దా? మన ప్రజా స్వామ్యానికి మనంగదా పట్టు కొమ్మలం ఇంత ఖర్చు ఇంత తతంగమూ ఒకే ఒక బెదిరింపుకు తలొంచడమేనా?- నా ఆలోచనలు- నాకు నిద్రను కరువు చేశాయి తప్ప మిగిలిందేమీ కన్పించలేదు

3

కుక్కి మంచాలు కుర్చీలుగా పీట చెక్కలే బల్లలుగా ఎన్నికల కార్యక్రమాన్ని ఆరంభించాము పోటీలో నున్న అబ్యర్థుల ఓటర్ల వివరాలు అట్టలపై వ్రాసి పందిరి గుంజకు తగిలించాము

రహస్యంగా ముద్రవేసేందుకు మా దుప్పట్లతో చాటు చేశాము అభ్యర్థుల అక్షర క్రమంలో సూర్యుడు మొదటి గుర్తు గాకుండ గుర్తు చివరగా నున్న బాలెట్ పేపర్‌పై సంతకాలు చేసి పోలింగాఫీసర్ దగ్గరుంచాను

అరుగురు అభ్యర్థులు రంగంలో వున్నా అందరి పక్షంగా ఏజెంట్లు రాలేదు సూర్యుని పక్షంగా ఒకతను వొచ్చాడు పేరు రామన్న

ఓటింగ్ ఆరంభమై గంట గడిచినా ఓటరెవరూ రాలేదు పోలీసులు అడవి తేనెకోసం ఆరాతీస్తున్నారు షేక్‌సింగ్ స్వచ్ఛమైన మేకపాలు తెచ్చిచ్చాడు రాత్రి పీకలదాకా తాగిన యస్ ఐ ఏమెరగని ఎల్లిపాయలా కూచున్నాడు నిన్నటి పయనంలో అతను చేసిన హంగామా గుర్తొచ్చి నిన్న భలే అదరగొట్టారు సార్

ఎన్నికలంటే అంతే మాస్టారూ కొండంత రాగం తీసి పిచ్చుకుంట పాట పాడినట్టు మనమేకాదు నెంబర్‌వన్ ఆఫీసర్లయినా అంతే నిజం చెప్పనా? ఇవన్నీ పిల్లి మొగ్గలు జనాన్ని జో

జో కొట్టడానికి అని వెకిలిగా నవ్వాడు అతని మొహంలానే- నవ్వునా మచ్చలే!!

చలాకిగా ఉన్న ఒకతను- ఓ గుంపును వెంటేసుక వచ్చాడు చేతిలోని బీడి దూరంగా విసిరేస్తూ

రామన్నా మా గుంపంతా వొచ్చింది లెక్కేసుకో మీ పార్టీ ఇచ్చిన పైకానికి సరిపోయిన్రో లేదో సూసుకో రేపు మొహం మొహం మాసుకోవాల్సిన వాళ్ళం పేచీలొద్దు అని బయట నిలుచున్న జనంతో- వొర్సె వొర్సల రావాల ఇదేవన్న పగిడిద్దెరాజు తిరనాలనుకున్రా ఏంది? ఓట్లు అంటూ తన ఆధిక్యతను చాటుకోసాగాడు

ఓటర్ల జాబితాను బట్టి వచ్చిన వ్యక్తిని సరిజూసి చూపుడు వ్రేలు పై చుక్క పెట్టి దుప్పటి చాటు కెళ్ళి నీ యిష్టమైన బొమ్మమీద ముద్రేసి దీన్నిలా మడిచి తీసుకరా బాలెట్ పేపర్‌తో పాటు స్టాంపు చేతికిస్తూ వివరిస్తున్నాడు నా పోలింగాఫీసర్

బయటనున్న ఒకతను- ముద్రేసే వాళ్ళకు వినపడేలా- మొదటి బొమ్మ పై బొమ్మ మనది అద్నే ముద్రెయ్యాల అరుస్తున్నాడు

చట్టం ప్రకారం పోలింగ్ స్టేషన్ చుట్టు ప్రక్కలా ఏ విధమైన ప్రచారాన్నీ అనుమతించ కూడదు కాని నేనేం చేయగలను?

ఈ అడవిలో మాకు బద్రతేది? చట్టమో మరేదో అంటూ ప్రాణాలు మీదకు తెచ్చుకునే అవసరం నాకేమి కన్పించలేదు!

ఎవడు గెలిస్తే నాకేం? నాయీ సువిశాల దేశాన్ని సంపన్నం చేయడానికి ఏ పార్టీ ఏ నాయకుని దగ్గరా సరైన ప్రణాళికగానీ పోనీ- కనీసం చిత్తశుద్ధిగాని లేదు కుంభకోణాలు మధ్య కృశించి పోతున్న దేశం నాది!

ఒక్కొక్కరే ఓటేసి పోతున్నారు పందిరి గుంజకు వ్రేలాడేసిన లౌడ్‌స్పీకర్‌లా బయట నున్నతను- పై బొమ్మ మనది అద్నే ముద్ర అరుస్తున్నాడు

సాయంత్ర మయింది చాలామంది ఓటేశారు ఎటు వారటు పోతున్నారు ఇంతలో ఓ నడివయసు స్త్రీ వచ్చింది ఆమె పేరు చూసి చూపుడు వ్రేలుపై చుక్క పెట్టి బాలెట్ పేప రందించాక తీసుకొని దుప్పటి చాటుకెళ్ళింది

ఇంకెవరైనా వస్తారేమోనని చూస్తున్నాను ఛాలా వరకు ఓట్లు పోలయ్యాయి పోలీసులు పరికపళ్ళు తింటూ నిలుచున్నారు బయటి నున్నవారు తీవిగా బీడి తాగుతున్నారు ఏజెంటు మొహంలో వెయ్యి విద్యుద్దీపాలు!

వామ్మో వామ్మో ఓరీళ్ళు మాయల్ని మెకందిన ఈళ్ళకేం పొయ్యేకాలమొచ్చిందిరో ఓరన్నో ఈ ఓట్లు దగామారి ఓట్లురో అంటూ దుప్పటి చాటు నుండి యీవలకొచ్చిందా స్త్రీ!


నేనేకాదు అందరమూ ఉలిక్కిపడ్డాము ఏమయిందమ్మా? అంటూ దగ్గరగా వెళ్ళిన నన్ను నెట్టేసి ఆ స్త్రీ- రామన్న దగ్గరగా వెళ్ళి ఏం జెప్పిన్రా- రామన్నా ఈ తెల్లగుడ్డలోళ్ళని నమ్మగూడదురా యీ కాయితంల సూరీడు లేడురా వామ్మో వాయ్యో యింకిటిందర్ని మాయ జేసిన్రో అంటూ బాలెట్ పేపర్ చూపించింది

ఆమె చేతిలో బేలెట్ పేపర్ తలక్రిందుగా వుంది బొమ్మలతో ఏర్పడే ప్రజా ప్రభుత్వంలో బొమ్మలు తలక్రిందులైతే ? అనుమానంలేదు- అది–బొమ్మ ప్రభుత్వం! అది బొమ్మ ప్రజాస్వామ్యం!!

ఆమె పట్టుకున్న రీతిలో పై నున్న బొమ్మ - బోర్లించిన కుండ అయితే పోలయిన ఓట్లన్నీ ? బయటనున్నతనూ ఏజెంటూ వొకరి మొహం ఒకరు చూసుకొంటున్నారు ఆ మొహాలు తెల్లగా వున్నాయి

నాలో ఏ భావమూ లేదు ఎవడు గెలిస్తే నాకేం? ఒక్కొక్కడో ప్రజాస్వామ్య హంతకుడు!

"చిత్తోడ్‌గడ్"




జవహర్ మైదానం వద్ద
విజయ స్తంభం



జైనుల కీర్తి స్తంభం

మీరా మందిరం (మీరాకి విషం ఇచ్చిన మందిరం)



వీరభూమి రాజస్థాన్‌లో గంబీర బేడచ్ నది తీరాన ఈ చితౌడ్ గడ్ వీర శౌర్య పరాక్రమాలకి దేశబక్తి బలి దానానికి ప్రతీకగా ఉంది ఈ పవిత్ర భూమిలో రాణాప్రతాప్ శౌర్య ధైర్యా లతో పాటు చాఘాషా రాజబక్తి మీరా ఈశ్వర బక్తి సన్నాదాయి స్వామి బక్తి చుండా (మేవాడ్ బీష్ముడిగా పేరు గాంచారు) ఎతృబక్తి రాణి పద్మిని పతిభక్తి రాణా కార్నావతి పవిత్ర సోదర ప్రేమ ఈ విదంగా ఈ ఏడు గుణాలకు ఆదర్శంగా నిలబడింది ఈ చితౌడ్ గడ్

విజయ స్తంభం

మహారాణా కుంబ మాల్వారాజ్య సుల్తాన్ మహమ్మద్ షా ఖిల్జీని ఓడించి తన విజయానికి జ్ఞాపక చిహ్నంగా 1448 సం విజయ స్తంభం కట్టడానికి ప్రారంబించాడు నలభై ఏడు చదరపు అడుగుల స్థలంలో నూట యిరవై రెండు అడుగుల ఎత్తు

తొమ్మిది అంతస్తుల (మంజిల్) ఈ నిదర్శనంగా నిలబడి ఉంది వెడల్పు
స్తూపం కుంబ మహారాజు విజయానికి ముప్పై అడుగులతో ఉన్న ఈ

స్తూపాన్ని ఎక్కడానికి నూట ఏభై ఎడు మెట్లు గోళాకారంలో నిర్మించబడి ఉన్నాయి దీని నిర్మాణ కాలం సుమారు ఎడు సంవత్సరాలు అయితే దీన్ని నిర్మించడానికి తొంభై లక్షల రూపాయలు ఖర్చు అయిందని చెప్తారు దీని లో ఎల బ్రహ్మ విష్ణు మహేశ్వరుల అవతారా లతో పాటు రామాయణ మహాబార తాలలోని ముఖ్య పాత్రల చిత్రాలు కూడా చెక్కబడి ఉంది ఈ విజయ స్తంభం ఒక విదంగా లైట్ హౌస్‌లా ఉపయోగ పడేదేమో! శత్రువులు ఎవైపు నుంచి ఆక్రమణకు వచ్చిన ఈ స్తంబం నుండి నాలు వైపుల చూస శత్రువులపై దాడి చేయవచ్చు ఇవికాక సమిదేశ్వర్ మందిరం గౌముక్‌కుండ్ జైనుల కీర్తి స్తంబం చూడవలసిన స్థలాలు ఈవిదంగా చరిత్ర ప్రసిద్ధి గాంచిన చితౌడ్ ప్రతి ఒక్కరు తప్పక చూడ వలసిన పవిత్రమైన ప్రదేశం

– సుసర్ల జయారావు
ఫోటోలు సుసర్ల గణపతిరావు (కచ్)



సీరియల్

పంచశూలమ్

విశ్వప్రసాద్

(గత సంచిక తరువాయి)

కాలం గడిచిపోతోంది

తెల్లవారింది ఘధ్యాహ్నమయింది 24 గంటలు దాటిపోయాయి

కాని మోహన్ ఆచూకీ తెలియలేదు

బంధుమిత్రులందరికీ ఫోన్ చేశాడు జయరాజ్ వివిద పట్నణాల్లో ఉన్న తన స్నేహితులందరికీ ట్రంక్‌కాల్స్ ద్వారా తెలియజేశాడు హోటల్సన్నీ గాలించాడు తన దగ్గర పని చేస్తున్న యిరవైమంది గుమస్తాలను పంపి హైద్రాబాదు సికింద్రాబాదు నగరాలు వెదికించాడు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆప్

జరిగిన కథ –5:జోషీ కేసును చూస్తున్న సి ఐ డి ఇన్‌స్పెక్టర్ అలీషాని పంచశూలమ్ ఢిల్లీకి పంపిన యువకుడు హత్యా చేసి అతని స్థానంలో షాగా మసలుతుంటాడు గురూజీ కూతురు మీనాక్షికి జయరాజ్ కొడుకు మోహన్‌కు పెండ్లి నిశ్చయమవుతుంది సుభాష్ మీనాక్షిని కిడ్నాప్ చేయించి తన వద్దకు తెప్పించుకుని అంధురాల్ని చేస్తాడు పంచశూలమ్ మదన్ ద్వారా మోహన్‌ని కిడ్నాప్ చేస్తాడు కళ్యాణ ఘడియ/సమీపించే సమయానికి పోలీసు కానిస్టేబుల్ మీనాక్షిని కారులో తీసుకు వస్తాడు అంధురాలైన కూతుర్ని చూసి హతాశులవుతారు తల్లిదండ్రులు

పోలీసుకు రిపోర్టు చేశాడు

కాని మోహన్ జాడ తెలియలేదు

పరిమళ దుఃఖానికి హద్దులు లేవు కంటికీ మింటికీ ఏకదారగా ఏడుస్తోంది అప్పుడప్పుడు ఫిట్స్ వస్తున్నట్లు స్పృహ తప్పిపోతోంది ఓ డాక్టరూ యిద్దరు నర్సులూ దగ్గరుండి సపర్యలు చేస్తున్నారు గంట గంటకు మందులు యింజక్షన్సు యిస్తున్నారు అయినా ఆమె ఆరోగ్యం బాగు పడలేదు

ఎచ్చివ డీలా అయిపోయాడు జయరాజ్ మళ్ళీ మళ్ళీ అందరికీ ఫోన్‌లు చేస్తున్నాడు చుట్టు పక్కల ప్రదేశాలన్నీ వెదికిస్తున్నాడు

ఇరవైనాలుగు గంటల క్రితం టొయోటా కారులో బయలు దేరిన మోహన్ ఏమయ్యాడు?

మీనాక్షి గుడ్డిదై పోయిందని తెలిసి కల్యాణ మంటపం దగ్గరకు రాలేకపోయాడా?

ఇంతవరకు కనీసం ఫోనయినా చెయ్యలే దెందుకని?

ఎక్కడైనా ఏక్సిడేంట్ జరిగిందా?

మతిభ్రమించిందా???

ఆలోచిస్తూనే ఉన్నాడు జయరాజ్

రాత్రి పది గంటలు దాటిపోయింది

ఇంతలో అతని పర్సనల్ టెలిఫోన్ మోగింది ఎక్కడినుండో మోహనే ఫోన్ చేసి ఉంటాడను కున్నాడు మెరుపులా కుర్చీలోంచి లేచాడు ఆశగా రిసీవరు అందుకున్నాడు హలో మోహన్! అన్నాడు తన ద్యాసలో

నేను యిన్‌స్పెక్టర్ షా ను మాట్లాడుతున్నాను అవతలి నుండి వినిపించింది సర్దుకున్నాడు సంబాళించుకున్నాడు హలో యిన్‌స్పెక్టర్! మోహన్ జాడ తెలిసిందా? అని అడిగాడు

ఐ జి గారి నుండి డి ఎస్ పి గారి నుండి మోహన్ని వెదకమని ఆర్డర్సు వచ్చాయి నాకు మీరు కూడా రిపోర్ట్ యిచ్చారు వందమంది పోలీసులను వేనుల్లోనూ జీపుల్లోనూ పంపించాను వాళ్ళంతా వెదుకుతున్నారు కేవలం జంట నగరాల్లోనే కాకుండా చుట్టుపక్కల పల్లెలు కూడా గాలిస్తున్నారు బైదబై అతను ఏ కారులో వెళ్ళాడో చెప్పగలరా?

షా మాటలు వినేసరికి తిరిగి నిరాశ కలిగింది ఒక్కసారిగా నీరసించిపోయాడు నోటినుండి మాట రాలేదు కారు పేరు చెప్పాలనుకుని కూడా చెప్పలేకపోయాడు

కాంటెసా ఎయెట్టా అంబేస్‌డరా? అవతల నుండి మళ్ళీ ప్రశ్నించాడు షా

అవి మూడూ కాదు టొయోటా

నెంబరు?

ఎ ఎ పి హెచ్ 3636

సార్! ఆ కారు హైద్రాబాదుకు 15 కిలో మీటర్ల దూరంలో ఓ చెరువులో పడి ఉంది

బాంబు పడ్డట్టు అదిరి పోయాడు జయరాజ్ ఏమన్నారు? టొయోటా 3636 నెంబరు కారు చెరువులో పడిపోయిందా? అందులో మోహన్ ఉన్నాడా? రుద్ధకంఠంతో ప్రశ్నించాడు

కంగారు పడకండి కారులో మోహన్ లేడు వలవేసి చెరువంతా వెదికించాము కాని మోహన్ కనిపించలేదు అతనికి సంబంధించిన బట్టలుగాని వస్తువులుగాని దొరకలేదు కేవలం అతని కారు మాత్రం చెరువులో ఉంది

దీర్ఘంగా నిట్టూర్చాడు మళ్ళీ ఊపిరి పీల్చుకున్నాడు థేంక్‌గాడ్! ఇన్‌స్పెక్టర్! జీవితంలో నే నెప్పుడూ ఎవరికీ ఏ విధమైన అపకారం చెయ్యలేదు అపకారం అన్న మాటకు మాకు అర్థం తెలియదు యింకాఏదో చెప్పబోయాడు

అబద్ధం అబద్ధం పచ్చి అబద్ధం అన్న మాటలు వెనక నుండి వినిపించాయి

కాని యిన్‌స్పెక్టరే ఆ మాటలు అన్నాడని బావించాడు జయరాజ్ నిజం చెబుతున్నాను చీమకు కూడా హాని తలపెట్ట లేదు మేము ఇన్‌స్పెక్టర్! మీ శక్తినంతా ఉపయోగించండి మోహన్ని వెదికించండి ఎన్ని వేలయినా లక్షలయినా కోట్లు ఖర్చయినా యిస్తాను నేను అన్నాడు

జయరాజ్! ఎవడబ్బ సొమ్మని ఆ డబ్బంతా ఖర్చుపెడతావ్? స్పష్టంగా గంబీరంగా వెనక నుండి వినిపించాయి– ఈ మాటలు

ఉలిక్కి పడ్డాడు జయరాజ్ వెనక్కి తిరిగి చూచాడు

అతని సొంత కుర్చీలో ఠీవిగా కూర్చుని ఉన్నాడు

పంచశూలమ్! బ్రౌన్ కలర్ సూటు వేసుకున్నాడు! టేబిల్ మీద కాళ్ళు పెట్టాడు!! పెదవుల మధ్య ఎర్రటి పైప్ కాలుతోంది!!!

అతనెవరో జయరాజ్‌కి తెలీదు గడ్డం మీసాలు తలవెంట్రుకలు నెరిసి పోయాయి 55 60 సంవత్సరాల వయసుంటుంది బంగారంలాంటి శరీరం చూడ్డానికి పెద్ద మనిషిలా ఉన్నాడు

కాని అనదికారంగా అసభ్యంగా తన కుర్చీలో కూర్చోవడం సహించలేక పోయాడు ఎవరు నువ్వు? అన్నాడు కోపంగా

నెనెవరో చెప్పినా తెలీదు నీకు అయినా చెబుతాను ముందు రిసీవరు ఫోన్ మీద పెట్టేయ్

ఎందుకని?


నీ రహస్యం యిన్‌స్పెక్టర్‌కి తెలియకుండా ఉండటానికి అతనువచ్చి నిన్ను అరెస్ట్ చెయ్యకుండా ఉండటానికి

నేనేం తప్పు చేశానని పోలీసులు నన్ను అరెస్ట్ చేస్తారు?

పాతికేళ్ళ క్రితం మద్రాసులో దేవీ యింపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ కంపెనీలో బోయ్‌గా పని చేసిన నువ్వు ఈనాడు కోటీశ్వరునిలా ఎలా చలామణీ అవుతున్నావో ఈ డబ్బంతా నీకు ఎక్కడ నుండి వచ్చిందో ఎందరి జీవితాలు నాశనం చేసి నువ్వు ఈ స్థితికి వచ్చావో పోలీసులకు తెలిస్తే నిన్నిలా బ్రతకనిస్తారా?

పంచశూలమ్ మాటలు విని స్తంబించి పోయాడు జయరాజ్


అందుకే నీ మంచికోరి చెబుతున్నాను నీ బండారం పోలీసులకే కాదు– నీ యింట్లోని వాళ్ళకు కూడా తెలియకూడదు కనుక మరి కొన్నాళ్ళు బతకదల్చుకుంటే ఫోన్ పెట్టేయ్ అన్నాడు గంబీరంగా పంచశూలమ్



వెన్నులోంచి చలి పుట్టింది కాళ్ళు ఒణికాయి చేతిలో తాచుపాము ఉన్నట్లనిపించింది వెంటనే రిసీవర్ని ఫోన్ మీద పెట్టాడు కొన్ని క్షణాలు బొమ్మలా నిలుచున్నాడు అంతలోనే తనకు తాను ధైర్యాన్ని కూడగట్టుకోడానికి ప్రయత్నించాడు పంచశూలమ్ ముఖంలోకి సూటిగా చూశాడు

అసలు నువ్వెవరు? నా కుర్చీలో కూర్చునే అధికారం నీకేముంది? కోపంగా ప్రశ్నించాడు జయరాజ్

పక పక నవ్వాడు తాపీగా రెండుసార్లు ఎర్ర పైప్



పిల్చాడు జయరాజ్! ఈ కుర్చీలో కూర్చునే అధికారం నాకే ఉంది నా ముందు నిలబడే అర్హత కూడా లేదు నీకు అయినా ఐదు నిముషాలు అవకాశ మిస్తాను సరిగ్గా టేబిల్ ఎదుటకొచ్చి నిలబడు అన్నాడు దృఢ కంఠస్వరంతో పంచ శూలమ్

మెదడులోని నరాలు తెగిపోయినట్లుయింది జయరాజ్‌కు మంత్ర ముగ్ధుడిలా టేబిల్ ముందుకు వచ్చాడు అసలు నువ్వు లోపల కెలా వచ్చావ్? అని అడిగాడు

ఎందుకొచ్చింది నీకీ అనుమానం?

గేటు దగ్గర గూర్ఖా ఉన్నాడు ఇద్దరు సెక్యూరిటీ గార్డులున్నారు ఈ గది బైట ప్యూన్ ఉన్నాడు

ఉండొచ్చు

నా అనుమతి లేకుండా ఎవర్నీ లోపలకు రానివ్వరు నువ్వెలా వచ్చావని?

పరమాణువుని నేను ప్రళయ రుద్రుణ్ని నన్ను ఆపడం ఎవరితరం కాదు సూదికన్న మంతదారి దొరికితే ఏనుగు మీదెక్కి దూరిపోగలను

ఎందుకొచ్చావ్?

ఏమన్నావ్? ఖంగున మోగింది పంచశూలమ్ కంఠం

ఎందుకొచ్చావ్ యిక్కడికి?

జయరాజ్ యింకా ఏదో అనబోతుండగా— మధ్యలో ఎడుగులా గర్జించాడు పంచశూలమ్ నువ్వు చేసిన నేరాన్ని ద్రోహాన్ని బైట పెట్టి నీ గుండెల్లో గునపం దిగెయ్యడానికి నువ్వు గిలగిల తన్నుకుని చస్తుంటే చూసి ఆనందించడానికి అన్నాడు

నా మీద నీ కెందుకింత కోపం?

పాతికేళ్ల క్రితం మద్రాసులో నువ్వు గడిపిన జీవితాన్ని ఓసారి గుర్తు చేసుకో నీ వల్ల ఎవరెవరికే ద్రోహం జరిగిందో జ్ఞాపకం చేసుకో అప్పుడు నీకే అర్థమవుతుంది— నా కోపానికి కారణం

కొన్ని క్షణాలు మౌనం వహించాడు జయరాజ్ నీ పేరు? అడిగాడు

పంచశూలమ్

అతనివంక మరోసారి చూశాడు జయరాజ్ ఎటూ నిశ్చయించుకోలేక తలపట్టుకున్నాడు అలాంటి పేరు నా జీవితంలో వినలేదు నువ్వెవరివో గుర్తుకు రావడంలేదు ఆల్‌రైట్ నీకేం కావాలో చెప్పు— యిస్తాను అన్నాడు

ఏమివ్వగలవ్?

ఎంతయినా యిస్తాను లక్షా పది లక్షలా?— కాని ఒక షరతు

ఏమిటది?

ముమ్ముందు నువ్వు నా జీవితంలో జోక్యం కలగ జేసుకోకూడదు

గది ప్రతిధ్వనించేటట్లు నవ్వాడు పంచశూలమ్ అరేయ్ జయరాజ్! డబ్బుతోనూ ఆడవాళ్లతోనూ యితర జీవితాల్ని కొనాలనుకునే నీ పాడుబుద్ధి యిప్పటికింకా పోలేదు కాని నీ నక్క జిత్తులు టక్కరి మాటలు యిహ నా దగ్గర సాగవు అన్నాడు

ఎంత ప్రయత్నించినా నువ్వెవరివో జ్ఞాపకం రావడంలేదు నాకు కాని నా జీవితం గురించి నీకు ఏదో తెలుసు

మధ్యలో అందుకున్నాడు పంచశూలమ్ ఏదో కాదు— నీ జాతకమంతా తెలుసు నాకు అన్నాడు

గతాన్ని మరచి పోయాను నేను నువ్వుకూడా మరచిపో

మరచిపోవడమా?— అది కల్లోని వార్త అని కుడి చేతి మీది పచ్చబొట్టు వంక చూసుకున్నాడు పంచశూలమ్ అన్యాయంగా జోషీ గుండెలు చీల్చేశావ్ పాతికేళ్ళు గడిచినా పుండు మానలేదు మచ్చ పోలేదు ప్రతిక్షణం అది అతన్ని రెచ్చగొడు తూనే ఉంది అన్నాడు

అతని ముఖంలోకి యింకా పరీక్షగా చూశాడు జయరాజ్

అతనిలో జోషీ పోలికలు కనిపించడంలేదు

జోషీవి తేనె కళ్ళు కాని పంచశూలమ్ కళ్ళు నల్లగా ఉన్నాయి!

మొనదేరిన ముక్కు జోషిది ముద్దగా ఉంది పంచశూలమ్ ముక్కు!!

అయినా అనుమానం తీరక నువ్వు నువ్వు జోషీవా? అడిగాడు జయరాజ్

కాదు ఇటు చూడు అంటూ కుడి చెయ్యి చూపించాడు

దానిమీద పంచశూలమ్ అన్న అక్షరాలు పచ్చబొట్టు పొడవబడి ఉన్నాయి!!!

తల తిరిగిపోయింది జయరాజ్‌కు అయో మయంగా మళ్ళీ ఏదో అడగబోయాడు

ఇంతలో గేటులోంచి జీప్ వస్తున్నట్లు హారన్ వినిపించింది

టేబిల్ మీది కాళ్ళు తీశాడు రివాల్వింగ్ ఛైర్ని వెనక్కి తిప్పాడు కిటికీలోంచి బైటకు చూశాడు పంచశూలమ్

పోర్టికోలో పోలీస్ జీప్ ఆగింది దానిలోంచి కిందకు దిగాడు షా

మాటార్థం పూర్తి కాకుండానే మధ్యలో రిసీవరు ఫోన్ మీద పెట్టేశావు నువ్వు ఇన్‌స్పెక్టర్‌కి అనుమానం కలిగింది ఏదో ప్రమాదాన్ని శంకించి స్వయంగా వచ్చేశాడు మరో పది రోజులపాటు నువ్వు బతకాలనుకుంటే అతనికి నన్ను మర్యాదగా పరిచయం చెయ్యి నా పేరు పంచశూలమ్ రిటైర్డ్ మిలటరీ ఆఫీసర్ని— గుర్తుంచుకో

ఏమనాలో ఏం చెయ్యాలో అర్థంగాక తల వూపాడు జయరాజ్

ఇంతలో లోపలకు వచ్చాడు షా మొదటి చూపులోనే గదినంతా పరీక్షించాడు కులాసాగా

ఉన్నారా? ప్రశ్నించాడు– జయరాజ్‌ని ఉద్దేశించి

అలా అడుగుతున్నారేం?– బాగాను ఉన్నాను

మాటల మధ్యలో పోన్ పెట్టేశారు మీకేమైనా ప్రమాదం జరిగిందేమోనని అనుమానం వచ్చింది

అదా సారీ యిన్‌స్పెక్టర్! మోహన్ గురించి మీరు చెప్పిన వివరాలు వినేసరికి నిజంగా నాకు మైకం వచ్చింది ఒక్క క్షణం విశ్రాంతి తీసుకుని మళ్ళీ ఫోన్ చేద్దామనుకున్నాను ఈ లోపున నా ఫ్రెండ్ వచ్చాడు మాట్లాడుతూ మీకు పోన్ చెయ్యాలన్న సంగతి మరచిపోయాను బైది బై ఇతని పేరు పంచశూలమ్ రిటైర్డ్ మిలటరీ ఆఫీసరు చిన్నప్పటి నుండి నాకు స్నేహితుడు ఈయన యిన్‌స్పెక్టర్ ఆలీషా అంటూ పరస్పరం పరిచయం చేశాడు జయరాజ్

పంచశూలమ్ వంక పరీక్షగా చూశాడు షా

అతని కళ్ళల్లోకి సూటిగా చూశాడు పంచశూలమ్

చెయ్యి ముందుకు చాపాడు షా

కరస్పర్శ చేశాడు పంచశూలమ్

కాని కొంత సేపటి వరకూ ఒకరి చేతిని మరొకరు విడిచి పెట్టలేదు!!

ఇద్దరి చేతులూ వేడిగా బిగువుగా ఉన్నాయి!!

స్పర్శను వేడినిబట్టి ఒకరి మనస్తత్వాన్ని మరొకరు అర్థం జేసుకోడానికి ప్రయత్నించ నారంభించారు!!

వెరీగ్లాడ్ టు మీట్ యుసర్! అన్నాడు షా

వెరీ హేపీ టు సీయు మిస్టర్ యిన్‌స్పెక్టర్! కమాన్ కూర్చోండి అది తన సొంత గదే అన్నట్లు కుర్చీ చూపించాడు పంచశూలమ్

థేంక్యూ కుర్చీలో కూర్చున్నాడు షా

అతని కళ్ళల్లోకి– పరీక్షగా మరోమ్మారు దృష్టిని సారించాడు

మిస్టర్ షా! పదిహేనేళ్ళ క్రితం మిలటరీలోంచి రిటైర్ అయిపోయాను నేను కొంత కాలం కాష్మీర్‌లో ఉన్నాను కొన్ని సంవత్సరాలు ఢిల్లీలో గడిపాను ఐదేళ్ళ క్రితం నా భార్య చనిపోయింది ఒంటరి వాడినై పోయాను డిల్లీ మీద విసుగు పుట్టింది హైద్రాబాద్ వచ్చేశాను ఇదే నా స్వగ్రామం పూర్వ కాలపు ఆస్తులున్నాయి పెన్షన్ వస్తుంది హోటల్ పంచ మృతంలో వాటా వుంది మీ పోలీస్ స్టేషన్‌కి పక్కనే ఇందిరాగాంధీ వీదిలో 32వ నెంబరు బంగ్లాలో ఉంటున్నాను నా చిన్ననాటి స్నేహితుడు జయరాజ్ అతనికి కలిగిన కష్టం– అతని శత్రువులకు కూడా కలగకూడదు కాని అతనికి నేను చెయ్యగల సహాయమేమీ లేదు చూసి పోదామని వచ్చాను అన్నాడు పంచశూలమ్

చిరునవ్వు నవ్వాడు షా ఒక్క గుక్కలో అన్ని సంగతులూ చెప్పేశారు అన్నాడు అతని ముఖం మీద నుండి దృష్టిని మరల్చకుండానే

ఇది మిలటరీలో ఉండగా వచ్చిన అలవాటు రిపోర్ట్ అని పై అదికారి అనగానే గబ– గబా అన్ని విషయాలు చెప్పేయాలి పైగా వయసు మళ్ళింది కదా– కొంచెం చాదస్తం కూడా అలవాటయింది అదీగాక ఎదుటివారిచేత ఒకటికి పది ప్రశ్నలు వేయించుకోవడం నాకిష్టం ఉండదు

మీ పరిచయం కలగడం వల్ల ఓ పాఠం నేర్చుకున్నాను కుడిబుగ మీది పులిపిరికాయను నొక్కుకుంటూ అన్నాడు షా

ప్రతిపలంగా నాకో సహాయం చెయ్యండి

ష్యూర్ ష్యూర్

మోహన్ గురించి బెంగ పెట్టుకున్నాడు జయరాజ్ అతని భార్య మరీ ఆందోళన పడుతోంది

నేచురల్లీ

ఎవరో మీనాక్షి కళ్ళు తీసేశారు

యస్ చాలా ఘోరమైన దుర్ఘటన జరిగింది

మోహన్ మీద మీనాక్షి మీద కక్షకట్టి ఎవరి దుర్మారులు ఈ ఘోరాలు చేసి ఉంటారు ఆ దుష్టుల్ని బందించి మోహన్ని కాపాడండి అన్నాడు పంచశూలమ్

అది మా కర్తవ్యం సార్! ఈ కేసును ప్రెస్టేజి యిష్యూగా తీసుకున్నాం క్రిమినల్స్‌ను పట్టుకు

స్లేవ్ రోబో

జపాన్‌కు చెందిన నునక్ కంపెనీ స్లేవ్ రోబోట్స్ తయారు చేసింది బ్యాటరీలతో గానీ మామూలు కరెంట్‌తో గాని పని చేసే ఈ రోబోట్స్ వ్యాక్యూం క్లీనర్‌తో ఇల్లు ఊడ్వడం వాషింగ్ మెషీన్‌లో బట్టలువేసి ఉతకడం ఐరన్ చేయడం పెరట





తోటలో కలుపు మొక్కల్ని పీకి వేయడం వంటి అనేక పనులు చేస్తుందిట కానీ దీని వెల మాత్రం పాతిక లక్షల రూపాయలకు పైనే ఈ స్లేవ్ రోబోలకు మిడిల్‌ఈస్ట్ దేశాల్లో విపరీతమైన గిరాకీ ఉంది

—పి వి యల్

పంచశూలమ్

తీరతాం బల్లగుద్ది చెబుతున్నట్టు అన్నాడు షా

ఛాలెంజ్ చేస్తున్నారా?

పోలీసు డిపార్టుమెంటువారు ఎవరి మీద ఛాలెంజ్ చెయ్యరు కాని అపరాధుల్ని విడిచి పెట్టరు

ఐ విషల్

ఇద్దరి మాటలు వింటు శిలా ప్రతిమలా నిలుచున్నాడు జయరాజ్

పంచశూలమ్ అసలు స్వరూపం అతనికి అర్థం కావడం లేదు అతను మిత్రుడో శత్రువో కూడా తెలియడం లేదు అతని వంకే చూస్తూ గతాన్ని గుర్తు చేసుకోడానికి ప్రయత్నించసాగాడు

కుర్చీలోంచి లేచాడు పంచశూలమ్ మీ రిద్దరు మాట్లాడుకోవలసిన సంగతులు ఉంటాయి చాలా పొద్దు పోయింది నేను వస్తా వస్తారా జయరాజ్! అన్నాడు

కాని ఏమీ సమాధానమివ్వలేదు జయరాజ్

అబ్బే! మేము మాట్లాడుకోవలసింది ఏమీలేదు ఆయన క్షేమ సమాచారాలు తెలుసుకోవాలని వచ్చాను నేనూ బయలుదేరుతున్నాను పులిపిరి కాయను గోక్కుంటూ కుర్చీలోంచి లేచాడు షా

మరో సహాయం చేస్తారా?

చెప్పండి

నాకు ఓ స్పోర్ట్స్ కారుంది వందమైళ్ల వేగానికి తక్కువయితే పరుగెత్తదు అంత స్పీడు నడపలేక దాన్ని ఎప్పుడూ షెడ్‌లోనే ఉంచుతాను వచ్చే టప్పుడు టాక్సీలో వచ్చాను ఈ రాత్రివూట టాక్సీలు దొరకవు మీ జీప్‌లో స్టేషన్ వరకు తీసుకెళ్ళండి అక్కడి నుండి నడిచి వెళ్లిపోతాను

సంతోషం మిమ్మల్ని మీ బంగళా దగ్గర విడిచి పెట్టి స్టేషన్‌కు వెళతాను నేను

థేంక్స్ అన్నాడు పంచశూలమ్

అప్పటికి ఆలోచనల్లోంచి తేరుకున్నాడు జయరాజ్ ఉలిక్కి పడ్డాడు డిన్నర్ తీసుకుని వెళ్ళండి అన్నాడు తడబడుతూ

డిన్నరేం ఖర్మ! ఏదో రోజున యిన్‌స్పెక్టర్ నేను కలిసి నిన్ను తినడానికే వస్తాం అన్నాడు పంచశూలమ్

అతని మాటలు వినే సరికి జయరాజ్ ముఖం తిరిగి పాలిపోయింది! గుండెల్లో రాయి పడినట్లయింది!! చలిజ్వరం వచ్చినట్లు వణికిపోనారంభించాడు!!!

31

ఉదయం తొమ్మిది గంటలయింది

బుల్లెట్ మోటార్ సైకిల్ దిగాడు షా ఓ మారు స్టేషన్ ఆవరణంతా పరిశీలనగా చూశాడు హేండ్ స్టిక్ వూపుకుంటూ తన ఆఫీసు గది దగ్గరకెళ్ళాడు

స్వింగ్‌డోర్ తెరచుకుని లోపల ప్రవేశించబోయాడు

ఇంతలో సీటులోంచి లేచాడు సార్జంట్ సెల్యూట్ చేశాడు సార్! మీకు ఫోన్‌కాల్ అన్నాడు ఎడం చేత్తో రిసీవరు పట్టుకుని

అతని టేబిల్ దగ్గరకు వచ్చాడు షా రిసీవరు తీసుకున్నాడు హలో! యిన్‌స్పెక్టర్ అలీషా ఈజ్ దిస్ సైడ్ అన్నాడు

గుడ్మార్నింగ్ అవతలి నుండి ఎమ్ ఎల్ ఎ దీపాదేవి కంఠం వినిపించింది

వెరీ గుడ్మార్నింగ్

ఇంటి దగ్గర నుండి యిప్పుడే వస్తున్నారా?

తెల్లవారు జామున నాలుగు గంటలకు బయలుదేరాను ఓ సారాకేసు మరో ఖూనీ కేసుకు అటెన్‌డై సరాసరి ఆఫీసుకు వస్తున్నాను

అంత చలిలో మిమ్మల్ని విడిచిపెట్టిందా మీ శ్రీమతి

నవ్వుగా నవ్వాడు షా ప్రస్తుతం అలాంటి ప్రతిబంధకాలు లేవు మరో సంవత్సరం పోయాక మీరీ ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను అన్నాడు

మీరు బ్రహ్మచారులన్నమాట

అక్షరాలా

గుడ్ నేను ఫోన్ చేసిన కారణం అడగలేదు మీరు

చెప్పండి

అవతలివైపు కొన్ని క్షణాలు నిశ్శబ్దం వహించింది దీప

మేడమ్! మీవంటి గొప్పవారికి సేవ చెయ్యడం నా అదృష్టం సందేహించ వద్దు చెప్పండి తిరిగి అన్నాడు షా

మీరొక సహాయం చేయాలి

ఒకటి కాదు— వంద చేస్తాను విషయ మేమిటో వివరించండి

ఫోన్‌లో చెప్పకూడదు స్వయంగానే చెప్పాలి నేను స్టేషన్‌కు వస్తాను లేదా మీరు రండి

నేనే వస్తాను ఇప్పుడు మీ రెక్కడ ఉన్నారు?

హోటల్ పంచామృతం— కాటేజ్ నెంబర్ ఫైవ్

అక్కడికే వస్తాను

అర గంటలో రాగలరా

ఐదు నిముషాల్లో వస్తాను

అసంభవం మీ పోలీస్ స్టేషన్‌కు ఈ హోటల్‌కు పది కిలో మీటర్ల దూరం ఉంటుంది

నాకు తెలుసు కాని యిది రాకెట్ యుగం ఐదు నిముషాల్లో ఐదువేల కిలో మీటర్లు ప్రయాణం చెయ్యగల స్పీడు— మనిషిలోను మనసులోను కూడా ఉండాలి వస్తున్నా మేడమ్! ఐదు నిముషాల్లో మీ కాటేజ్‌లో ఉంటాను అని రిసీవరు సార్జంటుకిచ్చి మెరుపులా తన మోటార్ సైకిల్ వైపు కెళ్ళాడు షా

(ఇంకా ఉంది)

కొత్త రచయితల "వర్క్ షాప్"

ముగింపు తేది 31-5-'89

ఆంధ్రసచిత్రవారపత్రిక

కొత్త రకం కథల పోటీ!

కథకో రూ. 100 కథకో రూ 100 అట్లా వారం వారం లెక్కలేనన్ని "వంద" రూపాయిల బహుమతులు!

★ మీరు కొత్తగా రచయితలవ్వాలనుకుంటే యిదో "వర్క్ షాప్"

★ 'టాపిక్' మేమేయిస్తాం! దాని మీద రెండున్నర అర తావులు మించకుండా విడి విడి పంక్తులలో చిన్న కథలు అల్లి పంపాలి.

★ ఎంపికైన కథలు వీక్లీలో పడతాయి. పడ్డ కథకి 100 రూపాయిలు బహుమతి అందుతుంది!

అనగాఅనగా ఓ అమ్మాయి
ఆమెకి ముప్పయి ఏళ్లు!

ఇదండీ టాపిక్! దీని మీద కథ అల్లి యీ దిగువ కూపన్ పూర్తి చేసి పంపాలి! పేరు చిరునామా హామీవగైరా నింపాలి. జత చేసి కథతో పాటు పంపాలి! రచనలు త్రిప్పి పంపబడవు.

★ కూపన్ నింపడం వల్ల మీకు గల ప్రయోజనం? ప్రతి 50 కూపన్‌లను లక్కీ డిప్ తీసి కథ పడ్డాపడకపోయినా 6 మాసాల చందా బహుమతిగా వారికి 6 మాసాలపాటు వారపత్రిక పంపిస్తాము

★ సంపాదకునిదే తుది నిర్ణయం

సం

ఆంధ్రసచిత్ర వారపత్రిక "వర్క్ షాప్" కూపన్

టాపిక్ అనగా అనగా ఒక రాజు ఆ రాజుకి ఏడుగురు కూతుళ్ళు

హామీ రచన నా సొంతం కాపీ కొట్టలేదు

పేరు

చిరునామా

ముగింపు తేదీ 31 5 '89

బొమ్మల సీరియల్ ప్రారంభం!

అసంప్రేక్ష్యకారిత్వము... పంచతంత్రము
...ఐదవ భాగము




...గేయరచన...
నండూరి. రామమోహనరావు
బొమ్మలు.. బాపు
నీతాతగడించినట్టి నిధిని నేను సుమీ, సెట్టీ!
అంతులేని ధనమునఖిల మిందు వేని నినుము దీని;
నేను రేపు ప్రొద్దున నీ
వేయింటికి అరుదెంతును
మొద్దుకర్ర తీసి బుర్ర
మోది చూడు
మపుడు నన్ను...
నిద్రలేచి, మణిభద్రుడదియెల్ల
కలయగుట తెలిసి తలపోసె నిట్లు—
కోరికల చకోరికలను కోరి మనసు పన్నినట్టి
వలలో ఈ కలలు గాన, కలలు నిజములగుట కల్ల
సైకమనెడి సైకములో
పడియుండుట చేతనాకు
పిచ్చిపిచ్చి కలలిట్టివి
వచ్చుగాన నమ్మరాదు
ఇట్టి తలపుల సెట్టి తేల్చుకొను
సెట్టిగారికి తెల్లవారెను....
ఇంటి మంగలి ఆయనకు తల
యంటిపోవగ
వచ్చెనచటికి—
ఇంతలోనా కలనైన
సాధువు
ఇంటిలోనికి వచ్చి
నిలబడ్డె
"సత్యమో ఇది?
స్వప్నమో నా
పైత్యమో!" యనిసెట్టి
యనుకొని.
చేతికందిన పద్దకట్టను
సెట్టిగారు తల చితుకగొట్టెను—
వెంటనే యోగియైన సాధువు
వింతగా మటుమాయమాయెను.

(ఇంకా ఉంది)



సీరియల్

సూపర్ గర్ల్

వింజమూరి విజయ శాంభవి

(గత సంచిక తరువాయి)

చక చక ఆలోచించింది కార్తి! రంగనాయకి మద్రాసు బయలుదేరడం ప్రమాదంట! తను బయలుదేరితే మాత్రం వుండదా? బహుశః వీళ్ళకి శత్రువులున్నారన్నమాట! ఈ సూట్‌కేస్ తనకీ శత్రువుల్ని సంపాదించి పెట్టిందన్న విషయం వాళ్ళకేం తెలుసు? ఏమిటో అంతా గందరగోళంగా అయోమయంగా వుంది! ఇది చిన్న విషయం మామూలు విషయం ఏమీ కాదు! ముందు తను రోజ్‌ని కలుసుకుని రెడ్ సూట్‌కేస్‌తో వెంటనే మెద్రాస్ బయలు దేరాలి! అంతకుమించి తను దేన్ని గురించి మరేం ఆలోచించ కూడదు!

వెంటనే అక్కడి నుండి కదిలింది కార్తి! ఆ ఇంట్లో నుండి బయటపడిన కార్తి చక చక దూరంగా రోడ్డు మీద తన కోసం వెయిట్ చేస్తున్న రిక్షా వైపు నడవసాగింది!

తనని వెన్నంటే రంగనాయకి ఇంటి దగ్గర్నుండి వస్తున్న ఒక వ్యక్తి తను ఆ ఇంట్లోకి వెళ్ళడం చూసి బయట ఆగాడని మళ్ళీ తను ఆ ఇంట్లో నుండి రావడం చూసి వెనుదిరిగి పక్కనే కనిపిస్తున్న సందులోకి దూరాడన్న విషయం కార్తికి ఏ మాత్రం తెలీదు!

తలవంచుకుని గబగబా రిక్షా వైపు నడుస్తున్న కార్తి ఎందుకో తలెత్తి చూసింది! అంతే దూరంగా రోడ్డు మీద కనబడిన వాహనాన్ని చూసి అదిరిపడింది! తెల్లనివాన్ దాని దగ్గర రంజన్ తన చేతిలో చావు దెబ్బలుతిన్న వెధవ!

చప్పున వెనుదిరిగింది కార్తి! అంతకు ముందు తనని ఫాలో అవుతూ వచ్చిన వ్యక్తి దూరిన సందులోకి దూరేసింది! ఆమె ఆ పని చెయ్యడం ఒకే ఒక్క క్షణం ఆలస్యం అయివున్నా రంజన్ బృందం కళ్ళబడి వుండేదే ఆమె! ఆ ఇరుకు సందులోకి దూరిన కార్తికి తను ఎటు వెళ్ళాలో ఎక్కడ దాక్కోవాలో ఒక్క క్షణం తోచలేదు! ఈ దుర్మారులు ఇంతలోనే బయటపడి మళ్ళీ తనని వెతుక్కుంటూ బయలుదేరుతారనుకోలేదు!

ఈ సారి వాళ్ళ చేతుల్లో పడటం అంటూ జరిగితే ఇక తనకి విముక్తి అన్నది లభించదని కార్తికి బాగా తెలుసు! ఇలా ఆలోచిస్తూ పరుగెడుతున్నట్టు ముక్కు సూటిగా నడుస్తున్న కార్తికి తనకి ముందు 20 గజాల దూరంలో ఓ వ్యక్తి తనలాగే వడివడిగా తలవంచుకుని నడుస్తూ చుట్టూ కాంపౌండ్‌వాల్ కూలిపోయివున్న ఓ పాడుబడ్డ ఇంట్లోకి వెళ్ళడం చూసిందామె! ఆ మసక వెన్నెల్లో!

ఆ చుట్టు ప్రక్కల ఏవో చిన్న గుడిసెలు తప్ప ఎద్దగా ఇళ్ళంటూ ఏమీ లేవు! ఇక ఆలోచించలేదు కార్తి! తనూ ఆ వ్యక్తి వెనకనే ఆ ఇంటి ఆవరణలోకి ప్రవేశించింది! అక్కడ ఆమెకి ఆ వ్యక్తిగాని ఇంకెవరుగానీ కనిపించలేదు! పాడుబడ్డ ఆ ఇంట్లో ఎవరూ కాపురం వుండటంలేదన్న దానికి సాక్ష్యంగా అక్కడ వెలుతురు అన్నది కనిపించ లేదు! అంతేగాదు ఆ ఇంటికి తాళాలువేసి వున్నట్టు గుర్తించిందామె!

ఇక్కడే దాక్కోవాలి! అంకుల్ తనకి ఇచ్చిన ఎన్‌టార్చి హాండ్‌బేగ్‌లోనే వుండిపోయింది! ప్చ్! అనుకున్న ఆమెకి హఠాత్తుగా ఏదో సన్నని వెలుగు ఆ ఇంటి వెనక వైపు నుండి ఇటు వైపుగా ప్రసరించటం చూసి ఏదో అనుమానం వచ్చింది!

ఎవరైనా వున్నారా ఏమిటి అవతలి వైపు? మెల్లమెల్లగా అడుగులు వేసుకుంటూ ఆ ఇంటి వెనకవైపుకి చేరుకున్న కార్తి అక్కడ కనిపించిన దృశ్యం చూసి హఠాత్తుగా ఆగి పోయింది!

అక్కడ వున్న ఓ పాడుబడ్డ నూతి చప్టామీద కూర్చున్నాడో యువకుడు! అతని చుట్టూ కూర్చున్నారు దాదాపు ఓ డజను మంది వ్యక్తులు! ఇంతక్రితం తనకి ముందుగా నడుస్తూ ఆ ఇంట్లో ప్రవేశించిన నిక్కరు వ్యక్తి వినయంగా చేతులు కట్టుకుని నిలబడ్డాడు వారి ముందు! ఏదో చెబుతున్నాడు! కార్తి అనుమానంగా మెల్లగా క్రీనీడల్లో నక్కుతూ కాస్త ముందుకి వచ్చింది! ఇప్పుడు వారి మాటలు ఆమెకి స్పష్టంగా వినబడ సాగాయి!

జౌ దొరా! ఆడమడిసి! నల్ల బుర్ఖా వేసుకుంది! లాయరమ్మ కొంపకాడ తారట్లాడింది! తర్వాత ఇంజనీరు గారింటి కెళ్ళింది! మళ్ళీ ఎంటనే బయటికి వచ్చి రోడ్డు వైపు వెళుతోంది! ఆమె వెంటబడి ఎళ్ళేవాడ్నే గాని ఇంతట్లో తమరు సెప్పిన తెల్ల కారు రోడ్డు మీద అగుపడింది లగెత్తుకొచ్చేను!

ఈ మాట వినగానే చలనం వచ్చింది అందరికీ నాయకుడిలా కూర్చున్న యువకుడిలో!

రేయ్ పదండి! రంజన్‌గాడు ఆ ఎల్లని వెదుక్కుంటూ వచ్చి వుంటాడు బహుశః! అంటే అది వాడి చేతిలో నుండి తప్పించుకుని వుంటుంది! ఆ బురఖాశాల్తీ ఆ ఎల్లే అయివుండవచ్చు! మనం ముందు జాగ్రత్తగా రంగనాయకి డెవిల్ కొంపని కూల్చేసి దాన్ని ఆసుపత్రి పాలుచెయ్యడం ఎంతయినా మంచిదయింది! ఇప్పుడా ఎల్ల ఏం చెయ్యాలో ఎక్కడి కెళ్ళాలో దిక్కుతోచక కొట్టుకు చస్తుంది! ఈలోపల దాన్ని మనం చేజిక్కించుకోవాలి! పదండి! కొందరు ఆ ఇంజనీరు ఇంటి వైపు వెళ్ళి అక్కడికి వచ్చిన ఆడది ఎవరో ఎందుకొచ్చిందో తెలుసుకోండి! కొందరు ఆ బురఖా శాల్తీని ఫాలో అవండి! రేయ్ రంగా! నువ్వు హాస్పిటల్ దగ్గరికి వెళ్ళిచే అది అక్కడ ప్రత్యక్ష మౌతుందేమో కని పెట్టి వుండు! ఈ రోజు ఆ కుక్కల కొడుకు అంతు తేల్చుకుంటాను! నన్నే మోసం చేస్తాడా ఆ బాస్టర్డ్ పళ్ళు పటపట కొరుకుతూ ఎళ్ళు బిగించి పైకి లేచాడు!

అతడి కోటు జేబులో నుండి రివాల్వర్ తొంగి చూస్తోంది! అతని వెంటనే అందరూ లేచారు హడావిడిగా!

వాళ్ళెవరో అర్థ మయ్యే సరికి తేళ్ళూ జెర్రులూ పాకినట్టు జలదరించింది కార్తి శరీరం!

సంజయ్ దుర్మార్గుడు కదూ? వీడు తిరిగి వచ్చాడన్న మాట? తన అనుమానం నిజం! వీడే రంగనాయకికి ఆ గతి పట్టించింది! అలాగే ఆ క్రీనీడలో ముడుచుకుని వుండి పోయింది కార్తి వూపిరి బిగబట్టి! అక్కడి నుండి కదిలి వెళ్ళి పోయ్యారు సంజయ్ బృందం! వాళ్ళు దూరంగా వెళ్ళారన్న నమ్మకం కుదిరాక గబగబా ఇవతలికి రాబోతున్న కార్తి దృష్టిలో పడిందా జీపు! అది

జరిగిన కథ – 17 రాణికి సహాయ పడాలనుకున్న కార్తికి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతుంటాయి విజయవాడలోని హోటలులో బస చేసిన కార్తిని సూట్‌కేస్‌తో సహా యిద్దరు వ్యక్తులు కారులో ఎత్తుకుపోతారు లాయర్‌ను కలుసుకునేందుకు వెళ్ళి తిరిగి వస్తున్న కార్తిని రంజన్ ముఠా ఎత్తుకు వెళుతుంది అక్కడి నుంచి బయటపడి అసలు తాను కలుసుకోవలసిన లాయర్ రంగనాయకి కోసం వెళ్ళగా ఆమె తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో వుందన్న సమాచారం తెలుస్తుంది

సంజయ్‌ది!

నిన్న వినాయకం పూరు వెళుతున్నప్పుడు తనని వెంబడించిన జీపు ఇది! అప్రయత్నంగా అటు వైపు నడిచింది కార్తి! ఆ జీపు ప్రక్కన పాడుబడ్డ నూతి తాలూకూ సిమ్మెంట్ చప్టా మీద అంతక్రితం సంజయ్ కూర్చున్న దగ్గర కనిపించిందో బాగ్ ఆమెకి! దాని ప్రక్కనే ఓ సిగరెట్ లైటర్ త్రిబుల్ ఫైవ్ సిగరెట్ పాకెట్ వుంది! కార్తి బాగ్ దగ్గరికి నడచి దాని జిప్ లాగిచూసింది! వెంటనే ఉలిక్కి పడిందామె!

దాంట్లో కనిపిస్తున్న ఆ వస్తువులు ఏమిటో ఆమెకి తెలుసు! ఒకటి రెండు సార్లు వాటిని అంకుల్ చైతన్య దగ్గర చూసిందామె! అవి కొండల్ని సైతం బండలుగా మార్చగల డైనమేట్స్ గ్రనేడ్స్ ప్రాణానికి ఏమాత్రం హాని కలిగించని మనిషికి కేవలం స్పృహ తప్పించే గాస్‌ని మాత్రమే రిలీజ్ చేసే బంతులు కొన్ని! ఇంకా టైమ్ బాంబ్స్ కూడా!

చప్పున ఆ బాగ్‌ని అందుకుందామె! అక్కడి నుండి ఒక్క పరుగున ఇవతలికి రాబోతున్న కార్తి హఠాత్తుగా ఆగిపోయింది! ఆ జీపు ప్రక్కనే పెట్టబడి వున్నాయి పెట్రోలు టిన్నులు కొన్ని! వాటిని చూడగానే మెరుపు లాంటి ఆలోచన వచ్చిందామెకి! కసిగా తల పంకించిందామె! ఓ టిన్ అందుకుని అందులోని పెట్రోలుని జీపు మీద కుమ్మరించింది! పెట్రోలు వాసనతో గుప్పుమంది ఆ ప్రదేశం!

సిమెంట్ చప్టామీద వున్న సిగరెట్ లైటర్‌ని అందుకుందామె! మరుక్షణం భగుమని అంటుకుందా జీప్! నిలువెత్తున పైకి లేచాయి ఆ మంటలు! కసిగా వాటి వైపు ఓసారి చూసి తను ధరించివున్న బురఖాని తీసి ఆ మంటల్లోకి విసిరి వెనుదిరిగి ఒక్క పరుగున ఆ ఇంటి ఆవరణలో నుండి బయటికి వచ్చిపడింది కార్తి!

* * * * * * *

రాత్రి తొమ్మిది గంటలప్పుడు హోటల్ రూమ్‌కి తిరిగి వచ్చిన చైతన్య ఉస్సురంటూ కూలబడ్డాడు! ఆ ఉదయం హైదరాబాద్ నుండి బయలుదేరినప్పటి నుండి కాఫీలు టీలు తప్ప ఆహారం ఏమీ తీసుకోలేదు అతను! నీరసంగా అనిపిస్తోంది! అయినా పట్టించుకోలేదు అతను!

కార్తి ఎక్కడ వుంది? ఏ పరిస్థితుల్లో చిక్కుకుని వుంది? ఈ అనుమానం ఆందోళనా అతన్ని స్థిరంగా ఒక్క చోట నిలవనీయటం లేదు! అతను



హోటల్ రూమ్‌కి వచ్చిన వెంటనే యస్ పి కి ఫోన్ చేశాడు! ప్రతీ అరగంట కోసారి అలా చేస్తూనే వున్నాడతను!

సారీ చైతన్యా! మా వాళ్ళు ప్రయత్నిస్తూనే వున్నారు అన్నాడతను! చైతన్య ఇక చేసేదేం లేకపోయింది! అతను స్నానానికి వెళ్ళబోతుండగా హఠాత్తుగా గుర్తు వచ్చింది అతనికి ఈ వూళ్ళోనే చైతన్య ఫ్రెండ్ ఒకతను వున్నాడు! అతడి పేరు శర్మ! ఆగర్భ శ్రీమంతుడు! సిటీలో తిరిగే టాక్సీలు రెండు వంతులు అతనివి అతని బావమర్దివీ!సరిగ్గా ఇదే సమయంలో డ్రైవర్లు అతని దగ్గరికి వస్తారు అద్దె చెల్లించ డానికి! బహుశః కార్తీ వాళ్ళ టాక్సీలలో ఏమైనా ఎక్కి వుంటే ఆ వివరాలు ఏమైనా తెలుస్తాయేమో?

ఈ ఆలోచన రావటంతో చైతన్యలో మళ్ళీ ఆశ మొలకెత్తింది! విడిచిన మూస్ మళ్ళీ ధరించి హడావిడిగా హోటల్లో నుండి బయటపడి ఓ టాక్సీని పిలిచి బయలుదేరా డతను! యథాప్రకారం అతన్ని అనుసరించ సాగింది ఉదయం నుండి అతన్ని నీడలా వెన్నంటి వస్తున్న ఆ స్త్రీ! 20 నిముషాల తరువాత ఆ స్నేహితుడు వుంటున్న వీధి దగ్గరికి చేరుకుంది టాక్సీ!

అది కాస్త మారుమూల వున్న సందు కావటంతో అక్కడ కొత్తగా వేస్తున్న రోడ్డు తాలూకూ కంకర గులకరాళ్ళూ అడ్డంగా వుండటంతో టాక్సీ అక్కడ ఆపేస

ముందుకి పోవటం కష్టం సార్ అన్నాడు డ్రైవర్

చైతన్య తలూపి దిగేసి ఇక్కడే వుండు వెంటనే వచ్చేస్తాను! ఒకవేళ నేను తిరిగి రావటం ఆలస్యం అయినా తొందరపడకు! వెయిటింగ్ ఛార్జీ ఇచ్చేస్తాను అన్నాడు!

వినయంగా తలూపాడు డ్రైవర్ అలాగే సార్ అంటూ!

చైతన్య చక చక నడుస్తూ కనిపిస్తున్న సందులోకి వెళ్ళాడు! అక్కడే వుంది అతని స్నేహితుడు శర్మ నివశిస్తున్న ఇల్లు! వ్యాపారాల్లో బాగా ఆర్జించి కోటీశ్వరుడు అన దగ్గ స్థాయికి చేరుకున్న శర్మ తన తండ్రి ద్వారా సంక్రమించిన తాతల నాటి ఇంటిని మాత్రం వదిలి పెట్ట లేదు! ఆ ఇంటిపట్ల మమకారంతో దాన్ని వదల్లేక అక్కడే కాపురం వుంటున్నాడు!

ఆలోచిస్తూ నడుస్తున్న చైతన్య తనని అనుసరిస్తూ వస్తూన్న ఆ స్త్రీ ఆకారాన్ని గమనించ లేదు! చకచక నడుస్తున్న చైతన్య చెవులకి ఎక్కడి నుండో మూలుగు లాంటిది వినబడింది! అతను హఠాత్తుగా ఆగిపొయ్యాడు! మళ్ళీ వినిపించిందా మూలుగు!

ఎక్కడ నుండి అది? అతను చుట్టూ చూశాడు!

అప్పటికే ఆ వీధిలోని కుటుంబాల వారు నిద్రలకుపక్ర మించినట్టు నిర్మానుష్యంగా నిశ్శబ్దంగా వున్నాయి పరిసరాలు! నత్త నడకలో నడుస్తూ తనకి అతి సమీపంలోకి వస్తున్న ఓ జట్కా తప్ప అతనికి అక్కడ ఇంకెవరూ కనిపించ లేదు!

మూలుగు వినిపించడం తన భ్రమ కాదు గదా? చైతన్య తను భ్రమించినట్టుగా సరిపెట్టుకుని ముందుకి అడుగు వెయ్యబొయ్యాడు! మళ్ళీ వినిపించిందా మూలుగు అతనికి! టక్కున ఆగిపొయ్యాడు చైతన్య!

ఎక్కడది? ఈసారి మళ్ళీ వినిపించిన ఆ మూలుగు ఎక్కడి నుండి వస్తోందో అతను గ్రహించాడు!తనని దాటి పోతున్న జట్కాలో నుండి!

అతను అనుమానంగా జట్కావాలా వైపు చూస్తూ ఏయ్ ఏమిటా మూలుగు? ఎవరా బండిలో వున్నది? అని అడిగాడు

వాడైతే సమాదానం ఇవ్వలేదు గాని జట్కాలో నుండి తొంగి చూసిందో తల టక్కున వినిపించింది సమాధానం

ఎవరైతే నీ కెందుకు? నీ దారిన నువ్వు పోవయ్యా అని!

మొరటుగా వుంది ఆ కంఠం! చైతన్య కనుబొమలు అనుమానంతో ముడి పడ్డాయి! అదే సమయంలో ఎవరో నిర్దాక్షిణ్యంగా కంఠం నొక్కి పెడుతూంటే వూపిరి అందక అరిచే శక్తి లేక

కార్తీ సాహసం

పరదా తీసిన శారద!

నాకు పెళ్ళయిన కొత్తలో మా వారి పిన్నమ్మ ఊరయిన నాయుడుపేటకి నేను మావారు వెళ్ళాం రెండు రోజులు తమాషాగా గడిచిపోయాయి నాయుడుపేటకి అయిదు కిలో మీటర్ల దూరంలో నున్న దుత్తలూరులో జాతర జరుగుతోందని మా పిన్నత్తగారు మమ్మల్ని బయల్దేరదీశారు మావారు మాత్రం వేరే పని ఉందని వెళ్లారు నేను, పిన్నత్తగారు వారి అత్తగారు బయల్దేరాం జాతర బాగా జరుగుతోంది జాతర చూడటం అదే మొదటిసారి గనుక నేను ఉత్సాహంగానే చూశాను ఇంకో ప్రక్కగా ఎవరో ఒకావిడ హరికథ చెపుతోంది హరికథ బృందం అంతా స్త్రీలే అవడం నాకు ఆశ్చర్యం కలిగించింది స్త్రీలు బాగా ముందుకు వస్తున్నందుకు ఆశ్చర్యం వేసింది కూడా

మేము కాసేపు అక్కడ ఉండి వెనుదిరిగాం పదడుగులు వేసామో లేదో పెద్దగా గోల వినిపించింది చివ్వున



వెనుదిరిగాను హరికథ చెపుతున్న స్టేజి దగ్గర అడ్డుగా వేసిన పరదా తగులబడుతోంది స్త్రీలు పిల్లలు చెల్లాచెదరయ్యారు హరికథ కాబట్టి మగవాళ్ళు పెద్దగా లేరు ఆడవాళ్ళు కేకలు వేస్తున్నారు నేను ఒక క్షణంలో తేరుకున్నాను గబుక్కున పరుగెట్టి పరదా ఒక్క గుంజు గుంజి లాగేశాను క్రిందవున్న ఇసుకను దోసిళ్ళతో మంటల మీద పోయసాగాను ఈ లోపల మిగతావారుసహకరించారు స్టేజిపై నున్న వారిని సురక్షితంగా ఇవతలికి చేర్చాను మంటలు అదుపులోకి వచ్చాయి

అందరూ నన్ను చుట్టుముట్టి అభినందిస్తూంటే నమస్కరించి మా పిన్నత్త గారిని అనుసరించాను మెచ్చుకోలుగా నా వైపు చూసారు అత్తమ్మ, అమ్మమ్మ!

కోలపల్లి శారదారావ్, నెల్లూరు







దీనంగా మూలిగినట్టుగా వినిపించింది మళ్ళీ ఆ మూలుగు' అంతేకాదు అది ఓ స్త్రీ మూలుగు అని కూడా అనిపించింది అతనికి' అతని అనుమానం బలపడింది' దీనితో ఏదో ఆశ కూడా చిగురించింది అతనిలో'

ఏయ్' జట్కా ఆపండి' లోపల వున్నది ఎవరో చూడాలి నేను' వేగం పుంజుకుంటూన్న జట్కాతో పాటు వెనుతిరిగి వడివడిగా అడుగు లేస్తూ దాని వెనక కమ్మీ పట్టుకుంటూ అన్నాడతను'

అక్కడ వెనక భాగంలో తెరకట్టబడి వుంది

ఎవడ్రా నువ్వు? ఏంటి నీ ఎబర్దస్తీ ఇద్దరు వ్యక్తులు జట్కాలో నుండి క్రిందికి దూకారు'

వారి చేతుల్లో దుడ్డుకర్రలు ఉన్నాయి' చైతన్యలోని అనుమానం అధికమయింది చటుక్కున ఎలర్టు అయిపోయాడతను' హఠాత్తుగా ప్రత్యక్షమైంది అతని చేతిలో రివాల్వర్

ఏం చేస్తార్రా? రండి అడుగు ముందుకి వేశారంటే ఎట్టల్ని కాల్చినట్టు కాల్చి పారేస్తాను కఠినంగా అన్నాడు చైతన్య

ఈసారి ఆ హీరోల మొహాల్లో భయం కనిపించింది అంతే ఒక్కసారిగా చైతన్య వూహించని విధంగా రివ్వున ప్రక్కకి తిరిగి కాళ్ళకి బుద్ధి చెప్పారు ఆ ఇద్దరూ' జట్కా ముందు వైపు నుంచి క్రిందికి దూకి మరో ఇద్దరు వాళ్ళని అనుసరించారని అర్థం చేసుకున్నాడు చైతన్య' వారిని అనుసరించటంలో కాస్త వెనకబడ్డ జట్కావాలాని చేజిక్కించుకున్నాడు చైతన్య' వాడి జుట్టు పట్టి జట్కా దగ్గరికి లాక్కువస్తూ

ఎవడ్రా లోపలున్న స్త్రీ' ఎక్కడికి తీసుకెళుతున్నారామెని గర్జించాడు

నాకు తెలీదు బాబోయ్ బావురుమన్నాడు వాడు'

రివాల్వర్ బట్‌తో వాడి భుజంమీద బాదిచాడు చైతన్య' చెప్పుమన్నాడు వాడు'

నిజం కక్కు లేకపోతే మళ్ళీ ఎత్తాడు రివాల్వర్‌ని

చెబుతాను బాబోయ్ చెబుతాను నన్ను కొట్టద్దు చెబుతాను క్రిందికి జారి అతడి కాళ్ళమీద పడ్డాడు వాడు'

లే వాడి కాలర్ పట్టి లేవదీసి చెప్పు అన్నాడు తను తీవ్రంగా'

ఎవరా వెధవలు? లోపలున్న స్త్రీ ఎవరు?

ఆమె ఎవరో నాకు తెలీదు బాబూ' అళ్ళు మాత్రం లింగప్ప ఆడి బామ్మర్ది నాగులుగాడు' మిగతా ఇద్దరూ ఎవరో నాకు ఎరుకలేదు

మొహంలో ప్రాణ భయం కనిపిస్తుండగా చెప్పాడు'

ఎక్కడ్నుంచి తీసుకొస్తున్నారామెని? ఎక్కడికి తీసుకెళుతున్నారు?

ఈమధ్య కొత్తగా గవర్నమెంటు కట్టించింది చూడండి బాబూ ఇళ్ళు ఆ వేపు, చేతికి దూరంగా చూపిస్తూ పేక్టరీలో పన్జేసే రాంబాబు ఇంట్లో ఈ మధ్యాన్నం కొత్తగా వచ్చి దిగారంట ఇద్దరు గుంటలు' అళ్ళని ఎట్టుకెళ్ళి అప్పగిస్తే రంతూ సాయిబు గుంటకి రెండేలు లెక్కన ఇస్తాడంట' నాకు చేరో వంద ఇస్తామన్నారు' ఆశపడి ఎండి కట్టడానికి ఒప్పుకున్నా' ఇంకో గుంట దొరకలా వణికిపోతూ చెప్పాడు'

సాయిబు? ఎవరా సాయిబు? చైతన్య కంఠం తీవ్రంగా అడిగింది

కంపెనీ నడిపేటి సాయిబు' అల్లరి గుంటలైతే బొంబాయి పంపేస్తాడు' మాట బుద్ధిగా వింటే తన కంపెనీలో ఇక్కడే అట్టిపెట్టుకుంటాడు ?

విషయం పూర్తిగా అర్థమైపోయింది చైతన్యకి' కడుపులో నుండి ఎగిసి వచ్చింది అతనికి ఆవేశం' ఎడా పెడా రివాల్వర్ బట్‌తో జట్కావాలా తలమీద భుజాలమీద బాదిచేశాడు' వికృతంగా అరుస్తూ స్పృహ కోల్పోయాడు వాడు' తరువాత జట్కా వెనకవైపు కట్టివున్న తెరని తొలగించి పెన్ టార్చి వెలుగులో లోపలికి చూసిన చైతన్య జట్కాలో స్పృహలేని స్థితిలో పడివున్న స్త్రీని గుర్తించి తుళ్ళిపడ్డాడు'

రోజ్' హైదరాబాదులోని ఏకైక లేడీ డ్రైవర్ రోజ్' కార్తి వెంట విజయవాడ వచ్చిన రోజ్' జట్కావాలా కంఠం గింగురుమంది అతడి చెవుల్లో

పేక్టరీలో పని చేసే రాంబాబు ఇంట్లో కొత్తగ వచ్చి ఈ మధ్యాన్నం దిగారంట ఇద్దరు గుంటలు' ఓ గుంట మాత్రం దొరికింది

అతడి నుదుట చిరు చెమటలు అలుముకున్నాయి'



కర్నూలులో యిటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ప్రఖ్యాత సినీ దర్శకుడు కళా తపస్వి శ్రీ కె విశ్వనాథ్‌ను కేరళ సాంస్కృతిక సంఘం సభాధ్యక్షులు శ్రీ పి ప్రేమ్‌కుమార్ సన్మానిస్తున్న చిత్రం

కార్తి ఏమయింది? శత్రువుల చేతికి చిక్కిపోయిందా?

ఇక క్షణం ఆలస్యం చెయ్యలేదు చైతన్య' జట్కాలోని రోజ్‌ని రెండు చేతులతో లేవనెత్తి తన భుజంమీద వేసుకుని వెనుతిరిగి టాక్సీ దరికి పరుగెత్తాడు' ఒంటరిగా వెళుతూ తను తిరిగి రావడానికి ఎంతో ఆలస్యం అవుతుందేమోనని చెప్పిన అతను అప్పటికప్పుడు భుజంమీద మరో వ్యక్తితో అదీ స్త్రీతో తిరిగి రావటం చూసిన టాక్సీ డ్రైవర్ ఆశ్చర్యపోయ్యాడు' రోజ్‌ని టాక్సీలోకి చేర్చటంలో తనూ చైతన్యకి సాయం చేశాడు' తను ఎక్కి రోజ్ ప్రక్కన కూర్చుంటూ డ్రైవర్' అర్జంట్‌గా వెనుదిరిగి మనం వచ్చిన హోటల్ దగ్గరికి పోనీ' కమాన్ మూవ్ అన్నాడు'

అతని కంఠంలోని ఖంగారునీ ఆతృతనీ పసిగట్టిన డ్రైవర్ ఇంజన్ స్టార్ట్ చేసి ముందుకి దూకించాడు టాక్సీని' ఈ దృశ్యాన్ని దూరం నుండి చూస్తున్న చైతన్యని అనుసరిస్తూ వస్తున్న స్త్రీ కనుబొమలు అనుమానంతో ముడిపడ్డాయి' వెంటనే ఎయలుదేరింది యధాప్రకారం చైతన్యని అనుసరిస్తూ ఆమె కారు'

రోజ్‌కి ప్రమాదం ఏమీ లేదని కేవలం భయంతోనో లేక ఆ వెధవల మొఖటు దెబ్బలతోనో స్పృహ మాత్రం తప్పిందని అర్థం చేసుకున్న చైతన్య ఆమెని సరాసరి తను వుంటున్న హోటల్‌కే తీసుకెళ్ళదలిచాడు'

ఎడారిలో దప్పికతో డస్సిపోయి ఎండమావులవెంట పరుగెడుతున్న బాటసారికి హఠాత్తుగా కళ్ళ ఎదుట ఒయాసిస్సు ప్రత్యక్షమైనట్టు అనిపించింది రోజ్ అలా కనిపించటం'

కానీ చైతన్యకి తెలీదు ఒకేఒక్క నిముషం తేడాతో తను కార్తిని మిస్ అయిన విషయం' చైతన్య రోజ్‌లు వున్న టాక్సీ దాన్ని అనుసరిస్తూ వచ్చిన స్త్రీ తాలూకూ కారు ఆ వీదిని దాటిన వెంటనే ఆ వీదిలో అడుగు పెట్టింది కార్తి'

ఇదేమీ తెలీని చైతన్య ఎంత తొందరగా హోటల్ రూమ్‌కి చేరుకుని రోజ్‌కి స్పృహ తెప్పించి కార్తిని గురించి తెలుసుకుందామా అన్న ఆతృతతో వున్నాడతను' అతను అంత తొందరే పడకుండా వుండివుంటే పెనంమీది నుండి పొయ్యిలో పడ్డట్టుగా పిశాచుల చేతుల్లో నుండి తప్పించుకుని నరమాంస భక్షకులైన రాక్షసుల చేతుల్లో పడ్డట్టు మరో భయంకరమైన ప్రమాదం తన కోసం కాచుకుని వున్న దిశగా ప్రయాణం ప్రారంభించి వుండేది కాదు కార్తి' ఈ విషయాన్ని చైతన్య తెలుసుకునేసరికి ఆలస్యమైపోయింది'

కార్తి సరాసరి వెళ్ళి సాలె గూట్లో చిక్కుకుపోయింది'

(ఇంకా ఉంది)


ఇప్పుడు సెరిలాక్®
కాయగూరల మంచితనంతో బాటు
Nestlé
Cerelac
instant milk cereal
Wheat-Vegetable
Already contains milk just add to water
మీ పాపాయికి సెరిలాక్ లాభాన్ని
అందించడానికి మరొక మార్గం
Nestlé Cerelac instant milk cereal Wheat Apple
Nestlé Cerelac instant milk cereal Wheat
Nestlé Cerelac instant milk cereal



'ద్రౌపది' పాత్రను చేజార్చుకున్న జూహీ

తెలుగు చలన చిత్ర సీమకు పరిచయం అయింది ఓ అందాల బామ ఆమె ఎవరో కాదు తన కన్నుల్లోనే అందమంతా దాచుకొని ఎదుటి వారిని చూపులో క్లైపెక్కించి గాలం వేస యిట్టే ఆకట్టుకునే అపరంజి బొమ్మ జూహిచావ్లానే

మిస్ యిండియా

మోడలింగ్ గర్ల్‌గా ప్రఖ్యాతి గాంచి అందాల పోటీలో న్యాయ నిర్ణేతలను సైతం తన అందంతో బురిడీ కొట్టించి మిస్ ఇండియా గా ఎన్నికైన జూహి సల్తనత్ చిత్రం ద్వారా హిందీ తెరకు పరిచయమైంది ఆ చిత్రం అంతగా విజయవంతం కాకపోవటంతో నిరుత్సాహానికి గురై నిర్మాతల యిండ్ల చుట్టూ తిరిగి తిరిగి వేసారిపోయి శరీరం కందిపోయిన ఈ సుందరాంగి ఖయామత్ సే ఖయామత్ తక్ చిత్రంలో ఛాన్సు కొట్టేస ఆ చిత్రం సూపర్ హిట్ కావటంతో బిజీ అయిపోయింది

తెలుగులో

ప్రస్తుతం 20 చిత్రాలలో నటిస్తూ బిజీ స్టార్‌ల కోవలోకి చేరిపోయిన జూహి తెలుగులో కలియుగ కర్ణుడు ద్వారా చిత్ర రంగంలో ప్రవేశించి యిటీవల విడుదలైన విక్కీ దాదా లో నాగార్జున సరసన నటించి ప్రేక్షకులను తన అందంతో మైమరపించింది

కథాకళి నృత్యంతో ఆరంభమైన ఆమె బాల్యం నటిగా నిలదొక్కుకునే స్థితికి తీసుకు వచ్చింది 89 ఆఖరు వరకు బిజీ స్టార్‌నంటున్న జూహి టి వి ప్రేక్షకులను అలరించలేకపోయానని బాధ పడుతోంది దానికి కారణం దేశ వ్యాప్తంగా ప్రసారం అవుతున్న బి ఆర్ ఛోప్డా మహాబారత్ లో ద్రౌపది పాత్రను పోషించే మహదావకాశాన్ని కోల్పోవటమేనట చేతులు కాలాక ఆకులు పట్టుకున్న రీతిగా యిప్పుడు బాదపడి చేసేదేముంది అని సరిపెట్టుకుంటున్న జూహిని అడిగిన కొన్ని చిలిపి ప్రశ్నలకు ఆమె కొంటి సమాదానాలు యిలా వున్నాయి

★ ప్రశ్న మీ బాల్యం గురించి చెప్తారా?

జూహి జవాబు స జె ఎం లోని ఫోర్టు కాన్వెంట్‌లో చదివాను కళాశాలలో కామర్సు సబ్జెక్టు తీసుకున్నాను

★ ప్ర అప్పుడు యితర కోరికలేమైనా వుండేవా?

జూ జ ఎం బి ఎ చదవాలని వుండేది కాని మా మమ్మీ నన్నొక డ్యాన్సర్‌ని చెయ్యాలని కథాకళి నేర్పించింది కాని అదే యిప్పుడు నాకు తోడ్పడుతోంది

★ ప్ర తీరిక సమయంలో ఏం చేసే వారు?

జూ జ మోడలింగ్‌కు వెళ్లే దాన్ని

★ ప్ర అదెప్పట్నించి ప్రారంబించారు?

జూ జ 84 నుంచి (మిస్ ఇండియా గా ఎన్నికయ్యే ముందే)

★ ప్ర సల్తనత్ చిత్రంలో నటించే ముందు గత అనుబవం ఎమైనా వుందా?

జూ జ లేదు నాకు శిక్షణ అవసరమని ఆ చిత్ర నిర్మాతలు అనుకోలేదుట

★ ప్ర ఖయామత్ సే ఖయామత్ తక్ లో గుర్తింపు రావటంపై మీరే మనుకుంటున్నారు?

జూ జ ఆ చిత్రంలో నాది చిన్న పాత్రే అయినా చాలా ఆనందంగా ఫీలవుతున్నాను

★ ప్ర ఆ చిత్రంలో అమీర్ ఖాన్‌కు ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చారనుకుంటున్నారా?



"తాతయ్య పెళ్ళి - మనవడి శోభనం"లో సుధాకర్, కల్పన

రాంప్రసాద్ ఆర్ట్స్ చిత్రంలో అపురూప తారా సందోహం

"టి. వి. మహా భారత్‌లో రాధగా నటించే పారిజాతను పరిచయం చేస్తున్నాం" అన్నారు రాంప్రసాద్ ఆర్ట్స్ ఎన్. రామలింగేశ్వరరావు. ఈయన తాజా చిత్రంలో ఎ. ఎన్. ఆర్., వాణిశ్రీ, 'ఊర్వశి' శారద, సుమన్, పారిజాత, గొల్లపూడి మారుతీరావు, గిరిబాబు, కోట శ్రీనివాసరావు, బ్రహ్మానందం వగైరా తారాగణం. సాయినాథ్-మధు సంభాషణలు, వేటూరి గీతాలు, రాజ్-కోటి సంగీతం, శరత్ ఛాయ, సాహుల్ సాహసాలు, శివ సుబ్రహ్మణ్యం నృత్యాలు, ఎన్. ఎ. ప్రసాద్ ప్రొడక్షన్, టి. బులి సుబ్బారావు నిర్వహణతో నందిగం దేవీ వరప్రసాద్ సమర్పణ. "జూన్ మూడవ వారం నుంచి మద్రాసు, కాశ్మీర్, హైదరాబాద్‌లలో షూటింగ్" అన్నారు డైరెక్టర్ కోడి రామకృష్ణ.

'యమపాశం"లో అనిల సాక్ష్యం

కోర్టు... అనిల (దీపిక) బోనులో నిలుచో నుంది. లాయర్ సర్వేశ్వరరావు (శరత్‌బాబు) బోను దగ్గరగా వచ్చాడు. "అనిలగారూ! మన సంప్రదాయం ప్రకారం భర్త పోయిన స్త్రీ పసుపు కుంకాలతో ఉండకూడదు. మీరింకా పసుపు కుంకాలు ఎందుకు తీసేయలేదు!" అడిగాడు.

"మా వారు బ్రతికే ఉన్నారు కాబట్టి" అంది అనిల.

"వివరంగా చెప్పండి."

"ఆ రోజు-అదే పసుపు కుంకాలు తీసే రోజు ఆయన వచ్చారు. కిటికీ దగ్గర నిలబడ్డారు. ఆయన్ని నేను చూశాను."

సర్వేశ్వరరావు జడ్జి వంక తిరిగి, "ప్లీజ్! నోట్ దిస్ పాయింట్ యువరానర్!" అన్నాడు.

"ఎస్, ప్రొసీడ్" అన్నారు జడ్జి.

"అనిలగారూ! మీరు డాక్టర్ సురేంద్రను చూశానన్నారు. అప్పుడు మీ ఇంట్లో ఎవరెవరున్నారు?"

"యాదమ్మ, కామేశం... ఇంకా ఏడెనిమిది మంది ఆడవాళ్ళున్నారు.

"వాళ్ళంతా డాక్టర్ సురేంద్రను చూశారా?"

"లేదు"

"మరి, వాళ్ళెవరికీ కనిపించని డాక్టర్ సురేంద్ర మీకు మాత్రం ఎలా కన్పించారు?"

"నేను పిలవగానే ఆయన పారిపోయారు" అంది అనిల దగ్గుత్తికతో.


"రాజాని రక్షించడం కోసం మీరు అబద్ధం చెప్తున్నారని నేనంటాను" అన్నాడు సర్వేశ్వరరావు.

"నో! ఆయన్ని నేను కళ్ళారా చూశాను" అంది అనిల హెచ్చు స్థాయిలో.

"దట్సాల్ యువరానర్" అంటూ సర్వేశ్వరరావు వెళ్ళి తన సీటులో కూర్చున్నాడు.

రవిరాజా పినిశెట్టి దర్శకత్వం వహించిన యువశక్తి క్రియేషన్స్ "యమపాశం" చిత్రానికి బత్తిని సత్యనారాయణరావు నిర్మాత.

యువతి కవితా!



జైలుఘోష

ఆనాడు
శ్రీకృష్ణ జన్మస్థానంగా ఉప్పొంగిపోయాను
1947 వరకు
త్యాగధనులకూ దేశభక్తులకూ
చంద్రశాలగా జేజేలందుకున్నాను
ఈనాడు
కీచక సహోదరులూ అగస్త్యభ్రాతలూ
ద్వేష భక్తులూ ఆషాఢభూతులూ
నన్ను చేరుతున్నారనే బాధకంటే
అసలైన రెండు నాల్కల నాయకులూ
స్వార్థం జీవిత గమ్యంగా మలచుకొన్న
యంబ్రహ్మలూ
నన్ను చేరవల్సింది పోయి
అందలం ఎక్కుతున్నారన్న బాధను
భరించలేకపోతున్నాను

ద్వా నా శాస్త్రి

(ది పెనుగొండ యూత్ చాంబర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వారు నిర్వహించిన అఖిలభారత కవితల పోటీలో ప్రథమ బహుమతి పొందిన కవిత)

సద్గతి

కుత్తుక
వుత్తరించే
విపత్తు వస్తే
ఏ నగోనట్రో
తాకట్టు పెట్టొచ్చు
ఎవరైనా
ఆలోచనలే
ఏకంగా
కుదువపెట్టేస
రాజకీయ దురంధరుల
చేతుల్లో పావులైతే
ఇక ఏదీ మనదేశానికి సద్గతి?

కొడిమెల శ్రీరామమూర్తి

అభిలాష

గర్జించే కలాలు
గాండ్రించే గళాలు
తెంచాలి
దాస్య శృంఖలాలు
తుంచాలి
పాప పంకిలాలు
పెంచాలి
సమతా వాదాన్ని!
పంచాలి
సంఘటిత నాదాన్ని!

– పోరంకి హేమప్రభాకర్

ఓ వనితా !



వనితా ఓ వనితా!
పెరిగే సృష్టిని లాలించే మాతా
మమతాను రాగాల కవితా
ఎందరో యువకుల ఊహల వసంతా
ప్రకృతికే నీవు ఒక పులకింతా
భావుకుల కవితలకు నీవే ప్రాణప్రదాతా
రసజ్ఞుల కనులకు నీవే పలకరింతా
మురిసి పోయాను నీ సుగుణాలను చూసి
నీరసించి పోయాను నీ దైన్యత్వాన్ని చూసి
ఎక్కడో ఉంది లోపం
ఎవ్వరు పెట్టారు నీకీ శాపం
ఓ ప్రకృతి పులకింతా
ఎన్ని యుగాలైన మారలేదు నీ గీతా!

–నాగమల్లి

మధురస్మృతి

మనసు మావిచివురు
మమత మల్లితావి!
మందహాసం మనోజ్ఞం
మాట మనోరంజితం!
మరపురానిది నీ చెలిమి
మదిమెచ్చిన మధుర స్మృతి!
మనమంతా నీవై నిండిన వేళ
మధువు లొలుకుతోంది కలం!
రాగాలాపనతో ఎన్నెన్నో రాగాలు
శ్రోతల మన్ననలకు పాత్రమై
చిరకాలం నిలిచిపోయేవి కొన్నే!
నిరంతర ఈ జీవన గమనంలో
ఎన్నెన్నో పరిచయాలు
మరెన్నో బంధాలు అనుబంధాలు
కాని హృదయాన్ని తాకి వుండేవి కొన్నే!
అంతరంగ మథనంలో అలసిసొలసిన
నా హృది తలుపులు తెరిచాను
రావోయి ప్రియ నేస్తం!
ఇట నీదేనోయి ప్రత్యేక స్థానం!

అన్నంరాజు వి జి యస్ మూర్తి

నిస్స్వార్థం

నిస్స్వార్థం
అనే గమ్యం
చేరాలనుకొని
పయనించా
కానీ
ఎటు వెళ్ళినా
నాకెదురైంది
నీ స్వార్థం
అను గమ్యమే

పెండేకంటి ఆంజనేయులు

ధ్వని

ఈ ప్రకృతి పడుచుకి ప్రతి ఏటా
వస్తుంది వసంతం– మరి నాకులేదు
అసలా భావమే ఎందుకో నాకు రాలేదు
పోగమంచులాటి యవ్వనం
మిఠాయి వుండలా గుప్పెట్లో
వుంచుకోగల ననుకున్నాను అప్పట్లో
కాని– యివ్వాళ?
ఈ వృద్ధాప్యపు తోలు దుప్పట్లో
యవ్వనం ఒక కవ్వంలా తిరిగే
ఫేను కింద పెట్టిన పేలప్పిండి అని
ఎక్కడో నా గుండె గూట్లో వేదాంత ధ్వని!

– నర్సాపేట ఒత్సల

సీరియల్

మైథిలి

కుందుర్తి ఇందిరా దేవి



అమ్మా మున్నీ!

నిన్ను క్షమించమని అడిగే ధైర్యం కూడా లేని తప్పు జరిగిపోయింది నావల్ల. ఆ తప్పుని యిప్పుడు నాకు చేతనయినట్టుగా సవరించడానికే ప్రయత్నిస్తున్నాను

మీ నాన్న ఎలాటి వ్యక్తో నీకు కొద్దో గొప్పో తెలుసు అయినా ఆయనతో అనుక్షణం నేను రాజీ పడుతూనే వచ్చాను నువ్వు పుట్టిన తర్వాత నీ బారసాల రోజు ఆయన రెండో పెళ్ళి చేసుకుని హనిమూన్ వెళ్ళారు నిజానికి నీ బారసాలరోజు పేరు పెట్టింది బియ్యంలో వ్రాసింది నేనేనంటే ఎంత అపహాస్యంగా ఉందో చూడు

ఒకప్పుడు నీ కోసమే బ్రతికానమ్మా ఈరోజు నీ కోసమే ఈ లోకం నుండి నిష్క్రమించాలనుకుంటున్నాను నా నిష్క్రమణే నీ జీవితానికి రాచబాట అవుతుందనే నమ్మకం

తండ్రిని వదిలేసిన తల్లి ఉంటే ఆడపిల్లకు పెళ్ళి కాదు తల్లిని వదిలేసిన తండ్రి ఉంటే నిక్షేపంగా అవుతుంది అంతకన్నా తల్లిదండ్రులు లేని పిల్ల అయితే ఎవరు బాధ్యత తీసుకున్నా సమస్య కాదు

మురళీ మామయ్య ఉన్నాడు అంతకన్నా అండగా రజనీ అంకుల్ ఉన్నారు మీ అంకుల్ ఒకప్పటి నా నేస్తం జీవితంలో విధి వైపరీత్యం వల్ల అన్నీ ఉండి మంచి ఉద్యోగం ఉండీ దుర్భర జీవితం గడిపారు

ఆ సమయంలో మే మిద్దరం ఒకరికి ఒకరం అయ్యాము నా అంధకారబంధుర పరేత నిలయంలో నాకు తోడు నిలిచారు ధైర్యాన్ని కలుగజేసారు నిజానికి మీ అంకుల్ ఎంత ఉన్నత భావాలు గల వ్యక్తో తెలుసా తల్లీ!

(గత సంచిక తరువాయి)

ఆయన్ని ఎప్పటికీ దూరం చేసుకోకమ్మా కొంతమంది మాటలు చెప్తారు కొంతమంది కుహనా ఆదర్శాలు వల్లె వేస్తారు వారిలో ఆర్భాటమే తప్ప ఆచరణ ఉండదు అందులో నీ జన్మనిచ్చిన తండ్రి కూడా ఒకరు

కానీ మీ రజనీ అంకుల్ మాటలే కాదు చేతల్లో కూడా తన అభ్యుదయాలకు రూపం ఇస్తారు

నా చిన్ని ఆనందమయ ప్రపంచంలో అనుభూతులేమైనా ఉంటే మీ అంకుల్ పెట్టిన భిక్షే అతని చెలిమి పంచిన నీ రెండలో నేనెంతగా సేద దీరానో ఎలా చెప్పనమ్మా!

స్వాతి వానకు సముద్రాలే నిండుతాయి రజనీ అంకుల్ ప్రేమాభిమానాలలో మన జీవితాలు కూడా ఇంతవరకూ ఆనందార్ణవాలే అయినయి

చిట్టి తల్లీ! అభం శుభం తెలియని నువ్వు నా మూలంగా బలి కావటం నేను చూడగలనా!

మీ అంకుల్ని ఎప్పుడూ దూరం చేసుకోకు తల్లీ! నేనుపోతే నీకు అంకుల్ ఉన్నారు నీ బాధ్యత తీసుకుంటారు ఆ ధైర్యంతో టే వెళ్ళిపోతున్నానమ్మా!

కానీ ఒక్కమాట మున్నీ!

తల్లిలోని బలహీనతలు క్షమించటంలో నువ్వు తృప్తి పడచ్చు అది నేను భరించలేను

కానీ నువ్వు లేళ్ళ మధ్య సెలయేళ్ళ మధ్య అన్నావు చూడు

నేను రామాయణంలోని సీతను కాదు !

సుమతిని కాదు సావిత్రిని కాదు చలం రాజేశ్వరిని కాదు

మైథిలిని! మామూలు స్త్రీని ఒక జూదగాడికి కూతురిగా పుట్టి మరొక జూదగాడికి కోడలినై సమస్త దుర్గుణాలు ఉన్న వ్యక్తికి భార్యనయ్యాను

సీత ఎంతో ఆత్మాభిమానం గల స్త్రీ! కాబట్టే అగ్ని ప్రవేశంచేసి తన పాతివ్రత్యాన్ని చాటిన ఆ ఇల్లాలే చివరికి భూదేవి ఒడిలో తలదాచుకుంది

కానీ నేను పురాణంలోని స్త్రీని కాదే భూదేవీ బ్రద్దలైపో నన్ను నీలో దాచేసుకో అనటానికి

అదేనమ్మా మున్నీ! అన్నీ సవ్యంగా ఉన్నప్పుడు ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్పి చిన్న మెత్తు కష్టమొచ్చినప్పుడు పురాణాలు గురించి ఘోష పెట్టకు

ఇక వ్రాయటానికి ఏమీ లేదు ఏ లోకంలో ఉన్నా నిన్ను నేను చూస్తూనే ఉంటాను

సకల ఆశీస్సులతో
మమ్మి

ఏదో అనుమానంతోచి వెనక్కి తిరిగింది బెడ్మీదికి ఒరిగి చూస్తున్నాడు రజని!

బోర్లా పడుకుని వ్రాస్తున్న మైథిలి పాలిపోయిన ముఖంతో లేవబోయింది కానీ అతను ఆపేశాడు

అతను మొత్తం చదివినట్టు అతని ముఖమే చెప్తోంది

అంకుల్! కాఫీ త్రాగుతారా మున్నీ వచ్చింది

ఆ ఇద్దర్నీ చూసి ఏదో జరిగినట్టు చప్పున దగ్గర కొచ్చింది

రెపరెప ఎగురుతున్న పేపర్లు పక్కనే చిన్న సీసా ?

రజని మౌనంగా అలాగే చూస్తున్నాడు కానీ చాలా తీక్షణంగా ఆర్తిగా అనునయంగా

మైథిలి చప్పున అతని మెడ చుట్టూ చేయి వేసి హత్తుకు పోయింది అతని చేతులు ఆమెను చుట్టేసినయి

మున్నీ అప్పటికే ఆ పేపర్లు తీసుకుని వెళ్ళిపోయింది

మైథిలి తల అసహనంగా కదులుతోంది అతని గుండెలమీద అతని చేతులు ఆమె వీపుని జుట్టుని ఆప్యాయంగా నిమురుతున్నాయి

శుభవార్త చెబుదామని వస్తే నువ్వీ పని చేస్తున్నావు

డగ్గుత్తికతో అడిగాడు ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నావు?

అతనికి తెలీదు ఆ నిర్ణయం తీసుకోడానికి ఎన్ని రాత్రులు నిద్ర లేకుండా గడిపిందో

ఏం చెయ్యను ఏం చెయ్యగలను

త్వరలో మీ రుక్మిణమ్మగారు కెనడా నుండి వచ్చేస్తున్నా రన్నావుగా నువ్వు ఈ ఇల్లు ఖాళీ చెయ్యాలిగా అందుకే మన కోసం ఇల్లు రెడీ చేశాను

రజనీ మైథిలి నమ్మలేనట్టు చూసింది

అవును రేపు అమ్మ తీర్థ యాత్రలనుండి తిరిగి వస్తుంది ఎల్లుండి మనం వెళ్ళిపోతున్నాం పిల్లలు కూడా రేపు వచ్చేస్తారు

జరిగిన కథ –14 స్త్రీలోలుడైన మోహన్ను పెళ్ళాడుతుంది మైథిలి లంచాలకు అలవాటు పడి ఉద్యోగం పోగొట్టుకొని బిజినెస్లోకి దిగుతాడు మోహన్ వెధవను పెళ్ళి చేసుకున్నాడన్న విషయం తెలిసి మానసిక వ్యథకు గురైన మైథిలి కూతురు మున్నీని తీసుకొని హైదరాబాద్ వెళ్ళి అక్కడ ఉద్యోగంలో చేరుతుంది చాలా ఏళ్ళ తర్వాత కలిసిన రజనీకాంత్ శారీరకంగా కూడా మైథిలికి దగ్గరవుతాడు ఉద్యోగం మానేసి తనతో వుంటే కూతురి పెళ్ళి బాధ్యతను తాను నెత్తిన వేసుకుంటానంటాడు మోహన్ అందుకు మైథిలి అంగీకరిస్తుంది

మైథిలికి అతను చెప్పేదేమీ బొత్తిగా అర్థం కావటం లేదు

ఎల్లుండిలా వస్తారు

సారది తీసుకొస్తాడు

అతనెవరు

చెప్పను సస్పెన్స్ నవ్వాడతను

మైథిలి కళ్ళలో ఏదో అనుమానం

అతను ఆమె తలను గుండెలకు వాలు కుంటూ అన్నాడు

సారది అని మా కెక్కడో దూరపు చుట్టరికం అతని చదువుకి నేనే సాయం చేశాను అతని కెవ్వరూ లేరు అదే లోటు బాంకులో ఉద్యోగం చేస్తున్నాడు కరీంనగర్‌లో

రజనీ మైథిలి చప్పున తలెత్తింది

పెద్ద ఉద్యోగస్తుడు కాకపోయినా మంచి ఉద్యోగమే మధూ మనమున్నీ కూడా చూసింది

రజనీ ఆమెకి మాట రావటం లేదు ఆనందంతో పగిలి పోతానంటోంది మనసు

పిచ్చి మధూ నేనున్నానని చెప్పాను కదా ఎందు కింత బేలవైనావు అతను అభిమానంగా అంటున్నాడు

ఆ గది స్వగతాంతో వాగ్దానాలతో నిండిపోతోంది అతను చేయి చాచి ఆ సీసాను కిటికిలో నుండి బైటకి విసిరాడు

* * * * * *

మున్నీకి ఆ రాత్రి అసలు నిద్ర పట్టలేదు పిచ్చి మమ్మీ ఎంత తప్పుగా అర్థం చేసుకుంది

మాట తూలినందుకు తను గిల్టీగా ఫీలయి తప్పుకుని తిరిగింది మోహన్‌లాంటి వ్యక్తికి కూతురుగా పుట్టినందుకు సిగ్గు పడింది అంకుల్‌లాంటి వ్యక్తిని అవమానించినందుకు సిగ్గు పడింది అదే ఆ దిగులుకు కారణం'

అర రాత్రి నిశ్శబ్దం బైట కురిసే వెన్నెల పరిమళాలను మోసుకొచ్చే గాలి బాగుంది చాలా బాగుంది

మున్నీ లేచి ఇల్లంతా తిరిగింది అప్రయత్నంగా దృష్టి తల్లి బెడ్‌రూమ్‌మీద పడింది

పల్చని వెలుగులో ఆ గది తలుపులు బాగా తెరిచి ఉండటం కనిపించింది

అడుగులో అడుగు వేసుకుంటూ గుమ్మంలోకి వెళ్ళింది

రజని గుండెలమీద తల వాల్చుకుని ప్రక్కకు తిరిగి ఆదమరిచి నిద్రపోతోంది మైథిలి

రజని చెయ్యి ఆమె వీపుమీద ఉంది

బెడ్‌మీద అడ్డంగా పడుకుని ఉన్నాడతను కుడి చేతి చూపుడు వ్రేలు పెదవిమీద రాచుకుంటూ కిటికీలో నుండి బైటకి చూస్తున్నాడు చంద్రుని వెలుగు కిరణం ఒకటి అతని ముఖంమీద పడుతోంది దీర్ఘాలోచనలో ఉన్నాడులా ఉంది

మున్నీ నిశ్శబ్దంగా తిరిగి వెళ్ళిపోయింది

మైథిలికి మెలుకువ వచ్చింది పల్చని వెలుగు పరుచుకుంటోంది బైట



ఆంధ్ర సచిత్ర వారపత్రిక



కార్టూనిస్టులకో పిలుపు!

వారానికో బహుమతి రు. 50 లు

★ సరసవినోదభరితమైన 'కార్టూన్' వారానికొక్కటి చొప్పున ఎంపిక చేసి- దానికి రు 50 లు పారితోషికం యివ్వ సంకల్పించాము

★ దీనికి ఎవ్వరూ రెండు కార్టూన్ల కన్నా ఎక్కువ పంపకూడదు

పోటీలో - రూ 50 లు బహుమతి పొందక పోయినా మామూలుగా ప్రచురణ పొంది- సాధారణ పారితోషికం అందుకునే అవకాశం యీ కార్టూన్లలో ఎన్నికైన వాటికుంటుంది!

తిరస్కరింపబడ్డ కార్టూన్లను త్రిప్పి పంపాలని కోరేవారు సొంత చిరునామా గల తగినన్ని స్టాంపులతికించిన కవరు పంపడం మరిచిపోకూడదు

దీని మీద 'ఉత్తరప్రత్యుత్తరాలు' తర్జనభర్జనలు లేవు-

మా కార్యాలయానికి నేరుగా వచ్చి యిచ్చేవారు కూడా సెల్ఫ్ అడ్రస్డ్ స్టాంప్డ్ కవర్" పెట్టి తీరాలి

– ఇదో పెద్ద పోటీ కాదు మంచి కార్టూన్లు పంపటానికో దోహదం మాత్రమే!

★ సంపాదకునిదే తుది నిర్ణయం

చాలా రోజులుగా విచారంతో క్రుంగిపోయిన మనసు ఇప్పుడు చాలా తేలిగ్గా ఉంది

రాత్రంతా హాయిగా నిద్రపోయి మెంటల్‌గా రిఫ్రెష్ అయిన తనువు దూదిఏంజలా తేలిపోతున్నట్టుగా ఉంది

నిద్రపోతున్న రజని ముఖం అమాయకంగా ఉంది చిత్రమేమిటంటే నుదుటిమీద ఎప్పుడు లీలగా కదిలే విషాదం యిప్పుడు లేదు

మైథిలి వంగి అతని నుదుటిని సున్నితంగా తాకింది అతను నిద్రలోనే ప్రక్కకు తిరిగాడు

లేచి కిటికీ దగ్గర కొచ్చింది వేసవి చివరి రోజులు చెట్లు కొత్త చిగుళ్ళు వేస్తున్నాయి

శిశిరంలో ఆకులు రాల్చేసి నగ్నంగా తన శుఖలను పైకెత్తిన వృక్షం యిప్పుడు క్రొత్త చిగుళ్ళతో పూర్వపు వైభవం పుంజుకుంది

మైథిలి ముగ్ధురాలిలా అలాగే నిలబడింది చాలాకాలం తర్వాత ఆ విజాతము విభ్రాజితమై విమలమై విరియ బారినట్టు తోచింది

* * * *

సిగ్గు పడుతున్న మైథిలిని శారదాంబే చొరవచేసి దగ్గరకు తీసుకుంది ఆవిడ గుండెల్లో తలదాచుకుని నిశ్చింతగా ఉండిపోయింది

రజనీ నీ గురించి చెప్పాడేమ్మా! ప్రాణం కొట్టుకు పోయింది

మైథిలి తలెత్తలేకపోయింది నాకు బుర్ర పని చెయ్యలేదే మైథిలీ వాడు తర్వాత్తర్వాత నీ కోసం ఆరాటపడుతుంటే అయ్యో అనుకున్నాను చేతులు కాలాక చేసేదేముంది

ఇప్పటికైనా మీ ఇద్దరూ కాస్త క్షేమంగా బ్రతికితే నా కంతే చాలు వాడు మాత్రం ఏం సుఖపడ్డాడని అని ఆవిడ చొరవగా మాట్లాడుతుంటే మైథిలి బెరుకు తీరిపోయింది

మున్నీ మాత్రం భలే ఎల్లే అమ్మా రత్నంలాంటి కూతుర్ని కన్నావు సారథిని చూశావా భలే పిల్లాడు మన మున్నీ ఎంత వాగుడుకాయో అంతనంత మితభాషి శారదాంబ సంతోషంగా కబుర్లు చెపుతోంది

సాయంత్రం అందరూ ఇల్లు చూడ్డానికి వెళ్ళారు ఇంటిచుట్టూ ఖాళీ స్థలముంది మొక్కలు బాగున్నాయి గోడ వారగా సపోటా జామ చెట్లున్నాయి

బుజ్జాయి ప్రకాష్ బాటిల్లా పరిగెత్తారు అక్కడికి మున్నీ చెట్టెక్కి సపోటాలు కోస్తుంటే సారథి వచ్చాడు

మున్నీ సిగ్గు పడి చెట్టు దిగేసింది

నీ ఇష్టం సారథీ! మా అమ్మాయి కోతి పనులు చాలా చేస్తుంది అందులో ఉడతలా చెట్లు పాకటం ఒకటి రజని నవ్వుతూ అన్నాడు

సారథి నవ్వాడు మైథిలికి సారథి బాగా నచ్చాడు

మీరింత చిన్నగా ఉంటారనుకోలేదు అన్నాడు మైథిలిని చూ_

మైథిలి సిగ్గు పడింది

నాకన్నా మమ్మీనే బావుంటుందనే అంటారు మా ఫ్రెండ్సంతా మున్నీ నవ్వుతూ అంది

కొంపదీసి ముసలి మొగుడు పడుచు పెళ్ళాం అనుకునేవు నాకు నీ కాబోయే అత్తగారికి మూడేళ్ళే తేడా రజనీ మాటలకు అందరూ నవ్వారు

ఎల్లలూ ఒక్కసారి మొక్కలన్నీ చూడండి అమ్మా నువ్వు కూడా మీ క్కావలసినవి లేకపోతే తెప్పించి వేద్దాము అన్నాడు

కరివేపాకు చెట్టు లేదు గౌరమ్మ వెంటనే కనిపెట్టింది

అది దొడ్డి వైపు ఉంది వెళ్ళి చూడు

డాడీ నైట్ క్వీన్ అన్నాడు ప్రకాష్

ముందు చూడమన్నానా రజని గట్టిగా అన్నాడు సారథీ నువ్వు ఈ ఇంటి అల్లుడివి నీ క్కూడా ఏమైనా మొక్క కావాలేమో చూడు నువ్వు- మున్నీ సెలెక్ట్ చేసుకోండేం

నువ్వు రావోయ్ ఇల్లు చూద్దువు మైథిలిని పిలిచాడు

డాడీ మమ్మీకి ప్లాంట్స్ అక్కర్లేదా బుజ్జాయి అడిగాడు

ఏం అక్కర్లేదు నేను చాలు

రజని మాటలకు పెద్దవాళ్ళు నవ్వుకుంటూ వెళ్ళారు

మైథిలి కింకా ఇది నిజమంటే నమ్మశక్యం కావట్లేదు డ్రాయింగ్ రూమ్ చిన్నది డైనింగ్ రూమ్ చాలా పెద్దది ఆ గదిలో నుండి అన్ని వైపులకు దార్లున్నాయి ఎడం వైపు రెండు బెడ్ రూమ్స్ కుడి వైపు ఒకటే బెడ్ రూమ్ కిచెన్ ఉన్నాయి కిచెన్ ప్రక్కనే పూజ గది కూడా ఉంది

డైనింగ్ రూమ్ నుండి వెనక్కి వెడితే చిన్న వరండా ఉంది ఇక అవతలంతా చెట్లున్నాయి ఎత్తుగా

పెరిగిన అరటిచెట్లు కనిపిస్తున్నాయి

ఇదుగో ఈ కుడి వైపు బెడ్ రూమ్ మనది కోడళ్ళు అల్లుడు వచ్చారంటే మనకి డ్రాయింగ్ రూమే గతి అమ్మతోటి గౌరమ్మతోటి ఆ నాలుగు రోజులు కృష్ణా రామా అనుకుంటూ కాలక్షేపం చెయ్యటమే రజని కొంటెగా అన్నాడు

కణతలు నెరిసినా అతనిలో కొంటెతనం తగ్గలేదు

మైథిలి మనసు ఆనందంతో మూగ పోయినట్టుంది

అతను డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చుంటూ నా గృహంఖాళీ చేశాను చేతనయినట్టు నేను మున్నీ సర్దాము నీకు నచ్చిందా అన్నాడు

టేబిల్ ఆనుకుని నిలబడి సంభ్రమంగా చూస్తున్న మైథిలి తల ఊపింది

తనకంటూ తన కో ఇల్లు తనకంటూ ఒకస్థానం

ఆ ఊహే ఎంతో గొప్పగా ఉంది కెనడా నుండి రుక్మిణి ఎన్ని వసే ఎంత సంతోషిస్తుందో రమ్య చాలా మెచ్చుకుంటోంది

అతను చేయి చాచి ఆమెని దగరకు తీసుకుంటూ మనకోసం ఇంత చేశానుకదా నాకు చిన్న ప్రతిఫలం కూడా లేదా అన్నాడు

ఏం కావాలి మృదువుగ్గా అడిగింది

ఎమిస్తావు ఎదురు ప్రశ్న వేశాడు

ఏముందని! ప్రత్యేకంగా యివ్వటానికి

ఉన్నది కాబట్టే! ఒక్క చిరునవ్వు

మైదిలి రెప్ప వేయకుండా చూసింది ప్రేమా అబిమానమా మరొకటా ఆ బావాన్ని వర్ణించాలంటే ఏ బాషా చాలదేమో !

నువ్వు నవ్వి ఎంత కాలమైందో తెలుసా అసలు నీ నవ్వు ఎంత బావుంటుందో తెలుసా

మైదిలి ముఖం ఎర్రబడింది

చెప్పనా చూపుడు వ్రేలితో ఆమె పెదవులు రాస్తూ అన్నాడు

పరిమళ పుష్పబరితమైన వసంతంలా ఉండే నీ నవ్వు రాగాలు పలికే విపంచిలా ఈ పెదవిమీద కదిలే చిరునవ్వు పున్నమి వెన్నెల్లా స్వచ్ఛంగా అందంగా ఉండే నీ నవ్వు నా కెంత యిష్టమో తెలుసా ఇప్పుడా చిరునవ్వేది

మైథిలి పాలిపోయిన పెదవులమీద నెల పొడుపులా పొటమరించింది చిరునవ్వు!

అంకుల్ మున్నీ ఆగిపోయింది

కమాన్ మున్నీ

అంకుల్ విరజాజి వెయ్యాలి అది లేదు

డాడీ నైట్ క్వీన్ లేదు బుజ్జాయి దూసుకు వచ్చాడు

డాడీ నాకు పచ్చ గులాబీ కావాలి ప్రకాష్ తండ్రి చెయ్యి ఊపుతూ అడిగాడు

ఒకే ఒకే అన్నాడు రజని అంగీకారంగా

డాడీ అరటి చెట్లు వెయ్యండి ప్రకాష్ అడిగాడు

దొడ్లో చూడలేదా ఉన్నాయిగా

ఇన్ని మొక్కలుండీ తులసికోట లేకుండా ఎలారా అంది శారదాంబ

నువ్వు నీ కోడలూ రోజూ ప్రొద్దుటే లేచి రెండ్లు కొట్టడానికి దొడ్లో పెద్ద తులసి కోటే ఉంది

అందరూ నవ్వారు

నీకేం కావాలోయ్ సారథీ రజని నవ్వుతూ అడిగాడు

అతను ఒక్క క్షణం తటపటా యిస్తున్నట్టుగా చూశాడు తర్వాత నెమ్మదిగా అన్నాడు

ఏమీ అవసరం లేదు వడిలిపోయిన మొక్కకు పాదు చేసి చారెడు నీరు పోశారు ఇప్పుడు మీ ఇంట్లో నా కో స్థానం ఇచ్చారు ఇంతకన్నా ఏం కోరుకునేది

రజని అబిమానంగా అతని బుజం తట్టాడు

ఈ పెరటి చెట్టు వైద్యానికి పనికి వస్తుందని ఆ రోజు అనుకోలేదు కదా మరి అన్నాడు

మళ్ళీ నవ్వులు

మైథిలి సంభ్రమాశ్చర్యాలతో చూస్తోంది ఒకప్పుడు తనేమని కోరుకుంది ఈ ఇంట్లో తులసి మొక్క అవాలని కదూ ఎంత చిత్రం !

వెనక కూడా చూసి రండి వెళ్ళిపోదాం రజని హెచ్చరించగానే అందరూ లేచారు

వెడుతున్న మున్నీ సారథిని కూడా రమ్మని సైగ చేసింది


అది గమనించి ఇద్దరూ నవ్వుకున్నారు

మున్నీ పెళ్ళి చేసేద్దాం ఈ నెల్లోనే ఈ ఇంట్లోనే

మురళికి ఉత్తరం వ్రాయి దానికి పెళ్ళి కాలేదని బాగా బెంగపెట్టుకున్నాడు

విలంభము విరాజమానమై వివస్వంతుడిగా గోచరిస్తున్న రజనిని మైథిలి విభ్రాంతిగా చూసింది

(ఇంకా ఉంది)



బాగా పని చేసి అలసి పోయిన మనశరీరాలకు సంపూర్ణమైన విశ్రాంతి నివ్వడానికి ఆరుగంటలసేపుకు తక్కువగాకుండా రాత్రిపూటనో లేక పగటిపూటనో నిద్రపోతే చాలని నేటికీ విద్యాదికులు కొందరు అభిప్రాయపడుతూనే యున్నారు

కానీ రాత్రిపూట పని చేసే కార్మికులు, ఉద్యోగులు అనారోగ్యానికి గురి కాగల ప్రమాదం వుంది రోజూ రాత్రిపూట పని చేసే వారిలో మూడింట రెండువంతుల మంది శారీరక- మానసిక వ్యాదిగ్రస్తులవుతారని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఇటీవల ఒక నివేదికలో పేర్కొన్నది అని పత్రికలో న్యూడిల్లీ నుండి వార్త వెలువడింది ఇందుచేత ఈ విద్యాదికులు తమ అబిప్రాయాన్ని మార్చుకోక తప్పదు

కానీ ఈ సత్యాన్ని బారతీయ చికిత్సా శాస్త్రమైన ఆయుర్వేదం వేల సంవత్సరాలకు పూర్వమే వెల్లడించింది

రాత్రి జాగరణ చేయుటచేత- ఒళ్ళునొప్పి తల బరువుగా తోచుట ఆవులింతలు ఒళ్ళు తిమ్మిరి పట్టినట్లుండుట నీరసం తల తిరుగునట్లుండుట అజీర్ణం సోమరితనం వాతరోగాలు సంభవిస్తాయి గాన రాత్రివేళయందే నిద్రపోవాలి అని ఆయుర్వేదాచార్యులు శ్రీ వాగ్భటాచార్యులిల తెలిపారు-

నిద్రా నాశాదంగ మర్ద-
శిరో గౌరవ జృంభికాః
జాడ్యంగ్లా నిభ్రమాపక్తిః
తంద్రారోగాశ్చ వాత జాః
యథాకాల మతో నిద్రాం
రాత్రౌసేకేత సాత్మ్యతః

దీనివల్ల రాత్రివేళలో మనిషికి నిద్ర తీర్చే శక్తిగలదన్నమాట (అష్టాంగ హృదయం) కాబట్టి ఆరోగ్యం దృష్ట్యా రాత్రి షిఫ్టులను తగ్గించటం తప్పనిసరిగదా!

ఎప్పుడో ఒక రోజు అనివార్య కారణాలవల్ల రాత్రివేళ నిద్రపోకుండా మేలుకొని యుండినచో మరునాడు ఉదయం భోజనానికి పూర్వమే నిద్రపోయి విశ్రాంతి తీసుకోవలెనేగానీ బోజనం చేసిన పిదప మాత్రం నిద్రపోవడం తగదని కూడా ఆయుర్వేదం చాటింది

-ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ

ప్రశ్నావళి - కె రామలక్ష్మి

శ్రీకొండ నవీన్, గూడూరు

నిరూత్సాహము మానవ లక్షణం కాదు రోజ్ ట్రయిన్ చిత్రం తీయండి కళాభిరుచి కలవారు తప్పక సహాయము చేయగలరు కార్యదీక్ష నిరూపించినప్పుడే కదా ఖ్యాతి?

★ చంపావయ్యాక సంకే మీ కార్డు చదివి- ఆ పాశ్చర్యార్ధకాల మధ్య నుండి- యీ మాటలు ఎందుకల్గినందుకే నాకు పాశ్చర్యంగా వుంది రోజ్‌ట్రయిన్ కాదు- రోకలి బండా కాదు సినిమా తీయడం- ఒడిన నిప్పు కట్టుకోవడమేనని- బాగా తెలుసుకున్నాను కదా మళ్లీ మళ్లీ అదే తప్పు చేయడం మూర్ఖత్వం ఇక మన ఆంధ్రుల కళాభిరుచిని గురించి చెప్పొద్దు!!


తెలుగు పండితులు గారూ పూర్వజన్మ సుకృతం వల్ల రచించుతున్నావే గాని నేటి వర్తమానంతో కాదు పూర్వ జన్మ వున్నదా?

★ మీ అనుమాన నివృత్తికై నేను నా వారాణాంతర జన్మ కోసం వేచి వుండకలను గాని మరేం చెయ్యలేదు ఇక తెలుగే సరిగ్గా రాదు నాకు- యింక పాండిత్యం ఎక్కడ కుంది వస్తుందండి- వర్తమానంలో ఉన్న నేను పూర్వజన్మ సుకృతం వల్ల రాయడమెలా ఆ జన్మలో నేనెవరో- ఎలా చెప్పగలరు?!

జి కామేశ్వరి, ఖుర్దారోడ్

మగవాళ్ళు ఎక్కువగా ఆడవాళ్లను మోసం చేస్తారెందుకు?

★ నమ్మడానికి సిద్ధంగా వుంటారు కనుకనే!



ఆడది తెలిసి తెలిసీ మగవాడి మాటలు ఎందుకు నమ్ముతుంది?

★ ఆ మాటలు అంత నమ్మతగ్గవిగా అనిపిస్తాయి వింటున్న క్షణంలో తరవాతే గదా- అవి ఉట్టి నీటి మీది రాతలని గ్రహించేది!

ధున్న కోదండరావు, పల్లిసారది

ఈ వ్యవస్థ మార్పు కోసం పోరాడి ప్రాణాలర్పించిన స్నేహలత నిర్మల లాగా మీరూ ఆ వీరవనితల ఆశయాన్ని కొనసాగించకూడదా?

★ చూడండి గమ్యం ఒకటే అయినా- మార్గాలు వారి వారి దృక్పథాల నుంచి ఏర్పడేవే చంపి చచ్చి తుపాకి గురి పెట్టి వ్యవస్థను మార్చలేమన్న దానికి- యీ వీరవనితలే కదా నిదర్శన? సమాజంలో అందరూ ఒకేలాగా ఆలోచించరు- నా మార్గం మీరు చూస్తున్నారు కద నేను నమ్మిన విషయాలు చెప్పడానికి జంకను నమ్మనివీ చెప్పడానికి జంకను నేను పెట్టుకున్న ఆదర్శాలు- నేను అందుకోగలవిగా వుండాలని- ప్రయత్నిస్తాను

యు ఉరుకుందు ఎమ్మిగనూరు

మనస్సు తనకున్న సంపదతో తృప్తి పడాలి గాని జ్ఞానంతో కాదంటారు మీరేమంటారు?

★ మనస్సు కేమిటి సంపద- మనిషది గాని! మీరు తలకిందులుగా ఆలోచిస్తున్నారు జ్ఞాన సంపదకు మించిన తృప్తి యింకే సంపదా యివ్వలేదని పెద్దల మాట

నిజాయితి సత్ప్రవర్తన లేనివారికి ఎంత చదువు విజ్ఞానం వున్నప్పటికీ ప్రయోజనం లేదంటారా?

★ తాత్కాలిక ప్రయోజనాలు లభించవచ్చు కాని- మనిషి ప్రవర్తన- అతనికి సమాజంలో గల స్థానాన్ని నిర్ణయించుతుంది నేను చాలా చదువుకున్న వాడినే కనుక నా దరిద్రపు బుద్ధులు పట్టించుకోకండి! అంటే కుదరదు

చలపాక ప్రసాద్ విజయవాడ

ఈ మధ్య ప్రముఖ హీరోల సినిమాలకి ఏ సర్టిఫికెట్ ఇచ్చినప్పటికీ ఆ చిత్రాలు ఎక్కువగా ఎల్లలే చూస్తున్నారు కారణం?

★ ఏ అంటే ఆకర్షణ! ఏది నిషిద్ధమంటామో అదే ఎల్లలని ఆకర్షించడంలో ఆశ్చర్యం దేనికి?! అయినా ఆంధ్రలో సర్టిఫికెట్‌కీ- సినిమాకీ సంబంధం వుండడం లేదు- కథకీ పేరుకీ లాగానే!!

జి అశోక్ వెంకటి మెట్‌పల్లి

రచయిత్రిగారూ ఒక పాఠకురాలిగా ఆరుద్రగారిపై మీ అభిప్రాయం?

★ ఇది రాసే సమయానికి మా వివాహమై 34 సంవత్సరాలు పూర్తి అవుతుంది అశోక్ అంచేత ఆయన్ని ఓ కవిగానో రచయితగానో పరిశోధకునిగానో చూసే అలవాటు పోయింది! నా కతను నా నుండి వేరనిపించదు అంచేత నీ ప్రశ్నకి బదులివ్వడం కష్టం (అయితే- నచ్చనిది- నచ్చలేదని బాగున్నది బాగుందని- ఏ రచయితని గురించేనా చెప్పేస్తాను- అది ఆరుద్రకీ వర్తిస్తుంది మేం బాగా వర్తల కంటే స్నేహితులం ముందు- అందుకే భేషజాలకి తావు లేని బ్రతుకు మాది)

పాఠకులు చదువుతున్నారని రచయితలు వాళ్ళు రాస్తున్నారని పాఠకులు అంటున్నారు నేటి పాపులర్ సాహిత్యంపై మీ అభిప్రాయం?

★ పాపులర్ ఫరవాలేదు గాని మరీ పాపంగా రాసి పాఠకుల మెప్పు పొందడానికి కొందరు పడుతూన్న తాపత్రయం చూస్తుంటే- జాలి వేస్తుంది రచన మనసుని ఆహ్లాదపరిచితే ఫరవాలేదు కాని- దిగజారిస్తే ఎలా? ఎదిగీ ఎదగని వ్యక్తులపై బలమైన దెబ్బ తీస్తుంది- నేటి థ్రిల్లింగ్ డేరింగ్ వలర్ అబ్‌సీన్- సాహిత్యం

జి రామచంద్రరావు హైదరాబాదు

అనుభవం నిజమైన గురువు అంటారు నిజమేనా?

★ నిజమే సార్ అనుభవం అనే దిండు- అనేక అలసిన తలలకి సుఖం అందించిందంటారు- పెద్దలు


న్యాయపతి రమేష్‌బాబు హైదరాబాదు

అర్ధరాత్రి ఆడది ఒంటరిగా సురక్షితంగా ఇంటికి చేరుకునే రోజు వస్తుందంటారా?

★ మరీ ఇంత జోక్ వేస్తే ఎలా సార్ ఈ రోజుల్లో ఇంట్లో కూడా ఆడదానికి రక్షణ లేదని- వినడం లేదా మీరు!

మనిషికి చావు లేకుండా వుంటే?

★ బోరెత్తి పోతుంది- భూమాత!



టి రాంప్రసాద్ ప్రొద్దుటూరు

నేడు ఎంతో మంది స్త్రీలు వరకట్నానికి బలి అయిపోతున్నారు దీన్ని అరికట్టే మార్గమే లేదంటారా?

★ వుంది పురుషుని అత్యాశ పోవాలి స్త్రీల పెళ్ళి పిచ్చి పోవాలి పెళ్ళో పెళ్ళో అని కొట్టుకునే బదులు- స్వంత కాళ్లపై ఆర్థికంగా నిలబడే శక్తి సంపాదించుకోవాలి ఆడపిల్లలు ముందు (తరవాత తల్లితండ్రుల ఒత్తిడికి సమాజం చిన్నచూపు చూస్తుందన్న భయానికి తలొగ్గి కట్నం చావులకి - గురి అవుతున్న వారూ వున్నారు!) ఆత్మగౌరవాన్ని చంపుకొని ఒకరికి భార్యగా బ్రతికే కంటే- ఆత్మగౌరవంతో పెళ్ళి చేసుకోకుండా వుండడంలో సుఖం వుంది

ప్రమోషన్

దినకర్



కొత్తగా వచ్చిన మునిసిపల్ ఇంజనీరు సుబ్బారావు నిజంగా కల్పవృక్షం అయ్యాడు గోపాల్‌కు చీకట్లో కొట్టుమిట్టాడే తనకు చిరు దీపంలా ప్రాకే తీగకి ఆశ్రయ వృక్షంలా కన్పించాడు ఇంజనీరు సుబ్బారావు

అనుకోకుండా జరిగిపోయింది ఆ సంఘటన

వాటర్ వోవర్ హెడ్ టాంక్ నిర్మాణం జరుగుతోంది శ్రీనివాసనగర్‌లో

మునిసిపల్ కాంట్రాక్టరు బడేమియ్యా క్రింద పని చేసే రెగ్యులర్ కూలీలలో గోపాల్ కూడా వున్నాడు

కంకర పోసేవాళ్ళు సిమెంటూ ఇసుక కలిపే వాళ్ళూ కాంక్రీటు మిక్సింగ్ చేసేవాళ్ళు తిరనాళలా పని సందడిగా జరిగిపోతోంది

కమీషనరూ ఇంజనీరూ తనిఖీకి వచ్చేరు అక్కడక్కడా తనిఖీ చేయటం ఇంజనీరు కొన్ని వివరాలని కమీషనర్‌కి ప్లానుతో చూపించి వివరించటం అంతా అయిపోయింది కమీషనరు వెళ్ళిపోయాడు జీపులో

ఓ చెట్టు నీడన కుర్చీలో కూర్చున్నాడు ఇంజనీరు

ఇదుగో లోకేశం! కాస్త ఆ మేస్త్రీని ఇలా పిలువు అని వర్క్ సూపర్‌వైజర్ని పురమాయించాడు

అలాగే సర్ అంటూ లోకేశ్వరరావు మేస్త్రీని పిలిచాడు

నమస్కారం సార్! పిలిచారట? వినయంగా అడిగాడు వచ్చిన మేస్త్రీ

ఉదయమూ సాయంత్రమూ ఓ గంట మనింటి వద్ద కాస్త పని సాయానికో మనిషి అవసరమయ్యా! ఆ ఎన్నెమ్మార్సులో ఎవడేనా కాస్త అణుకువగా వుండేవాణ్ణి పంపించు ఆదేశించాడు సౌమ్యంగానే

ఎన్నెమ్మార్లు ఎవరూ ఈ పనికి అపాయింట్ కాలేదు సార్! అయినా కాంట్రాక్టర్ బడేమియ్యాకు చెప్పి ఒక లేబర్ని పంపే ఏర్పాటు చేస్తాను సార్!

అలానే ఏదో ఒకటి చూడు!

మేస్త్రీ వెళ్ళిపోయాడు

కాస్సేపటికి ఇంజనీరు సుబ్బారావూ వెళ్ళిపోయాడు

ఉదయం ఎడు గంటలు కావస్తోంది సుబ్బారావు తన క్వార్టర్‌లో బయటి వసారాలో కాఫీ తాగుతూ పేపరు చూస్తూ కూర్చున్నాడు

అనుకోకుండా గేటు వైపు చూసినపుడు దగ్గర్లోనే గోపాల్ నిలబడి వుండటం గమనించాడు

సుబ్బారావు తన వైపు చూడగానే నమస్తే సార్! అన్నాడు చాలా వినయంగా

నమస్తే! ఏం కావాలి ఇంత పొద్దుటే వచ్చావు? అనడిగాడు సుబ్బారావు అతని మాటల్లో ఏదో విసుగు వినిపించింది

తమరు రమ్మన్నారట సార్! బడేమియ్యా పంపాడు నన్ను! మళ్ళీ అంతే వినయంగా జవాబు

ఏ బడేమియ్యా? ఎవరు రమ్మన్నారుట? సహజమైన మతిమరుపు తోడు విసుగు మళ్ళీ

కాంట్రాక్టరు బడేమియా సార్!

కాంట్రాక్ట్ మాట వినగానే ఛప్పున స్ఫురించింది సుబ్బారావుకి కాంట్రాక్టర్స్ కీ ఇంజనీర్స్ కీ వున్న సంబంధం అలాంటిది!

గోపాల్‌ని ఎగాదిగా చూచేడు ఇరవై ఏళ్ళుంటే మహా గొప్ప కాస్త ఛాయ నలుపు మధ్యస్తంగా వుంటాడు ఎత్తూ లావూ సన్నాలలో అరకొరగా చదివి మానేసి కూలీగా వచ్చుంటాడు అనుకున్నాడు సుబ్బారావు

ఓహో! నువ్వేనా? నీ పేరు ఇప్పుడు మాటల్లో వినుగు లేదు

గోపాల్ సార్!

పేరు మంచిదే! కూలీగా పనిచేస్తున్నావు! ప్! సరేలే! అక్కడికేం పోనక్కర్లేదు గానీ బడేమియ్యాకు నేను చెబుతా నీ కూలీ సక్రమంగా ఇస్తాండమని రోజూ ఉదయమూ సాయంత్రమూ యిక్కడికే వస్తాండు ఏం?

అలాగే సార్! చేతులు కట్టుకుని అక్కడే నిలబడ్డాడు గోపాల్

సుమిత్రా! కేకేశాడు సుబ్బారావు

పిలిచారా? అంటూ ఓ లావుపాటి శాల్తీ వచ్చింది లావుగా వున్నా ముఖంలో సొగసూ సౌమ్యతా ఇల్లాలి లక్షణం పూర్తిగా కానవస్తున్నాయి

అదుగో వాడొచ్చాడు నీకేమం పని సాయం కావాలో వాడితో చెప్పి చేయించుకో! అస్తమానమూ ఇహ నన్ను గోజమాకో

సరేలెండి! అంటూ రారా! నాయనా! అటు తిరిగి దొడ్డి వాకిట రా! దారి చూపింది సుమిత్ర

గోపాల్ అటు వెళ్ళేలోగానే ఇంట్లోంచి సుమిత్ర వెళ్ళి అక్కడ నిలుచుంది

అటు కూర్చో! సిగ్గేమీ పడద్దు! కూర్చో!

గోపాల్ కాస్త ఇబ్బంది ఫీలవుతూనే చెట్టు నానుకు కూర్చున్నాడు

పేరేమి? అడిగింది

గోపాల్ చెప్పాడు అమ్మా నాన్నల మొదలు గోపాల్ ఇంటి విషయాలన్నీ అడిగింది

పనేమి చెప్పకుండా ఇవన్నీ అడుగుతుందేం ఈవిడా? అనుకుంటూ అన్నిటికీ ఓపిగ్గా వినయంగా విసుక్కోకుండా జవాబు చెప్పాడు గోపాల్

చాలా పెద్ద కుటుంబమేరా నీది! ఏం చదువు కున్నావేమి! ఎంతో సానుభూతిగా అడిగింది సుమిత్ర

ఆఁ ఏం చదువుల్లెండి అమ్మగారూ! చదవాలన్నా చదివించలేరుగా మా అమ్మానాన్నలు! మధ్యే చదువాపేశాను

పాపం! ఏ దారీ లేక యిలా కూలీగా చేరావన్న మాట!

పని చెప్పండమ్మగారూ!

ఏముందిలేరా గోపాలూ! నీ కథ వింటుంటే ఎంతో యిదనిపిస్తోంది నాకు! ముందు కాఫీ తాగు పని తర్వాత చెబుతా నంటూ బలవంతంగా కాఫీ యిచ్చింది

జంట కవలలు

మా చిరంజీవులు అవంతి స్రవంతి పది నిమిషాల తేడాతో జన్మించారు నేను ఉద్యోగస్తురాలి నవటం వల్ల వీళ్ళను పెంచటం కాస్త శ్రమగానే అనిపించేది. నేను ఆఫీసుకెళ్ళిన సమయంలో మా అత్తయ్యగారు ఆయా వీళ్ళిద్దరిని కంటికి రెప్పల్లా కాపాడేవారు

ఇప్పుడు వీరికి అయిదు సంవత్సరాలు చిన్నప్పటి నుండి వీళ్ళది విచిత్రమైన మనస్తత్వం ఒకరి కంటే ఒకరు దేనిలోను తక్కువ కాకూడదను

విచిత్రమైన మనస్తత్వం

కుంటారు అందుకనేమో ఇద్దరు ఒకరినొకరు అక్క అనే పిలుచుకుంటారు ప్రొద్దున లేచిన మొదలు ప్రతిదానికి పోటీ పడుతూ అలకల చిలకల్లె కూర్చుంటారు అలా అని ఇద్దరూ సఖ్యతగా ఉండరనుకోకండి కుదిరితే జత అబ్బో మనల్నే ఒక ఆట పట్టించేస్తారు అవంతి ఉత్త అల్లరి స్రవంతి మాత్రం నెమ్మది అయితే అవంతి చేసే అల్లరి వల్లే వాళ్ళిద్దరి మధ్య పేచీలొస్తుంటాయి

ఏది ఏమైనా వీరి అల్లరి ఆటలు పాటలు మమ్మల్నెంతో మురిపిస్తుంటాయి కవలల్ని పెంచడంలో అదో విధమైన థ్రిల్ ఉంది

జి అనూరాధ
(విశాఖపట్నం)



గోపాల్ కాఫీ తాగి గ్లాసు కడిగేందుకు నీళ్ళ బాల్చీ వద్దకు వెళ్ళబోయాడు

అక్కడ పెట్టవోయ్ ఆ పనికి పనిమనిషి వస్తుందిలే! నువ్వు బజారెళ్ళి మార్కెట్లో ఈ కూరగాయలు తీసుకురా! అంతలో బాబూ బేబీ వస్తారు వాళ్ళని తయారు చేశాక కాన్వెంటులో విడిచి వస్తువుగానీ– ఏం?

అట్లే అమ్మగారూ! అంటూ గోపాల్ మార్కెట్టుకి వెళ్ళిపోయాడు

మార్కెట్టు నుండి కూరగాయలు తెచ్చి సుమిత్రకిచ్చి మిగిలిన చిల్లర వాపసు చేయబోయాడు

ఏమిటేమిటీ! పదిలో చిల్లర మిగిలిందా? ధరలేవీ ఉన్నట్టుండి పడిపోలేదు కదా! అన్నీ నవనవలాడుతున్నాయి చచ్చూ పుచ్చూ కూడా కావాయి! ఎలా మిగిలిందయ్యా చిల్లర? నోరు నొక్కుకుంటూ అడిగింది సుమిత్ర ఆశ్చర్యంగా

అదేంటమ్మా! ఎంత పెరిగితే మాత్రం రూపాయలు తేడా రాదుగా! ఎప్పుడూ వుండే రేటుకే తెచ్చాను ఇంద తీసుకోండి చిల్లర! వినయంగా అన్నాడు గోపాల్

ఉంచుకోలే అంటూ కూరగాయలు లోపలికి తీసుకువెళ్ళింది సుమిత్ర అందరోజూ ఆ వెధవలు కమిషన్ కొట్టేస్తున్నారన్న మాట! పైగా కాఫీ కని మళ్ళీ ఇప్పించుకు వెళతారు ముచ్చు వెధవలు! ఈ అబ్బాయి ఎంత మంచివాడు అనుకుంది

బాబూ బేబీలని ముస్తాబు చేసింది కేరియర్లు చేతికిచ్చి సైకిల్ మీద కాన్వెంట్‌లో విడిచి రమ్మని చెప్పింది గోపాల్‌తో అతనూ వెంటనే అలా చేసి వచ్చేశాడు

ఇంకేమైనా పని చెప్పండమ్మా! అన్నాడు

ఒక్కటే పని! కాస్సేపలా షికారుకొట్టి రా అన్నం తిని ఇంటికి వెళుదువు కానీ సాయంత్రం నాలుగున్నరకి వచ్చి అబ్బాయినీ అమ్మాయినీ తీసుకు వత్తువు కాస్సేపు వాళ్ళని ఆడించి వెళుదువు అంది సుమిత్ర

అలాగేనమ్మా! అని గోపాల్ బయటికి వెళ్ళిపోయాడు

* * * *

సాయంత్రమైంది దాదాపు ఆరు గంటలు కావచ్చింది

ఇంజనీర్ సుబ్బారావు మునిసిపల్ జీప్ దిగి ఇంట్లోకి వచ్చాడు

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది

సుమిత్రా ఇదేంటి ఇల్లంత నిశ్శబ్దంగా వుంది? పిల్లలు రాలేదా కాన్వెంటు నుండి ఇంకా? వాడు రాలేద్గా? అరుస్తున్నంత స్వరంతో ప్రశ్నలు గుప్పిస్తూ లోపలికి వెళ్ళాడు

వచ్చారులెండి! అన్నిటికీ అలా తొందరపాటేనా? కాస్త నెమ్మది అలవాటు చేసుకోరాదూ! గోపాల్ వాళ్ళని ఎక్కడో ఆడించేందుకు తీసుకువెళ్ళాడు కానీ! సుమిత్ర కాఫీ కలిపిస్తూ అంది

సుబ్బారావు కాఫీ తాగి మేడ మీదకు వెళ్ళి

పోయాడు

అక్కడ జరుగుతున్న తంతు చూచి విస్తుపోయాడు క్షణం తాను వచ్చింది తెలియకుండా ఓ మూలకు ఒదిగి నిలబడ్డాడు

గోపాల్ చక్కగా ఇంగ్లీషు చదివి పిల్లలకి చెబుతున్నాడు

వాళ్ళేమేమో అడుగుతుంటే ఆ పసి మనసులకి అర్థమయ్యేలా విసుక్కోకుండా ఏమేమో వింతలూ విడ్డూరాలూ కథలుగా చెప్పేస్తున్నాడు

సుబ్బారావు చప్పుడు చేయకుండా క్రిందకు దిగి వచ్చి సుమిత్రని పిలిచాడు

మళ్ళీ ఏమయిందండీ?

ఏమీ కాలేదు కానీ అలా పైకి వెళ్ళి ఏం జరుగుతూందో చూచిరా కాస్త! ఆదేశించాడు

అర్థం కానట్లు చూచింది

వెళ్ళమన్నానా? పురమాయించాడు సుబ్బారావు

సుమిత్ర ఆత్రంగా వెళ్ళింది ఆనందంగా తిరిగి వచ్చింది

నేను చెప్పలేదుటండీ! గోపాల్ చాలా మంచి అబ్బాయి మంతో అబద్ధం చెప్పాడు కానీ బాగా చదువుకున్నాడులానే వుంది! ఏదైనా మంచి ఉద్యోగం చూడండీ పాపం ఆ కూలీ పనీ ఈ సర్వెంట్ నౌఖరీ ఏమిటీ?

ఊఁ ఊఁ కొత్త ఆగు మరీ అంత తొందర పనికి రాదు అన్నాడు సుబ్బారావు

* * * *

సుబ్బారావుకి ట్రాన్స్‌ఫర్ వచ్చింది

ఎక్కడో కానని మూలకి వస్తే మరో మంచి చోటుకి వేయించుకొనే ప్రయత్నం చేద్దామని హైదరాబాద్ బయలుదేరాడు

ప్రస్తుతం వున్న చోట రిలీవయ్యాడు జాయినయ్యేందుకు సమయం వుంది ఆ వ్యవధిలోనే మార్పించుకోవాలని సుబ్బారావు తాపత్రయం

సుమిత్ర చాలా దిగులుగా కనబడింది సుబ్బారావు హైదరాబాద్ వెళ్ళే రోజు

సుమిత్రా నీవెందుకలా వున్నావు? మనకేం బదిలీలు క్రొత్తా? అనునయిస్తూ అడిగాడు సుబ్బారావు

అది కాదండీ! అంది సుమిత్ర

ఓహో వెళ్ళాల్సిన ఊరు బాగో లేదనా? అందుకేగా వెళుతూన్నా! ఆ ఊరు కాకుండా మంచి చోటుకే మార్చుకు వస్తాగా? అది మాత్రం గ్యారంటీ! మనం హైదరాబాద్ వెళితే కాని పనేం వుంది చెప్పు! ఇక్కడే రిట్టైనా చేయించుకోనూ?

ఆ పనే చేయించుకు రారాదండీ! తక్కున అంది సుమిత్ర ముఖం విరిసిన మందారం చేస్తూ

ఆశ్చర్యంగా సుమిత్ర వైపు చూచాడు సుబ్బారావు

ఏం సుమిత్రా! ఎక్కడా యిలా ఊరి మమకారం చూపనే లేదు? ఈ ఊరంతగా నచ్చిందేమిటీ?

అహఁ! నచ్చడమని కాదండీ! బదిలీలు వస్తుంటాయి మనం వెళ్ళిపోతుంటాం కూడా మీ ఉద్యోగ యాత్ర పూర్తి అయేవరకూ ఎన్ని మజిలీలో! తప్పవు కదా? మజిలీతే మన సొంతమని ఎలా అనుకుంటాం!

మరి? ఈ మజిలీలోనే ఎన్ని రోజులుంటాం సుమిత్రా

ఉండమండీ! కానీ గోపాల్‌లాంటి మంచి అబ్బాయి మనకెక్కడ దొరుకుతాడండీ? ఇంత వరకూ ఎక్కడా దొరకనూ లేదు కదా

సుబ్బారావు ఒక నవ్వు నవ్వాడు

పిచ్చిదానా! మజిలీలో కలిసిన మనుషులు మనతో రారు కదా ఎక్కడా? అన్నాడు

నాకు తెలుసండీ! అయితే మజిలీలో అనుకోకుండా మనకు తోడ్పడిన మనిషికి మరచిపోని ఉపకారం చేయకుండా వెళతామా?

చాలా ఆసక్తిగా అర్థవంతంగా సుమిత్ర ముఖంలోకి పరిశీలనగా చూచాడు సుబ్బారావు మౌనంగా

ఇంకేమీ సమాధానం చెప్పలేదు సుబ్బారావు

ఆ రాత్రే హైదరాబాదు వెళుతూ గోపాల్‌నీ వెంటబెట్టుకు వెళ్ళిపోయాడు

మూడు రోజుల తరువాత సుబ్బారావు ఒక్కడే తిరిగి వచ్చాడు చాలా సంబరంగా అగుపించాడు సుమిత్ర ఆత్రం అంతా యింతా కాదు సుబ్బారావు ఏమీ చెప్పడు బ్రీఫ్‌కేస్ ప్రక్కనేసి శుభ్రంగా స్నానం చేసి వచ్చి కుర్చీలో విశ్రాంతిగా కూర్చుంటూ సుమిత్ర కేసి అప్పుడు చూచాడు మందహాసంతో

ఏమండీ గోపాల్ రాలేదేమి? ఆత్రంగా అడిగింది

ముందో కప్పు స్ట్రాంగ్ కాఫీ తీసుకు రావోయ్! అన్నాడు సమాధానంగా

సుమిత్ర కాఫీ తీసుకు వచ్చి ఇచ్చింది

మనం తెనాలి వెళుతున్నామోయ్! మీ ఊరికి దగ్గరేగా! అన్నాడు కాఫీ సిప్ చేస్తూ

సరేలెండి! గోపాల్ రాలేదేం?

అబ్బ వాడంటే అంత అభిమానం రాశిపోసుకున్నావేం సుమిత్రా! రియల్లీ ఐ వండర్! అంటే ఈ మూడు రోజులు కూడా మన బదిలీ విషయం కన్నా గోపాల్ గురించే నీ బుర్ర బద్దలు కొట్టుకున్నావులా వుందన్న మాట!


నిజమండీ! పాపం! వాడి కుటుంబ విషయాలన్నీ వింటూంటే కడుపు చెరువైపోయిందండీ! అమ్మానాన్నలు పెద్ద వాళ్ళయి పోయారట! ఆవిడ ఆ ఇంటా ఈ ఇంటా కూలీనాలీ చేసి సంపాదించాలి వాడి



లాహోర్‌కి లతా

సుప్రసిద్ధ నేపథ్య గాయని లతామంగేష్కర్‌ను పాకిస్తాన్ అక్కడ కచేరీలు చేయమని ఆహ్వానిస్తోందట అంటే కచేరీలను టి వి కోసం యిచ్చేందుకు పాకిస్తాన్ టెలివిజన్ సంస్థ ఈ గాన కోకిలను పిలిపిస్తున్నది!

అక్కడి సంగీత ప్రియులను తన గాన మాధుర్యంతో ఓలలాడించేందుకు లతను పిలిపించాలన్న టి వి ప్రతిపాదనలను ప్రధాన మంత్రి శ్రీమతి బెనజీర్ భుట్టో ఆమోదించారట కూడా ఆమెను ఆహ్వానించేందుకు త్వరలో పాకిస్తాన్ బృందం ఒకటి బొంబాయికి వస్తున్నది!



నాన్నేమో ఇంకా కట్టెలు కొడుతూ నాలుగు రాళ్ళు సంపాదిస్తాడట! పెళ్ళి కావలసిన ఇద్దరు చెల్లెళ్ళుట! వీడినేమో చదివించారాయె! ఏదో ఉద్యోగం వస్తుందీ వెలగబెడతాడూ అని ఏమండీ! పాపం! మనం కాస్త అలాంటి వారికి సాయం చేస్తే ఒక మంచి పని చేసిన వాళ్ళం కామటండీ!

అందుకేగా వాణ్ణి వెంట తీసుకు వెళ్ళాను

ఏమయిందండీ ఎక్కడేనా చూచారా? సంబరంగా అడిగింది సుమిత్ర

అంత తేరగా దొరికేలా వున్నాయా ఉద్యోగాలు సుమిత్రా! మా బావగారింట వుంచి వచ్చాను గోపాలేమో ప్యూన్ పనైనాసరే చేస్తానన్నాడు బావగారు గట్టిగా ప్రయత్నం చేస్తానన్నారు దొరగ్గానే మనకి తెనాలికే టెలిఫోన్ మెసేజ్ యిస్తారు సరా!

మరి గోపాల్ యింటికి తెలియవద్దటండీ!

తప్పకుండా! ఆ ఏర్పాటు చేస్తాను ఒక నెల జీతమూ వాళ్ళింటికి పంపిస్తాను సరేనా?

మీ మనసు నాకు తెలీకేం లెండి! అంది సుమిత్ర నవ్వుతూ ఆనందంగా

మనం రేపే తెనాలి ప్రయాణం! అంతా రెడీ చెయ్! గ్యాంగ్ కూలీలనీ పంపిస్తాను

లాగే అంది సుమిత్ర

* * * *

సెక్రటరేట్‌లో ప్యూన్ పని దొరికింది గోపాల్‌కు ఆఫీస్ సూపరింటెండెంట్‌కు చాలా అణుకువైన అటెండర్ కావటంతో మకామూ అతనింట్లోనే అయింది

ఉదయం సూపరింటెండెంట్ యింట్లో కావలసిన కొన్ని ముఖ్యమయిన పన్లు మాత్రమే గోపాల్ చేస్తాడు అక్కడే అమ్మగారు కాఫీ యిస్తారు బజారెళ్ళి కూరగాయలు తెచ్చి యిచ్చేక టిఫినూ పెడుతుందావిడ

అయ్యగారి మోటార్ బైక్ మీదే కార్యాలయం వెళతాడు

ఇహ ఇక్కడ అందరికీ పనికి పలికే అటెండరు గోపాల్

గోపాల్! ఇదుగో ఈ ఫైలయ్యగారికిచ్చిరా! ఓ గ్లాసు మంచినీళ్ళివ్వు గోపాల్! ఇదుగో గోపాల్ ఓ మంచి చాయ్ జర్దాపాన్ చార్మినార్ పేక్ తీసుకురా! కాస్త ఈ ఫ్లాస్కులో కాఫీ తీసుకురా గోపాల్!

ఇలా అందరికీ గోపాల నామస్మరణమే!

చివరకు ఏ క్లర్కయినా మేనేజరయినా తమ పై అధికార్లకి నిజంగా చక్కగా పనిచేసే అటెండరూ అంటే గోపాల్ ఒక్కడే సార్! మిగతా అంతా ఉత్తి పని దొంగలు అని రెకమెండ్ చేసే స్థాయికి ఎదిగాడు

ఎవరో ఏదో తెమ్మని పదో ఇరవయ్యో చేత ఎడతారు అవి తెచ్చి యిస్తాడు చిల్లర మిగులుతుంది వాపసవ్వబోతే ఉంచుకోలే అంటారు మధ్యాహ్నం కేరియర్ వస్తుంది అయ్య వారికి అయ్యవారు అప్పటికే నాస్తా అనీ తాగి షరీగా అన్నం తినరు ఒక్కోమారు అసలుకే తినరు ఎక్కడో లంచ్ ముగించి వచ్చేస్తాడు అది గోపాల్ పాలికే

మరెవరో క్లర్క్ యూడీసీయో మేనేజరో ఎకౌంటెంటో ఒరేయ్ గోపాల్! సాయంత్రం మా ఇంటికి రా! ఎక్కడా చిరిగేం పోలేదులే! బావున్నాయి! ప్యాంట్లూ షర్టులూ వున్నాయి తెచ్చుకుందువు అని ఎలుస్తారు

వెడతాడు అవే వేసుకుంటాడు

తానో ప్యూను తనకి స్టేటస్ ప్రశ్న వాడూ వీడూ ఇచ్చే బక్షీసూ దుస్తులూ ఇనాములూ తీసుకుంటున్నానే అవి కూడా ఏమీ లేదు తన చదువు సంగతి ఎవరిక్కావాలిప్పుడు? వెధవ చదువు అదుండి ఉద్ధరించేదేముంది? ఇప్పుడెంత బాగా సాగిపోతోంది జీవితం!

జీతం మొత్తం యింటికే పంపిస్తున్నాడు

అడపాదడపా తాను కూడబెట్టింది పంపించేస్తున్నాడు

అమ్మా నాన్నా చెల్లెళ్ళూ పస్తులుండకుండా రెండు పూటలా తుష్టిగా పుష్టిగా తింటున్నారు శిథిలమయిన కొట్టాన్నే బాగు చేయించుకున్నారు

తనకిక్కడ తిండీ తిప్పలూ దుస్తులూ అన్నీ హాయిగా సాగిపోతున్నాయి

ఇలాగే ఈ జీవితం కడతేర్చు దేవుడా అంతే చాలు! అని వేయి దేవుళ్ళకి మొక్కుకున్నాడు

జీవితాంతం మీకు ఋణపడి వుంటాను అంటూ సుమిత్రా సుబ్బారావులకి దండాలు ధన్యవాదాలు పెడుతూ జాబులు వ్రాశాడు

అలానే మూడేళ్ళు గడిచాయి ఇద్దరి చెల్లెళ్ళ పెళ్ళి తగినంతలో ముగించేలా చేశాడు

మరో రెండేళ్ళు గడిచింది

జీవితంలో ఐదేళ్ళ సర్వీసు గడిచిపోయింది హైదరాబాద్‌లో

* * * *

సుబ్బారావు మళ్ళీ తెనాలి నుండి ఇంతకు మునుపున్న ఊరికే బదిలీ అయ్యాడు

నలభీమపాకం

కావలసిన వస్తువులు :

వేయించిన సెనగపప్పు పొడి– 1 కప్పు, పంచదార పొడి– 1 కప్పు, నెయ్యి– 1/2 కప్పు, ఏలకులు– 3, జీడి పప్పు– తగినంత.

సెనగపప్పు సున్నుండ



తయారు చేయు విధానము

ముందుగా వేయించిన సెనగపప్పు దంచి మెత్తని పొడి (జల్లెడ పట్టి) చేసుకోవాలి. పంచదారను కూడా దంచి మెత్తని పొడి చేసికోవాలి. సెనగ పప్పు పొడిని పంచదార పొడిని ఒక గిన్నెలో కలుపుకొని వుంచవలెను. జీడిపప్పును ముందుగా నెయ్యిలో వేయించి వుంచుకోవాలి. జీడిపప్పును, ఏలకుల పొడిని ఈ మిశ్రమములో వేయాలి. తర్వాత నెయ్యిని బాగా కాచి ఈ మిశ్రమములో పోస్తూ వుండలు చేయాలి. ఈ సున్నుండలు చాలా బాగుంటాయి. వారం రోజులు వరకు నిలువ వుంటాయి.

అర్వా నాగయ్య నాయుడు (నెల్లూరు)

"ప్రమోషన్"

సుమిత్ర ఆనందం అంతా యింతా కాదు

ఎందుకే అంత ఆనందం పిచ్చి మొహమా? అడిగాడు సుబ్బారావు

ఎందుకోనండీ! ఆ వూరు తల్చుకొంటే చాలు మన స్వంత ఊరెళుతూన్నంత సంబరంగా వుంటుంది అంది సుమిత్ర

నాకు తెలుసులే! గోపాల్ స్వంత ఊరు కదా అది వాడెప్పుడైనా వస్తాడు చూడవచ్చుననీ! వాడి కుటుంబం గురించి పరామర్శ చేయవచ్చుననీ అంతేనా?

అంతేలెండి అంది సంబరంగా

క్వార్టర్‌లో వచ్చి శుభ్రంగా చేరడం ఆలస్యం సుమిత్ర గోపాల్ అమ్మా నాన్నలని ఇంటికి పిలిపించుకుంది

వాళ్ళు చెప్పిన విషయాలు విని విస్తుపోయింది సుమిత్ర

వాళ్ళ కళ్ళు నదుల్లై వర్షించాయి ఒక్కసారిగా గాలిపోయిన బెలూన్లలా వడిన వారి శరీరాలు చూసి సుమిత్రకే కడుపు చెరువయింది ఆ పూటకి తానే తిండిపెట్టి సాగనంపింది

ఆఫీసు నుండి సుబ్బారావు రాగానే చెప్పింది

ఇది విన్నారా మీరు? అంటూ–

ఏమిటీ? ఆశ్చర్యంగా అడిగాడు సుబ్బారావు

మన గోపాలు పూర్తిగా మారిపోయాడండీ! వాడు వెనకటి గోపాల్ కాదు వాడో పరమ రాక్షసుడయ్యాడులా వుందండీ! వాళ్ళమ్మా నాన్నలని వాడు బొత్తిగా విచారించటమే లేదటండీ! వాడెందుకలా మారిపోయాడో! ఏమండీ! వాణ్ణిలాగైనా ఒకసారి పిలిపించండీ! వాడి సంగతేమో నేనే కనుక్కుంటాను సుమిత్ర కళ్ళల్లో అనుకోకుండా దొర్లే కన్నీళ్ళని చూచి నవ్వుకున్నాడు సుబ్బారావు

ఇదో రకం అనుబంధం కామాల్ను అనుకున్నాడు

ఊ! హైదరాబాద్ గాలి బాగా సోకి ఉంటుంది వాడికి అన్నాడు నిట్టూరుస్తూ

ఇన్నేళ్ళూ లేనిదే ఇప్పుడే సోకిందేమి?

చెప్పలేం సుమిత్రా! కొందరికి వెంటనే వంటబడితే కొందరికి నిదానంగా అంతే గోపాల్ రెండో లిస్టు!

ఏ లిస్టో! వాణ్ణి రప్పించండి! వాడి లిస్టు బెస్టూ నేను వదిలిస్తాను

అలాగే ఫోన్లో మా బావగారితో మాట్లాడి రప్పిస్తాన్లే అని విశ్రాంతిగా కుర్చీలోకి వళ్ళు వాల్చాడు

సుమిత్ర నిర్లిప్తంగా ఒక చూపు సుబ్బారావు వైపు విసరి వంటింట్లోకి వెళ్ళిపోయింది నిట్టూరుస్తూ

* * * *

తప్పు చేసిన దోషిలా చేతులు కట్టుకొని తల వంచుకు నిలబడ్డాడు గోపాల్

వాకిట్లో మెట్టుకు అనుకుని గోపాల్ అమ్మా నాన్నలు కూర్చొనున్నారు

వాలు కుర్చీలో సుబ్బారావు గోపాల్ వైపే చూస్తూ కూర్చున్నాడు

ముక్కాలి పీట ముందుకు లాక్కుని కూచొని దాడికి సిద్ధమయిన భద్రకాళిలా రుస రుసలాడుతూ సుమిత్ర గోపాల్ వైపు చూచి గొంతు సవరించింది

మాట్లాడవేంరా? ఏం రోగాలం వచ్చిందీ? ఎంచక్కా జీతం జీతం మొత్తం ఇంటికి పంపం చేస్తున్నానమ్మగారూ! మా అమ్మానాన్నల ఋణం తీర్చుకుంటున్నాను అంతా మీ చలువేనమ్మగారూ! అంటూ ఆహా! ఎంత నక్క వినయం మాటలు ప్రాకాపురా మరదంతా ఇప్పుడేమయిందీ అనడుగుతున్నా! అదేం ఆ తల కడిగించుకోనూ ఓపికలేదా? ఆ డ్రెస్సేమిటీ! కాంగ్రెసులో చేరిపోయావేమి! తిండే తినడంలేదా? అలా పీక్కుపోయావూ! బాబో! హైదరాబాదు కదూ! పెద్ద పెద్ద అలవాట్లే అబ్బి వుంటాయి! అవునా? అందుకే ఈ విపరీతాలు! అలా చూడరా మీ అమ్మానాన్నల్ని! ఏం! ఏం పలుకవేం? చెప్పరా! నీ జీతమంతా ఏమౌతూంది? ఏం చేస్తున్నావు? అపరచండిలా తీవ్ర స్వరంతో ప్రశ్నల పరంపర వర్షించింది సుమిత్ర

మౌనంగా వంచిన తలెత్తి సుమిత్ర వైపు చూచాడు గోపాల్ ఆ చూపుల్లో భయమూ లేదు ఆందోళనా లేదు కానీ చెప్పరాని ఆవేదన మాత్రం పొంగి దూకుతూంది కాస్సేపు అలానే సుమిత్ర వైపు చూస్తూన్న గోపాల్ కళ్ళల్లో నీళ్ళు కదిలాయి

పరుగున వెళ్ళి సుమిత్ర కాళ్ళ మీద పడి బోరున ఏడ్చేశాడు

అమ్మగారూ! నా తప్పేమీ లేదండమ్మగారూ! నాకు ప్రమోషన్ వచ్చింది! ఆః ప్రమోషన్ ప్ర మో షన్ అంటూ పిచ్చిగా ఏడుస్తూ నవ్వాడు గోపాల్

సుమిత్రా సుబ్బారావు ఆశ్చర్యపోయారు

ఒక్క క్షణం తర్వాత సుమిత్ర గోపాల్ తలనిమురుతూ తలెత్తి చూచింది

ప్రమోషన్ వస్తే ఇంకా సంబరపడాల! జీతం పెరిగి లాభపడాలి! ఇదేమిట్రా ఈ తపన గోపాల్? అడిగింది

నేను అటెండరుగా వుంటే అందరూ ఆదరించే వారమ్మగారూ! నౌకరుగా వాళ్ళ కేరియర్లు మోసాను అన్నం టిఫినూ కాఫీలూ ఎక్కీలూ పాత దుస్తులూ అన్నీ ఫ్రీగా వచ్చేవి నాకు నౌఖర్‌గా స్టేటస్ ఉండేది కాదు అన్నీ నిర్మొహమాటంగా పుచ్చుకొనేవాణ్ణి! జీతం మొత్తం ఇంటికి పంపగలిగేవాణ్ణి కాని కాని అమ్మగారూ! నేను బాగా చదువుకున్నానని మా బాస్‌గారికి తెలిసిపోయింది బలవంతంగా ప్రమోషన్ అప్లైచేయించారు రెకమెండ్ చేసారు క్లర్కుగా ప్రమోషన్ వచ్చేసింది క్లర్కుల దగ్గర క్రింద నేల మీద కూర్చునే నేను వాళ్ళ ప్రక్క కూర్చో వలసి వచ్చింది మరి టిఫిన్లు కాఫీలు కేరియర్లు నాతో తెప్పించుకోరుగా! పాత దుస్తులు ఇవ్వరుగా! క్లర్కుగా నాకో స్టేటస్ వచ్చేసి ఓ ఇల్లు అద్దెకి తీసుకోవలసి వచ్చె! రెండు పూట్ల భోజనం ఒక పూటైనా టిఫిన్ నా క్లర్కు జీతం ఆ హైదరాబాద్‌లో నా జీవితానికే సరిపోయి నేనింకేం పంపగలనమ్మగారూ! చెప్పండి! నా తప్పేమో చెప్పండమ్మగారూ! సుమిత్ర కాళ్ళ మీద కన్నీళ్ళ వర్షం కురిపించాడు


సుబ్బారావు నిట్టూర్చాడు

తప్పు నాది సుమిత్రా! ఓ గుమాస్తా పని యిక్కడే యిప్పించి వుంటే సరిపోయేది అప్పుడవకాశాలు లేకే అక్కడికి తీసుకువెళ్ళాను తీరా వాడి ప్రమోషన్ వాడి పాలిట శాపమైంది అన్నాడు బాధగా

నేనేమో అనుకున్నారా గోపాల్! సరేలే బాధ పడకు! చిన్నగా యిక్కడకే బదిలీ అయ్యే ప్రయత్నం చేస్తారులే మీ అయ్యగారు అంటూ సముదాయించింది సుమిత్ర

గోపాల్ మౌనంగా లేచి బయటికి వెళ్ళిపోయాడు

వాడి అమ్మానాన్నలు అర్థంకాని శూన్యంలోకి చూస్తూ వుండిపోయారు ●



సర్కస్ చూసినప్పటినుండి చాకులు వేసికి గురి చూసి విసరాలని తెలియక చస్తున్నాడు నిన్ను చూడగానే ప్రాణం లేసొచ్చింది వాడికి

విద్యార్థులతో అశాంతి ఎందుకు?

నేటి విద్యా వ్యవస్థలో విద్యార్థులు- అధ్యాపకులు విద్యాలయాలు- ప్రభుత్వము- సమాజము అంశాల్లో దేనికి సమన్వయం లోపించినను అసంపూర్ణమైన కట్టడంలా చైతన్యంలేని బ్రతుకులా తయారుకాక తప్పదు ఉత్తమ లక్ష్యంతో ఉన్నత మార్గంలో నడిచిన విద్యావ్యవస్థ నేడు కానరావడం లేదు

నేటి విద్యా వ్యవస్థలో వ్యక్తిగత నైతిక ఆధ్యాత్మిక విలువలు నానాటికి తరిగి పోతున్నాయి ప్రస్తుతం వాటిని కాపాడే విద్యా విదానం ఉండాలి అధ్యాపకుల్లో సైతం వారి వృత్తి ఎడల అంకితబావం గాని శ్రద్ధాసక్తులు గాని పూర్వం వలె లేవనే నింద కూడ ఉన్నది అదే నిజమైతే అలాంటి అధ్యాపకుడు ఏవిదంగాను సమర్థనీయుడు కాడు

కళాశాలల్లో క్లాసులో విద్యార్థుల సంఖ్య నానాటికి గణనీయంగా పెంచుతున్నారు అధ్యాపకునికి ఇదొక సవాల్ లాంటిది నేటి విద్యార్థులలో అధిక శాతం రాజకీయ పక్షాల ప్రబావం చేత సామాజికరుగ్మతల కారణంగా విద్యాలయాలు అశాంతికి గురి కాబడుతున్నాయి అడ్మిషన్‌ల విషయంలో ఆ విద్యార్థి ప్రతిభతోపాటు అతని గత వైయక్తిక విషయాలను కూడ పరిగణనలోనికి తీసుకొనడం ప్రస్తుత పరిస్థితులలో ఆవశ్యకము

ప్రస్తుత తరగతులలో విద్యాబోధన విద్యార్థి కేవలం శ్రోతగా మిగులుతున్నాడు విద్యార్థులు కేవలం స్థాణువులైన ప్రేక్షకులులాగా అధ్యాపకుడు తిరుగులేని ఉపన్యాసకునిలాగా అతని ప్రసంగం వేదప్రమాణంగాను సాగుతున్నది ప్రస్తుతం ఓటు హక్కు 18 ఏళ్లకు తగ్గించబడటం వలన ఎన్నికల ప్రబావం తమ తమ కళాశాలల్లో ప్రతిబింబించే అవకాశం ఉన్నది ఈ నేపద్యంలో ప్రతి రాజకీయ పార్టీ తమ విభాగాలను కళాశాలల్లో ప్రారంభించటంతో విద్యార్థి సంఘ ఎన్నికలు జరిపినపుడు విద్యార్థులలో చీలికలు వైషమ్యాలు పట్టుదలలు ఏర్పడి తద్వారా వారిలో ఉద్రిక్తత పెల్లుబికి అశాంతి పరిస్థితులకు దోహదం చేసి మౌలికమైన విద్యాబోధనా కార్యక్రమాన్ని దెబ్బ తీస్తున్నాయి కనీసం తల్లితండ్రులైనా వారి బిడ్డల నడవడికను గూర్చి వాకబు చేయుట లేదు

నైతిక విలువల పతనం



శ్రీ సుబ్బారావు ప్రిన్సిపాల్
టి జె పి ఎస్ కళాశాల ,గుంటూరు

అధ్యాపక సంఘాలు తమ వేతనాలు ఆర్థిక సమస్యలపైనే శ్రద్ధ చూపక తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించడంలో ఏమాత్రం అశ్రద్ధ చూపరాదు ఈ నాడు ప్రభుత్వం సహకార సిద్ధాంత ప్రాతిపదికపైన ప్రారంభిస్తున్న కళాశాలల్లో తల్లితండ్రులకు గూడా స్థానం కల్పించారు ఇదొక క్రొత్త ప్రయోగం

ఈ విదంగా కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు అధ్యాపకుల ఉన్నతికి ప్రభుత్వం యాజమాన్యాలు సహకరించినట్లయితే విద్యాలయాలు నూతనంగా దినదిన ప్రవర్ధమానమవుతాయి ●

ఆకుపచ్చంటే మార్గరెట్‌కు మక్కువా!



కార్మిక సంఘాల సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చేప్పుడు బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీమతి మార్గరెట్ థాచర్ ఎర్రని దుస్తులు ధరిస్తుంటారట చురుకుగా కనబడే థాచర్ ఆకుపచ్చ దుస్తుల్లో కూడా దర్శనమిస్తారట వాస్తవానికి ఆమెకు నచ్చిన తమ పార్టీ గుర్తు నీలం రంగునే ఎక్కువ యిష్టపడతారట కాని యిటీవల ఆమె ఎక్కువగా ఆకుపచ్చ దుస్తుల్లోనే కనిపిస్తున్నారు పరిసరాల సమస్యలతో ఆమె సతమతమవుతున్నారట

ఇన్నాళ్ళుగా ఆమె నిర్లక్ష్యం చేసిన పరిసరాల విషయంలో వచ్చిన మార్పు ప్రభావం ఆమె దుస్తుల్లో ప్రస్ఫుటమవుతోందంటున్నారు అనేకమంది

ఇటీవల శ్రీమతి థాచర్ 123 దేశాలతో ఒక సదస్సును ఏర్పాటు చేశారట భూమిఓజోన్ పొరకు ఏర్పడిన ముప్పుపై ఈ సదస్సు చర్చించింది కాలుష్యానికి కారణమైన లీడ్ ఫ్రీ పెట్రోలుపై తమ ప్రభుత్వం పన్ను తగ్గించిందని ఆమె ఉదహరించారు అంతేగాక థాచర్ ప్రసంగాలలో ఎక్కువగా ఆకుపచ్చదనం పైనే మాటలు దొర్లుతుంటాయని అంటున్నారు ఆకుపచ్చంటే అంత మక్కువెందుకో మరి!

మన మనవళ్ళు ముందు తరాల వారి జీవితానికి సంబంధించిన ముఖ్యమైన అవసరాలను మనం పరిష్కరించాలన్నారట శ్రీమతి మార్గరెట్ ఓజోన్ సదస్సులో

అన్వేషి

చెక్కలం విజయలక్ష్మి

(గత సంచిక తరువాయి)

నేను హైదరాబాదు నుండి వచ్చిన పది రోజుల తర్వాత ఒకనాటి ఉదయం శృతి ప్రత్యక్షమైంది

తనను చూసి ఆనందంతో నా మతి పోయింది తన చేతులు పట్టుకుని చిన్న పిల్లలా గింగిరాలు తిరిగాను శృతి కళ్ళు కూడా చెమ్మగిల్లాయి

మాట్లాడబోగా యిద్దరి కంఠాలూ మూగపోయాయి

మధ్యాహ్నం భోజనం చేశాక మేడపైన విశ్రాంతి తీసుకునే సమయంలో నా ప్రశ్నకు శృతి సమాధానం చెప్పింది

నేను చిరంజీవిగారిని పెళ్ళాడక ముందే రచయిత్రిని అంటే ఆయనకంటే ముందు రచనే నా జీవితంలో ప్రవేశించింది కానీ ఆయనకోసం ఆయనను పెళ్ళాడ్డం కోసం కుడి చేతితో రాయడాన్ని త్యాగం చేశాను ఎడమ చేతితో రాయాలనే నా ప్రయత్నం విఫలమయివుంటే దేవుడిచ్చిన ఆ వరం శాశ్వతంగా వదులుకున్నట్టే అయ్యేది కానీ నాకు అలవాటయిపోయింది

అమూల్యా! నీకు తెలుసు చిరంజీవిగారినీ ఆయన పిల్లలనూ నే నెంతగా ప్రేమించానో నేను రచయిత్రినైనా నాకు నా భర్త నా పిల్లలు నా సంసారమే ముఖ్యంగా భావించేదాన్ని ఆయన సంతోషం కోసం ఆయన తృప్తి కోసం రాత్రిం బవళ్ళూ గొడ్డులా కష్టపడి యింటిని అందంగా అద్దంలా వుంచుకునేదాన్ని అర్ధరాత్రి అపరాత్రి అనకుండా వచ్చే ఆయన స్నేహితులకు ఎంతో ఓపిగ్గా డిన్నర్లు అరేంజ్ చేసేదాన్ని నా సంసారం తప్పుల తడికలా వుండకూడదు ఆదర్శవంతంగా అందంగా వుండాలని ఎన్నో కట్టుదిట్టాలు చేసి నీ నా భేదం లేకుండా శిక్ష అమలుజరిపేదాన్ని

నో డౌట్ ఆయన కూడా నన్నెంతగానో ప్రేమించారు ఆరాధించారు నాలోని కళకు నా వ్యక్తిత్వాన్ని గౌరవించారు కానీ కానీ ఒకరోజేమయిందో తెలుసా?

ఆగిపోయింది శృతి ఆమె కళ్ళు నీటితో నిండిపోయాయి!

నా గుండెలో కలుక్కుమన్నట్టయింది ఓదార్పుగా శృతి భుజంమీద చేయి వేశాను

కొన్ని క్షణాలకు తనను తాను అదుపులోకి తెచ్చుకుంది శృతి

ఒకసారి ఆయన స్నేహితులతో బొంబాయి వెళ్ళారు వారం తర్వాత తిరిగి వచ్చారు అక్కడి విశేషాలు చెబుతూ నీకో ఫన్ చెప్పనా? అన్నారు

చెప్పండి అన్నాను

కోప్పడవు కదూ?

కోప్పడేదయితే తప్పకుండా కోప్పడతాను

నీవు కోప్పడినా ఫరవాలేదులే నీకు చెప్పకుండా మాత్రం వుండలేను భార్యా భర్తలు మధ్య రహస్యాలు వుండకూడదట! అన్నారు నన్ను చేతులతో చుట్టేస్తూ

ఆమాత్రం తెలుసుకున్నారు చాలు ఇక చెప్పండి

ఏమిలేదు అక్కడ హోటల్లో దిగామా? స్నేహితులు బలవంతం చేస్తే అసలు వదల్లేదు నీవు మగాడివి కావా? అన్నారు ఈమాత్రానికి నీ సతీవ్రతం భంగం కాదన్నారు మాకు మాత్రం మా పెళ్ళాల మీద ప్రేమ లేదా? అన్నారు

నాకు అర్ధమవుతూవుంది

నా కేమీ మోజు వుండికాదు వాళ్ళ బాధ పడలేక మందార మకరందాన్ని గ్రోలిన భ్రమరం గడ్డి పూల చెంతకు పోతుందా? జస్ట్ ఫర్

ఆపండి నా రక్తనాళాలు తెగేలా అరిచాను

ఆయన ఎంత నీచమైన పని చేశారో నా కర్ధమైంది ఎందుకలా చేయవలసవచ్చింది? నే నందంగా లేనా? రోగిష్టినా? మా మధ్య ప్రేమ లేదా? నే నందుబాటులో లేనా? ఏమిటి కారణం? అంత ప్రాణాంతకమైన కారణం ఏమీ ముందుకు రాలేదే! ఇదే తప్పు నేను చేసివుంటే స్నేహితుల బలవంతంమీద చేశానంటే జస్ట్ ఫర్ ఫన్ చేంజ్ అంటే ఒప్పుకుంటారా? క్షమిస్తారా? చేసిన నేరం చెప్పినంతమాత్రాన క్షమార్హమైపోతుందా? అలా అయితే ఖూనీకోరు కూడా చెప్పి ఖూనీ చేస్తాడు లేదా చేశాక చెప్తాడు అప్పుడు మనం వాణ్ణి క్షమించొచ్చా?

ఆయన చేసిన పాడుపని మా భార్యా భర్తల మధ్య వచ్చిన ఒక కలతగా నేను తలచలేదు మా మధ్యనున్న ప్రేమకు పట్టిన చీడగా మా ప్రేమ కలశంలో ఒలికిన విష బిందువుగా భావించాను

ఒక్కమాట కూడా మాట్లాడలేదు బాబును యెత్తుకుని బయటకు నడిచాను ఆయన ఖిన్న వదనంతో నిశ్చేష్టులై చూస్తూ వుండిపోయారు ఆయనకు తెలుసు నన్నాపే శక్తి తనకు లేదని

ఇదీ అమూల్యా జరిగింది నీ వనవచ్చు ఏ తప్పుకైనా క్షమార్హత వుంటుందని నిజమే కానీ ఆ తప్పువైపు తీసుకు వెళ్ళిన కారణాల సమంజసత్వాన్ని కూడా మనం చూడాలి అంత కొంపలంటుకుపోయే బలమైన కారణం అక్కడ ఏముంది? జస్ట్ ఫర్ ఫన్! జస్ట్ ఫర్ ఛేంజ్! నేను సహించలేకపోయాను అమూల్యా ఆయన చేసిన పని నా ప్రేమకు నా ఆరాధనకు నా స్త్రీత్వానికే అవమానంలా అనిపించింది అందుకే ఆయన నీడను కూడా సహించలేని అసహనంతో అందుకే నేను వెళ్ళిపోయాను

శృతి చేతుల్లో ముఖం దాచుకుంది

శృతీ! చిరంజీవిగారు చాలా పశ్చాత్తాపపడుతున్నట్టుగా వున్నారు మనిషి మనలో లేరు ఆయన చేసిన పొరపాటు క్షమించరానిదే కానీ యింత శిక్ష

ముఖం ఎత్తింది శృతి

అమూల్యా! అందరి దృష్టిలో నే నాయనకు శిక్ష విధించినట్టుగా కనిపించినా నిజానికి శిక్ష అనుభవిస్తున్న దౌర్భాగ్యురాలిని నేను ఓ వైపు ఆయన చేసిన అవమానపు కొలిమిలో గుండె కాలుతూ వుంటుంది మరోవైపు యింతచేసినా ఆయనకు దూరంగా వుండలేని బలహీనత గుండెమీద సమ్మెటదెబ్బలు

దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది శృతి

కొన్సేపు అయ్యాక అడిగాను అయితే నీవు యిప్పుడు మీ వాళ్ళ యింట్లో వుంటున్నావా?

లేదు ఈ దౌర్భాగ్య దేశంలో వివాహిత స్త్రీ పుట్టింట్లో వుంటే ఆమె కెంత గౌరవం వుంటుందో తెలియని దేముంది? అదృష్టవశాత్తూ నా రచనలకు వచ్చిన రెమ్యునరేషన్ రాయల్టీ చిరంజీవిగారు నా పేరున విడిగా బ్యాంకులో వేసేవారు ఆ డబ్బుతో

జరిగిన కథ –19: శృతి యింట్లో అమూల్య, మైనా అద్దెకుంటుంటారు శృతి యింటికి వచ్చి వెళ్తుండే తిక్కరక్ ప్రసాదరావుపై మనసు పడుతుంది అమూల్య చెడుతిరుగుళ్ళకు అలవాటు పడిన మైనా హత్య చేయబడుతుంది. తనకు సంబంధించిన పాతిక వేల రూపాయలు అమూల్యకు చెందేట్టుగా వ్రాస్తుంది మైనా మైనాను గతంలో ప్రేమించిన వ్యక్తి, సుచరిత తండ్రి తన బావేనని తెలుసుకొని ఆశ్చర్య పోతుంది అమూల్య. తన మనసులో మాట చెప్పేందుకు యింటికి అమూల్యను ఆహ్వానిస్తాడు ప్రసాదరావు. కామెర్ల వ్యాధి సోకి అమూల్య తల్లిదండ్రులు చనిపోతారు.

ఒ కుగ్రామంలో చిన్న పర్ణశాలలాంటి గూడు తయారు చేసుకున్నాను ముందు కాలమంతా రచనా వ్యాసంగంలోనే గడపాలనే నిర్ణయానికి వచ్చాను

పిల్లలు?

బాబు చిన్నవాడు నా దగ్గరే వున్నాడు వా డెక్కడవున్నా తండ్రి ప్రేమ కరువవుతుందనే లోపం ఒకటి తప్ప మా ఎదబాబు వాడి భవిష్యత్తు మీదీ ఏమీ ప్రభావం చూపదు పాప పెద్దది తండ్రి దగ్గర మాలిమి ఎక్కువ పైగా ఆడపిల్ల దాని భవిష్యత్తు



తండ్రి నీడనుంటేనే బాగుంటుందని నా అభి ప్రాయం అందుకే బేబీని ఆయన దగ్గరే వుండ నిచ్చాను ఆ తర్వాత ఎల్లల యిష్టం వాళ్ళు ఎవరు ఎక్కడ ఎవరి దగ్గరున్నా నాకు అభ్యంతరం లేదు

నిన్ను చూడాలని చాలా రోజులుగా అనుకుంటు న్నాను అమూల్యా నీవు హైదరాబాదు నుండి వచ్చేస వుంటావని యిప్పుడు వచ్చాను ఇంతకూ అక్కడి విశేషా లేమిటి? బేబి ఎలా వుంది?

బేబీ బాగానేవుంది వాళ్ళ నాయనమ్మగారు తాతగారు అక్కడే వున్నారు చిరంజీవిగ్గారే.

గాఢంగా నిట్టూర్చింది శృతి

శృతి నా దగ్గర రెండు రోజులుంది తన నిరసన వ్రతాన్ని విరమించుకొమ్మని ఎన్ని విధాలుగా-చెప్పినా వినలేదు

ఒద్దు అమూల్యా నాకు కావలసింది కేవలం భర్త సమక్షం భర్త వల్ల రక్షణ కాదు ఊహూ ! నీకు అర్ధంకాదు

వెళ్ళిపోయింది శృతి

* * * * * *

ప్రియమైన అత్తయ్యా

నమస్సులు ఈ ఉత్తరం నీకు మిక్కుటమైన ఆవేదనైనా కలిగించవచ్చు మితిమీరిన ఆనందమైనా కలిగించవచ్చు నేను నిన్ను కొంతవరకు అర్ధం

చేసుకున్నదే నిజమైతే రెండవదే జరగవచ్చని అనుకుంటున్నాను

నేను ఇంటర్ ముగించే వరకూ కేవలం పాఠ్య గ్రంధాలే అధ్యయనం చేశానని చెప్పవచ్చు ఆ తర్వాత ముఖ్యంగా మీ వూరికి మొదటిసారిగా వచ్చాక మీతో మొదలై మనుషుల్ని అధ్యయనం చేసే అవకాశాలు కలిసవచ్చాయి మీ వూరికి వచ్చినప్పుడు నేను పూర్తిగా అనుభవరహితురాలిని సరిగ్గా చెప్పాలంటే అప్పటికి నాది అమెచ్యూర్ మైండ్ అప్పటి నుంచీ నేను వివిధ రకాల మనుష్యుల్ని మనసుల్ని పరిశీలిస్తూ వచ్చాను ఈ పరిశీలనలు స్వయంగా కలిగిన అనుభవాలు క్రమేణా నా ఆలోచనా క్రమంలో మార్పును తెచ్చాయి ఒక్కో విషయాన్ని చూసే కోణాలు మారుతూ వచ్చాయి ఉదాహరణకు ఎవరైనా అందమైన మగవారు కనిపిస్తే వూపిరాడని వుద్వేగంతో కొట్టుకులాడేదాన్ని ప్రేమిస్తున్నానా ఏమిటి? అని నాలో నేనే మధనపడేదాన్ని రానురాను ఆ దృక్పధం మారిపోయింది అది కేవలం సౌందర్యం పట్ల సహజమైన ఆకర్షణ ఆసక్తి తప్ప మరేమీ కాదని అర్ధం చేసుకున్నాను ఆ వుద్వేగం మధన కూడా తగ్గుతూ వచ్చాయి మోజు ఆకర్షణ పవిత్రమైన ప్రేమ – ఈ అన్నింటి మధ్య నున్న సూక్ష్మంగా కనిపించే బ్రహ్మాండమైన తేడాలను తెలుసుకున్నాను అయితే నేను తెలుసుకోవలసినవి తెలుసుకునేసరికి నాకు వుండవలసనవి ఏవీ వుండకుండా పోయాయి

కానీ అత్తయ్యా నీ వన్నట్టు జీవితం ఎడల ఆసక్తి పెరగడానికి మమతలు మమకారాలు అవసరమే అయితే ఒక్కోసారి అవి అందీ అందకుండా పోతాయి అయినంత మాత్రాన మనిషి జీవితం పట్ల అభిరుచిని ఆసక్తిని కోల్పోవలసిన అవసరం లేదని నా అభిప్రాయం దేవుడు మనకు ఈ జీవితాన్ని యిచ్చింది కేవలం ప్రేమలు అబిమానాలు మనం పొందడానికే కాదు మనం కూడా యితరులకు పంచి యివ్వడానికి

అత్తయ్యా! నేను ఒక్క నిన్ను తప్ప అందర్నీ పోగొట్టుకున్నాను ఒంటరిగా ఏకాకిగా ఏ మమకారాలకూ అభిమానాలకూ నోచుకోక దిక్కులేని దానిలా వున్నాను అందర్నీ పోగొట్టుకుని మానసకంగా జబ్బుపడి వున్న నా కిష్టుడు ఎంతో ప్రేమ కావాలి ఎంతో ఆదరణ ఆత్మీయత కావాలి అయితే అవి కావాలనుకునేముందు నేను కూడా వానిని యితరులకు పంచి యివ్వాల్సి వుందనే జ్ఞానం యిన్నాళ్ళూ నాకు లేకపోయింది నా కంటే అభాగ్యులు నా కంటే అనాధలు ఎందరు లేరు ఈ లోకంలో!

నాకు అమ్మ కావాలి నాకు అమ్మ కావలసనట్లే అమ్మకూ మరొక ఆత్మీయురాలు కావలస వుందనే సత్యాన్ని చాలా ఆలస్యంగా తెలుసుకున్నాను అలాగే నాకు ఒకరి ప్రేమ అప్యాయత కావాలని ఎంతగా తపిస్తున్నానో నా నుంచి మరొకరికి ప్రేమ అప్యాయత పొందే అవకాశం యివ్వవచ్చుకదా అని యిప్పుడాలోచిస్తున్నాను

అత్తయ్యా, నేను చాలా రోజులుగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాను ఈ నిర్ణయానికి రావడానికి యిన్ని రోజులు తీసుకున్నందుకు సిగ్గుపడుతున్నాను కూడా అయితే జీవితంలో అందర్నీ పోగొట్టుకున్న విరక్తితో నేనీ నిర్ణయానికి రాలేదు ఎవరూ నాకు కాకుండా పోయారు ఆ అక్కసుతో ఎవరికీ నేను కాకుండా పోవాలనుకోవటం అవివేకమే అవుతుంది పశు పక్షి ఫల పుష్పాదులు కూడా యితరుల వుపయోగంలోనూ ఇతరుల సేవలోనూ పుట్టి గిట్టు తూండగా మనుషులమై వుండీ మన వుపయోగం మనకే వుండాలి అనే కుళ్ళుతో మన చుట్టూ గిరిగీసుకోవడం సిగ్గు చేటైన విషయంగా అనిపిస్తోంది అందుకే మీ వూరి పక్కన కొండమీద వున్న కుష్టు రోగుల సేవా సదనానికి సేవికగా రావాలని నిర్ణయించుకున్నాను నేను డాక్టర్ని కాదు నర్సునూ కాదు అయినా అమాయకులు అభాగ్యులు ఎవరి ఆదరానికీ నోచని శాపగ్రస్తులు అయిన ఆ రోగుల పరిసరాలలో కసువు చిమ్మటానికి అవకాశం కలిగి ఆ పని తాలూకు యిబ్బందినైనా నేను తొలగించగలిగినట్లయితే నా జన్మ ధన్యమయినట్లే నేను భావించగలను

మొదటిసారిగా మీ యింటి డాబాపై నుండి ఆ సేవా సదనాన్ని తిలకించి నీవు చెప్పిన దయనీయ గాథ విన్నపుడే ఆ రోగులపట్ల అన్ని నిదులు సమకూర్చబడి కూడా సేవ చేసే మనుష్యులు కరువైన వారి దీన స్థితి పట్ల నా మనసు కరుణతో కరిగిపోయింది అయితే అప్పట్లో వారికి నే నెందుకు వుపయోగపడకూడదన్న ఆలోచనగానీ అసలు నేను వుపయోగపడగలనన్న ఆలోచనగానీ రాలేదు ఆ తర్వాత నేను మీ వూరికి వచ్చినప్పుడెల్లా ఆ రోగుల విషయంలో నా మనసులో మధన జరుగుతూనే వుంది ఇన్నాళ్ళ తర్వాత యిప్పటికి ఆలోచనలు క్రమబద్ధంగా అమరుకుని ఒక రూపానికి వచ్చి నన్ను ఆశ్చర్యపరిచాయి నిజమే అక్కయ్యలు ఆశిస్తున్నట్టుగా నే నెందుకు ఆత్మహత్య చేసుకోవాలి? బంధువులు ప్రోత్సహిస్తున్నట్టుగా నే నెందుకు నా కాసక్తి లేని పెళ్ళి చేసుకోవాలి? జీవితం అంటే కేవలం సామాన్య సంసారం అయినవారి ఆత్మీయత

ఆదరణ. సుఖ భోగాలు మాత్రమేనా? పక్కవారి సుఖ శాంతుల్ని గురించి ఆలోచించటం, ఇతరుల నిస్సహాయతను గురించి పట్టించుకోవటం, మన కేంతు నిస్వార్థ సేవను అందించటం కూడా జీవితమే. ముఖ్యంగా బాధలు, కష్టాలు, కన్నీళ్ళు ఎంత ఎక్కువైతే అంతగా జీవితం పట్ల ఆసక్తి పెంచుకుంటూ పోవటమే జీవిత కర్తవ్యం. ఎందరు అయిన వాళ్ళని పోగొట్టుకుంటామో, అంతకు వెయ్యి రెట్లు యితరుల్ని అయినవాళ్ళుగా భావించటమే జీవిత న్యాయం.

అత్తయ్యా, నేను మనుషుల వూపిరి లాంటి రాగ ద్వేషాలను గమనించాను. స్వయంగా అనుభవించాను. కోపాన్ని, ద్వేషాన్ని, అసూయను, పగను, స్వార్థాన్ని, మమతను, మమకారాన్ని, అభిమానాన్ని అన్నీ చూశాను. అయితే అవన్నీ ఆ అనుభవాల సొంతదారుల్ని నాశనం చేశాయి. నష్టం కలిగించాయి. ఈ ప్రపంచంలో పరస్పరం యిచ్చి పుచ్చుకో తగినవి, విశ్వాన్ని శాంతిమయం చేసేవి ప్రేమ తత్వం, మానవత్వం మాత్రమే.

ఇవన్నీ నీకు తెలియవని కాదు. మొదట్నుంచీ నా ఆలోచనా పథంలో కర దీపికగా నిల్చి, నా అభిప్రాయాల్లో పాలుపంచుకుంటూన్న దానివి. నా ప్రతి అనుభూతి, ఆలోచన నీతో పంచుకుంటేనే గాని నాకు తృప్తి లేదు. అంతే.

మీ అత్తగారు పోయారని తెలిసింది. ఈమధ్య మన యిల్లు అమ్మిన విషయం నీకూ తెలుసనుకుంటాను. ఆ సందర్భంగా యిక్కడికి వచ్చిన అక్కయ్యలు నీ వైరాగ్యం గురించి మాట్లాడుతూ 'మీ అత్తయ్య కిప్పుడు ఏ బంధాలూ లేవు. తప్పకుండా కాశీకి వెళ్ళిపోతుంది. ఆమె మనశ్శాంతికి అదే తగినచోటు' అని అన్నారు. నేనేమీ అనుకోవటం లేదు. నీ అభిప్రాయాలు ఉత్తరం రాయి. అక్కయ్యల అభిప్రాయమే నీ అభిప్రాయం అయితే నేను అక్కడికి వచ్చేదాకా ఆగు. నిన్ను కలిసి, నీతో మాట్లాడి, నీ ఆశీస్సు తీసుకునే నేను సేవాసదనానికి వెళ్ళిపోవాలి. ముఖ్యంగా అనుకోకుండా నా జీవితానికి తీగలా అల్లుకుపోయిన ఒక పాప నాకుంది. ఆ పాపను నాతోపాటే తెచ్చుకుంటాను. ఆ పాప నాతోపాటు కొండక్రింది క్వార్టర్స్‌లో వుండటానికి, పాప చదువుకోటానికి ఏమైనా అవకాశాలున్నాయా? ఈ విషయంలో నీ సలహా, తోడ్పాటు నాకు కావాలి.

నేను వారం రోజుల్లో హైదరాబాదు వెళ్ళి పాపను తీసుకుని సరాసరి రామాపురం వస్తాను. వీలైతే ఆ వారం లోపల నాకు అందేలా వుత్తరం రాయి.

నీ కోడలు,
అమూల్య

(ఇంకా వుంది)



నేత్ర వ్యాధులు - చికిత్సలు



డాక్టర్ బి. సుబ్బారావుతో యింటర్వ్యూ

● కళ్ల కలకలు ఎందుకు వస్తాయి? వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి?

జవాబు కళ్ల కలకను కంజెక్టివైటిస్ అంటాము ముఖ్యంగా రెండు రకాలు వున్నాయి

ఎ అక్యూట్ కంజెక్టివైటిస్ వుదా బాక్టీరియా వైరస్ క్రిముల వలన వస్తుంది బిక్రానిక్ కంజెక్టివైటిస్ ఉదా ఇది ఎక్కువ మందిలో ట్రికోమా క్రిముల వలనే వస్తుంది

బాక్టీరియల్ కంజెక్టివైటిస్‌కు వీలయితే కల్చర్ అండ్ సెన్సిటివిటీ పరీక్ష చేయించి అందుకు అనుగుణంగా కంటిచుక్కల మందు ఆయింట్ మెంట్ వాడాలి ఈ ఎటెస్ట్ పలితం వచ్చేవరకు వేచి వుండక బ్రాడ్‌స్పెక్ట్రమ్ ఆంటిబయాటిక్ చుక్కల మందు, ఆయింట్‌మెంట్ వాడాలి మందులు వాడకపోతే ఒక్కోసారి ఈ కళ్లకలక వలన కంటిపాప అయిన కార్నియా మీద అల్సర్ ఏర్పడే ప్రమాదమున్నది

వైరల్ కంజెక్టివైటిస్ ఇది సాదారణంగా ఒకే కాలములో చాలా ఎక్కువమందిలో వస్తూవుంటుంది ఎపిడమిక్ కంజెక్టివైటిస్ అంటుంటాము ఒకటి లేక రెండు వారాలలో చాలా మందిలో తగ్గిపోతుంది వైరల్ క్రిములను అరికట్టడానికి పూర్తిగా సరిఅయిన మందులు లేవు ఈ కళ్ల కలకలో బాక్టీరియా క్రిములు చేరి సూపర్ ఆడెడ్ఇన్‌పెక్షన్ వుంటుంది అందువలన అంటీబయాటిక్ చుక్కల మందు ఆయింట్‌మెంట్ వాడటం మంచిది అలాగే కంటి ఎర్రదనం తగ్గేందుకు డికోన్‌జెస్టివ్ ఐడ్రాప్స్ వాడటం మంచిది

క్రానిక్ కంజెక్టివైటిస్ ఇది ముఖ్యంగా ఎక్కువగా ప్రయాణం చేసేవారిలో ను స్కూల్స్ కాలేజి స్టూడెంట్స్‌లోను వుంటుంది కళ్లు అప్పుడపుడూ ఎర్రపడటం గ్రుచ్చుకుంటూ వున్నట్లు వుండటం ఒక్కోసారి కొద్దిగా పుసులు కట్టడం వెలుతురులో సరిగా చూడలేక పోవడం మొ నవి వుంటాయి వీరికి సూల్ఫా మందులు టెట్రాసైక్లిన్ మందులు వాడితే కొంత ఫలితముంటుంది

తీసుకోవలసిన జాగ్రత్తలు

అన్ని రకాల కళ్ల కలక వున్న వారు కంటి శుభ్రత పాటించటం చాలా మంచిది కళ్లను ముఖమును రోజుకు కనీసం 4 సార్లయినా మంచినీటితో శుభ్రపరచాలి టవల్ కర్చీప్ సబ్బు మొదలయినవి ఎవరివి వారు ప్రత్యేకంగా వాడుకోవాలి ఎపుడంటే అప్పుడు మురికిగా వున్న చేతులతో కళ్లను రుద్దకూడదు అద్దాలు వాడేవారు కనీసం రెండురోజుల కొకసారి అయినా సబ్బు నీటితో శుభ్ర పరచడం వలన అద్దాలకు ప్రేముకు వున్న దుమ్ము దూళి చెమట ఆయిల్ పోతాయి అలాగే తలస్నానం కూడా వారానికి రెండు సార్లయినా చేసి చుండ్రు మొదలయినవి లేకుండా చూసుకోవాలి పడుకునే దిండు కవర్లు కూడా తరచూ మారుస్తూ వుండాలి వేరే వాండ్ల కంటి అద్దాలు వాడకూడదు చాలా ఎక్కువగా కళ్లకలక వున్నప్పుడు ఆఫీసుకు సెలవు పెట్టి రెస్ట్ తీసుకొనడమే మంచిది మిగతా వాండ్లకు రాకుండా కొంతవరకు నివారించవచ్చును ప్రయాణాల్లో బస్సుల్లో కాని రైల్లో కాని ఎక్కడంటే అక్కడ కంటి పుసులను రుద్దకూడదు ఆ క్రిములు మిగతా వాండ్లకు చేరే అవకాశము వున్నది

● కళ్ళు కలిగినపుడు చనుబాలు వేస్తారు? అలా వేయవచ్చా??

జవాబు చనుబాలు కాని ఒకోసారి నెయ్యి ఆయిల్ కాని వేస్తూ వుంటారు వెయ్యకుండా వుంటే మంచిది

● చిన్న చిన్న కంటి జబ్బులకు బజారులో ఏదో ఒక ఆయింట్‌మెంట్ చుక్కలమందు కాని వాడుతుంటారు అలా వాడుకోవచ్చా?

జ బజారులో దొరికేటువంటి మందులు కంటి స్పెషలిస్ట్ సలహా లేకుండా వాడకూడదు కార్టికోస్టరాయిడ్ కలిసవున్న మందులు ఎప్పుడంటే అపుడు ఎక్కువకాలం వాడుటవలన నీటికాసులు (గ్లాకోమా) శుక్లాలు రావచ్చు అలాగే కొన్ని అంటీబయాటిక్స్ వాడటం వలన కొన్నాళ్ళకు అవి పనిచేయకుండా పోయి సూపర్ ఆడెడ్ ఇన్‌ఫెక్షన్ కూడా రావచ్చు ఒకోసారి మనం చిన్న జబ్బు అనుకొన్నదే ఒకోసారి అది తీవ్రమైన జబ్బుకూడా అయివుండవచ్చును అందువలన నేత్ర వైద్య నిపుణుని దగ్గర చూపించుకొని అందుకు అనుగుణంగా మందులు వాడటం చాలా మంచిది



●●

డా సుబ్బారావు కర్నూలులో ఎం బి బి యస్ చేశారు న్యూఢిల్లీలోని ఆలిండియా యిన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సు సంస్థలో ఎం డి చేశారు అటు తర్వాత అక్కడే మూడు సంవత్సరాలు రిజిస్ట్రార్ గా పని చేసి కంటి శస్త్ర చికిత్స లో మరింత ప్రావీణ్యం కోసం జపాన్ వెళ్లి శిక్షణ పొందారు ప్రస్తుతం విజయవాడ సూర్యారావుపేటలో యస్ కే నేత్ర వైద్యశాల స్థాపించి ప్రాక్టీసు చేస్తున్నారు

●●

● శుక్లాలు అంటే ఏమిటి?
● తలనొప్పి వస్తే కంటి పరీక్ష అవసరమా?



● కట్టెల పొయ్యిలో పనిచేసేవారికి ఆ పొగవలన ఎమ్మైనా కంటి జబ్బులు వస్తాయా?

జ కొంతమందిలో ఆ పొగవలన క్రానిక్ కంజెక్టివైటిస్ వచ్చే అవకాశమున్నది చాలా ఎక్కువ వేడి ఎక్కువకాల ముంటే శుక్లాలు తొందరగావచ్చే అవకాశాలు కొద్దిగా ఎక్కువ

● కంటిలో నలకలు పడినప్పుడు ఎమిచేయాలి? నాలుకతో వీటిని తీస్తుంటారు దానివలన ఎమ్మైనా ప్రమాదాలున్నాయా?

జ కంటిలో నలకలు పడినపుడు వెంటనే కళ్ళు రుద్దకూడదు అలా రుద్దడంవలన నలక రాపిడికి కంటిపాప అయిన కార్నియా మీద పొరలు దెబ్బతిని పుండు ఎర్పడే ప్రమాదమున్నది అంతేకకుండా ఇన్ఫెక్షన్ కూడా తొందరగా వ్యాప్తి చెందవచ్చును అంతేకాకుండా నలక కొద్దిగా లోపలి పొరలలోకి వెళ్ళవచ్చును ముందుగా నీటితో శుభ్రం చేయడం వలన చాలా వరకుపోతాయి నీటి ద్వారా రాకుంటే తేమగావున్న పరిశుభ్రం అయిన దూదితో తీయవచ్చును ఒక చిన్న అగిపుల్లకు మందులేని చివర కొద్దిగా దూదిని చుట్టి మంచినీటితో తడిపి నలక వున్నచోట నిదానంగా జాగ్రత్తగా మెల్లగా తీయవలెను అపుడుకూడా రాకపోతే కంటి స్పెషలిస్ట్ దగ్గరకి వీలయినంత తొందరగా వెళ్ళి నలకను తీయించుట మంచిది

నాలికతో కంటలోని నలకను తీయించుట చాలా ప్రమాదం దానివలన ఇన్ఫెక్షన్ వచ్చి కండ్లకలక కంటిపాపమీద పుండు మొ నవి రావచ్చును

● వెల్డింగ్ పనులు చేసేవారికి తరచుగా కళ్ళ మంటలు వస్తుంటాయి వీరికి క్రమేణా ప్రమాదం సంభవించడానికి అవకాశమున్నదా?

జ వెల్డింగ్ చేసేవారికి చేస్తున్నపుడు చూసేవారికి కూడా కంటి ప్రమాదం సంభవించవచ్చును. ముఖ్యంగా ఫోటో ఆప్తాల్మియా అనే జబ్బు వస్తుంది దీనివలన కళ్ళ మంటలు లోపల గుచ్చుకొంటున్నట్లు ఇసుక పడినట్లు వుంటుంది వెలుతురు చూడలేరు విపరీతమైన నొప్పి కంటి రెప్పలు కూడా ఒకోసారి ఉబ్బిపోతాయి అర్జంటుగా యిటువంటివారికి ట్రీట్‌మెంటు అవసరం కంటిపాపపొరలు వెల్డింగ్ నుండి వెలువడే కాంతికిరణాలకు వేడికి దెబ్బతిని యిలా జరుగుతుంది వెల్డింగ్ చేస్తున్నపుడు ప్రొటెక్టివ్ గ్లాసెస్ వాడటం మంచిది చాలాకాలం వెల్డింగ్ చేసేవారికి కాటరాక్ట్ కూడా తొందరగావచ్చే అవకాశమున్నది

● సూర్యగ్రహణం చూడటం వలన కంటికి ఎలాంటి ప్రమాదం వస్తుంది?

జ సూర్యగ్రహణం తదేకంగా కొద్దినిమిషాలు చూడటం వలన కంటి చూపు కేంద్రమైన మాక్యులా దెబ్బతిని ఒకోసారి కంటి రెటీనా పొరమీద రంధ్రాలు కూడా ఎర్పడి చూపు తగిపోతుంది ఒకోసారి ఎన్ని మందులు వాడినా ఆ చూపు తిరిగి రాకపోవచ్చును మామూలు సూర్యున్ని కూడా తదేకంగా చూడకూడదు సూర్య నమస్కారములు మొ నవి చేసేవారు కూడా సూర్యుని చూస్తూ నమస్కారాలు చేయకూడదు

● తలనొప్పికి కంటి జబ్బుకు సంబందమున్నదా?

జ తలనొప్పి వస్తున్నవారిలో దాదాపు నూటికి 60 మందికి పైగా కంటికి సంబందించిన కారణాలు వుండవచ్చును చిన్నవారిలో ముఖ్యంగా రిఫ్రాక్టివ్ ఎర్రర్స్ (దృష్టి దోషములు) వలన జరుగవచ్చును. మయోపియా వలన తలనొప్పి వస్తుంది. అలాగే హైపర్ మెట్రోపియా (ప్లస్ పవర్) వున్నవారికి కూడా తలనొప్పి వస్తుంది. కొంతమందికి చదివేటపుడు మాత్రమే వస్తుంది. కొంతమందికి ఎండలోకి పోయివచ్చిన తరువాత, కొంతమందికి సినిమా చూసినపుడు వస్తూ వుంటుంది. కొంతమందికి ఎల్లవేళలా తలనొప్పి వుండవచ్చును తలనొప్పి మందులు వాడినపుడు తగ్గుతుంది కాని మరలా వస్తూ వుంటుంది. కంటి పరీక్ష చేయించుకొని సరిఅయిన పవరు గల అద్దాలు క్రమముగా వాడితే చాలామందిలో తలనొప్పి తగ్గిపోతుంది.

మధ్యవయసు వున్నవారిలో (40 సం.లు తరువాత) తలనొప్పికి కారణం చత్వారం అయివుండవచ్చును. అంతేకాకుండా తలనొప్పి వచ్చే కొందరికి నీటికాసులు లేక నీటి శుక్లాలు కూడా కారణం అయివుండవచ్చును. గ్లాకోమా అనేది చాలా తీవ్రమైన కంటి జబ్బు. సరిఅయిన ట్రీట్‌మెంట్ తీసుకోకపోతే ఒకోసారి చూపు పూర్తిగా దెబ్బతిని పోవచ్చును అలాగే కొంతమందికి కంటి కండరాల పవరు యొక్క సమతుల్యస్థితిలో కొద్దిగా తేడా వచ్చినా కాని తలనొప్పి రావచ్చును కన్వర్జెన్స్ ఇన్‌సుఫిషియన్సీ అని దీనిని అంటాము

అలాగే యింకా అనేక కారణాలవలన తలనొప్పి వచ్చే అవకాశమున్నది

● కళ్ళద్దాలు వాడితే దృష్టిదోషం అంతటితో ఆగుతుందా?


జ కళ్ళద్దాలు వాడటంవలన యిక పెరగకుండా వుండటం అనేది జరగదు అద్దాలు వాడినా వాడకపోయినా కొంతమందిలో పవరు పెరగవచ్చును కొంతమందిలో పెరగకుండా అలాగే వుండవచ్చును ఇది ప్రతి మనిషి యొక్క శరీర తత్వాన్నిబట్టి వుంటుంది కాంటాక్ట్ లెన్సులు వాడటంవలన కూడా పవరు పెరగకుండా ఆగిపోదు

● శుక్లాలు (కాటరాక్ట్) అంటే ఏమిటి? అవి ఎందుకు వస్తాయి? దాన్ని నివారించుకోవచ్చా?

జ. కంటిలో వున్న లెన్స్ పారదర్శకత్వం తగ్గిపోవడాన్ని శుక్లం అంటారు ఇవి కొందరిలో తెల్లగాను (కార్టికల్ కాటరాక్ట్) కొందరిలో గోధుమరంగుగాను (న్యూక్లియర్ కాటరాక్ట్) ఇంకా కొందరిలో లెన్స్ వెనకభాగములోను (పోస్టీరియర్ సబ్ కాప్సులార్ కాటరాక్ట్) వస్తాయి ఒక్కొక్కరి శరీర ప్రత్యేకధర్మాన్నిబట్టి కొందరిలో తొందరగాను కొందరిలో నిదానంగాను ముదురుతాయి కాటరాక్ట్ ఎందుకు వస్తుందో అన్నదానికి ప్రస్తుత విజ్ఞానానికి యింకా ఖచ్చితమయిన కారణాలు పూర్తిగా తెలియవు అందువలననే కాటరాక్ట్ రాకుండా నిరోధించడానికి ప్రస్తుతానికి సరియైన పద్ధతులు లేవు. కాటరాక్ట్ ఎన్నిరకాల మందులు వాడినాకాని కరిగిపోదు చూపు ఎప్పుడైతే తగ్గిపోయి తన దైనందిన కార్యక్రమాలు చేయుటకు కష్టంగ వుంటుందో అపుడు ఆపరేషన్ చేయించుకోవచ్చును కాటరాక్ట్ పూర్తిగా ముదిరేంత వరకు ఆగవలసిన అవసరం లేదు కాటరాక్ట్ ఆపరేషన్ అయిన తరువాత చాలామందికి చూపు బాగా వచ్చే అవకాశమున్నది స్పెషలిస్ట్ ద్వారా ఆపరేషన్ చేయించుకొనుట చాలామంచిది

—ఇంటర్వ్యూ: టి. ఎస్. రావు

సంబరం



నరకం లాటి షెడ్డు లోంచి–
రోడ్డు మీదకి చెట్టు కిందకి
వొచ్చేటప్పటికి–
నూకరాజుకి హాయిగా
అనిపించింది

వేడిలోంచి బయట పడిన – వాడికి
ఆ చెట్టు నీడ ఎంతో చల్లగా అనిపించింది
పనిలోంచి బయట పడిన – వాడికి
ప్రాణం తెరిపిన పడ్డట్టు విశ్రాంతిగా అనిపించింది

చెట్టు నీడన రోడ్డు వార జరుగుతున్న అర్బీకాయలాట వాడి కెంతో అందంగానూ ఆకర్షణీయంగానూ కనిపించింది

వాడు– ఆగిపోయాడు

ఆట వేపు చూడసాగాడు

రంగురంగుల గోళీలు గాజు గోళీలు అటూ యిటూ చిన్న ఎల్లల్లా చిందరవందరగా ఎరుగెడుతుంటే గునగునా దొర్లుతూంటే– వాడికి గొప్ప ఆనందమయింది

ఎప్పుడూ పెద్దవాళ్ల మధ్యే ఉండేవాడికి ఆడాడుతున్న తన యీడు వారిని చూసేసరికి ఉత్సాహం పెల్లుబికింది ఆడుతున్న నలుగురూ ఎనిమిదీ – పదేళ్ల మధ్య వయసు కుర్రాళ్లే నూకరాజు వయసు తొమ్మిది ఐతే ఆ విషయం వాడెన్నడో మరిచి పోయాడు ఊహ౦ పరిస్థితులూ మనుషులూ పాడిని – వాడి వయసుని గుర్తుంచుకో నివ్వకుండా వొచ్చాయి

ఇప్పుడు మాత్రం – తన వయసు వాళ్లు నలుగురూ ఆడుతున్న గోళీలాటను చూస్తూంటే

మబ్బుల లోంచి చందమామ లాగ వాడిలో బాల్యం బయట పడింది బాలస్వాతు క్రీడాసక్తతానాడడం లేక పోయినా ఆట చు స్తూనే వాడు అపరిమితానందం చెందసాగాడు

గోళీలాట చూస్తూ తనని తానే మరచిపోయాడు అంతవరకే అయితే బాధ లేకపోను ఎందుకంటే వాడు తనని తానెప్పుడో మరచిపోయాడు

వాడు– అమ్మని మరిచి పోయాడు అమ్మమాట మరచి పోయాడు

ఉదయం – పనికి బయలు దేరుతూంటే

నూకరాజూ! ఎలిచింది కన్నమ్మ

ఏటమ్మా? ఆగి అడిగాడు

మరేటి నేదు ఇయాళ సంబరం మెల్లగా అంది

ఓహో!

సంబరం నాడేనా ఉప్పు సేపలు తినాలనుంది నువ్వు మరింత కష్టపడి పన్జేస రాత్రి వారినే కాని ఎదుటి వారిని పట్టించుకునే వెసులుబాటు తక్కువేమో బీదరికం మనిషి స్వార్థాన్ని పెంచుతుందేమో

అలాగే అన్నాడు వాడు పెద్ద ఆరిందాలా

మరో నాలుగడుగులు వేశాడు రోడ్డు మీదకు వొచ్చాడు

నూకా!

ఏటయ్యా?

ఇయాళ సంబరం కదరా రేతిరికి ఎక్కువ సుక్కేసుకోవాల సంబరం చేసుకోవాల రోజులా రెండ్రూపాలు చాలవు ఐదేనా యివ్వాల ఎలా తెస్తావో మరి కష్టపడి ఎక్కువ పన్జెయ్

అలా అనడాని కప్పలస్వామికి సిగ్గెయ్యలేద పౌరుష మెయ్యలేదు ఎందుచేత నంటే కోరిక బద్ధకానికీ సిగ్గూ శరమూ ఉండవు

అప్పలస్వామి కయిదు పదుల వయసుంది అంతకుతగ్గ బలమూ ఉంది చీకటడిందో చీకులు తింటూ కల్లు తాగాలనే నియమమూ ఉంది

రొచ్చేటప్పుడు మర్రొండు రూకలు ఎక్కువ తేవాలి


తొమ్మిదేళ్ల కొడుక్కి అలా చెప్పడానికి– నలభై ఏళ్ల కన్నమ్మకి జాలెయ్యలేదు బాదెయ్యలేదు

కన్నమ్మకంతే ఓ సారి గుడ్లు తినాలనిపిస్తుంది మరోసారి పీతలు ఇంకోసారి నెత్తళ్లు ఆమెకు జిహ్వా చాపల్యం ఎక్కువ ఇష్టాలెక్కువ కన్నమ్మ నూకరాజుకి అమ్మ అయినా ఆమెకు తన యిష్టాలే కాని వాడి యిష్టాలూ కష్టాలూ జ్ఞాపకం రావు వొచ్చినా పటించుకోదు పేదరికంలో – వరు!

ఇచ్ఛాపురపు రామచంద్రం

లేనిదల్లా - పనిచేసి సంపాదిద్దామనే బుద్ధే కోతికి కొబ్బరికాయ దొరికినట్లు అతనికి కొడుకు దొరికాడు ఆ కొడుక్కి పని దొరికింది అంతే

కష్టపడి కొడుకుని కన్నదెందుకు? ఇలా కాలుమీద కాలేసుకుని కల్లుతాగుతూ కూర్చుందామనే నాకేటి లోటు? కొడుకున్నాడు"



అనడం మొదలు పెట్టాడు నూకరాజుని ఎనిమిదో యేటనే పనిలో చేర్పించిన దగ్గర్నుంచి పగలల్లా పన్జేసి రోజు కారేఁడ్రూపాయలు తెచ్చే కొడుక్కి పట్టుమని పదేళ్లయినా లేవే అని ఎన్నడూ ఆలోచించడు వాడికి మంచితిండీ చదువూ యివ్వాలన్న యోచనకి తావివ్వడు వాడి బాధ్యత తనే వహించాలి తప్ప తన బరువునీ వాడి భుజం మీద వేసే వయస్సు కొడుక్కి గాలేదింకా అని గుర్తించడు

నూకరాజుని పనిలో పెట్టడ మేమిటి తను స్వచ్ఛందంగా పని మానేశాడు కల్లుతాగడం చుట్ట కాల్చడం ఊరి మీద బలాదూరు తిరగడం - యివి మాత్రం తప్పకుండా చేస్తున్నాడు కొడుకు వయసెంతయితే ఏం? వాడెంత కష్టపడితే ఏం? వాడి భవిష్యత్తెంత భగ్నమయితే ఏం? వాడు రోజు కారేఁడ్రూ పాయలు తెచ్చి పోస్తున్నాడు రోజు గడిచిపోతూంది చాలు అనుకుంటాడు కృషితో నాస్తి దుర్భిక్షం వంటివి వాడికి తెలియవు తెలుసుకోడు

ఇయాళ నాకయిదివ్వాల మరిసిపోకు మళ్లీ జ్ఞాపకం చేశాడు నిజానికది - వాడి బాధ్యతను పెంచడం

అలాగే అని తొందరగా నడవ సాగాడు నూకరాజు మనసులో లెక్కలు వేసుకుంటూ మజ్జాన్నం కూడు కింటికి రాకుండా పన్జేస్తే చురుగ్గా చేసుకుపోతే పర్లేదు అమ్మడిగినదీ అయ్యడిగిందీ యివ్వొచ్చు

నంబరమని కాబోలు - పని ఎక్కువగా ఉంది

అదనంగా ఐదు సంపాదించాలనే బాధ్యత లేకపోతే అయ్యచేతా అమ్మ చేతా దెబ్బలు తినాలన్న భయం

అవి చాలవన్నట్లు

నూకా చూశావ్‌గా ఎంత ఎనుందో! చురుగ్గా చెయ్యాలి నీదేపూచీ అని యజమాని కూడా పూచీ పెట్టేశాడు వాడి నెత్తిమీద ఆ పసివాడి గుండెల మీద

అదనపు సంపాదన మీద కాంక్ష యజమాని

అప్పగించిన పూచి బాధ్యత వయసు

చకచక పని చేయసాగాడు వాడికి కొలిమి వేడి తెలియడం లేదు అలసట తెలియడం లేదు కాలం గడవడం లేదు ఆకలి ఉండ లేదు తెలుస్తున్న దొక్కటే పని యజమాని అప్పుడప్పుడు వొచ్చి వాడి పని చూసి పోతున్నాడు తృప్తిగా తల పంకిస్తున్నాడు

నూకరాజు చేసే పనికి న్యాయంగా ఐతే రోజుకి కనీసం యిరవై యివ్వాలి పనికి తగిన ప్రతిఫలం అది కాని తొమ్మిదేళ్ళ కూలవెధవకంత యిచ్చేస్తే యింకేమన్నా ఉందా! వాడి వయసు కార్మికులకంటే ఎక్కువ, బాగా పన్జేసిన నాడు ఒకటో రెండో అదనంగా యివ్వడం లేదూ? అనుకునే ఆ యజమాని న్యాయం దయ వంటి వాటిని పట్టుకు వేలాడితే డబ్బులు కిట్టవన్న పాఠం నేర్చుకునే పెదు తెరిచాడు

ఎక్కువ పనికి తక్కువ ప్రతిఫలం అలా దోచుకుందుకు ఎల్లలయితేనే సులభం పనిచేసే పరిసరాలకు బోలెడంత డబ్బు పెట్టి రక్షణ ఏర్పాట్లు చేయమని పిల్లలు అడగరు వాళ్ళకి తెలియదు– తాము చేసే వొళ్ళు పొరపాటు ప్రాణం తియ్యొచ్చునని ఆ యంత్రాలు కొంచెం ప్రమత్తతనయినా దారుణంగా శిక్షించి వొదులు తాయని

చిన్నవాళ్ళయితే– సమ్మెలు చెయ్యరు ఎదురు తిరగరు నోరు దురదేస్తే బూతులు కూడా తిట్టొచ్చు అయినా పెద్దవాళ్ళలాకాకుండా పడుంటారు కొట్టినా ఫరవాలేదు బాలకార్మికులకి వర్తించే చట్టాలా? అన్ని చట్టాలలాగేఅవీ కాగితాలలోనే కార్మికుల వరకూ రావు తనవంటివారు రానివ్వరు కనుక బాలకార్మికుల నైతేఎంతయినాదోచుకోవచ్చు అని ఆలోచించి ఎక్కువ మందిఎల్లలని పనిలో పెట్టుకుని ఎక్కువ లాభాలుపోగేసుకునే ఆ యజమానికి– ఎల్లల శ్రమ శక్తిని దోచుకోవడమే తప్ప వారిపట్ల జాలీ దయాచూపించడం ఎలా తెలుస్తుంది?

ఒకప్పుడు – అత్యధికంగా దోచుకో బడినది స్త్రీ కావొచ్చుకానీ యిప్పుడు దారుణంగా దోచుకోబడుతున్నది బాల కార్మికులే ఆ పసిఎల్లలకు అమాయకంగా తమ లేత కండలను కరిగించి యజమానికి అధికలాభాలు పోగెయ్యడం తప్ప యింకేమీ తెలియదు తెలిసే అవకాశమూ లేదు

ఒరేయ్ నూకరాజూ! పోయి టీపట్టుకురా కేకేశాడు యజమాని అదీ వాడిడ్యూటీయే చేస్తున్న పని ఆపి బయలుదేరాడునూకరాజు

టీ కొట్టు దగ్గరలో లేదు రెండు రోడ్లు దాటాలి వాడు నడవసాగాడు నాలుగు గంటలయిన ఎండతీవ్రంగానే ఉంది

ఆ చెట్టు దగ్గరకి వొచ్చే సరికి

చెమటలు పట్టిన ఆ వొంటికి చల్లగా తగులుతూగాలి హాయిగా నీడ అంతకంటే ఆకర్షిస్తూ గోళీలాట ఆడుతున్న వాడీడు ఎల్లలు

ఆట– పెద్దలనే ఎల్లలని చేస వొదలగలదు

ఈడు– యీడునిఆకర్షిస్తుంది ఆకట్టు కుంటుంది తన వయసు ఎల్లలనీ వాళ్ళాడుతున్న గోళీలాటనీ చూస్తూ యజమానినీ అతను చెప్పిన పనినీ కూడావిస్మరించాడు వేలెడు లేని కుర్రాడు

గాలిక మబ్బులు తొలగినట్లు – అంత వరకూ వాడి మీద రుద్దబడిన పెద్దరికం ఎక్కడికో పారిపోయింది ఇంత వరకూ వాడి వయసు తొమ్మిదే అయినా యింటిని నడిపించే పెద్దరికం బలవంతంగా వాడి నెత్తిన రుద్దేసింది కన్నతల్లి తన కోసం కూడా సంపాదించమంటూ ఆ లేత భుజాలమీద బరువు మోపేసి పెద్ద వాడిని చేస వొదిలాడు కన్నతండ్రి కూలిచ్చేటప్పుడు చిన్నవాడిగా చూసినా పనికి పెద్దని చేసేశాడు యజమాని ఇన్ని విధాలుగా యిందరి చేత వాడి

ధర్మపథం



ఏ బలం గొప్పది?

ఏపని నెరవేరాలన్నా, దానికి మానవ ప్రయత్నం, దైవబలం రెండూ అవసరమే. తలచిన పనిలో కృతార్థత్వం పొందాలంటే దానికి గట్టి ప్రయత్నం కావాలి. అలా ప్రయత్నిస్తే దైవం తోడ్పడుతుంది. తానూ ప్రయత్నించక "అదృష్టముంటే అదే జరుగుతుంది. లేకపోతే జరగదు" అని అనుకోవడం అవివేకం. ఒకవేళ తన ప్రయత్నం సఫలం కాకపోతే 'దైవం అనుకూలించలే'దని అనుకోవాలి. తన ప్రయత్నంలో లోపం లేదని కొంత తృప్తిఅయినా ఉంటుంది.

"యత్నేకృతే యదిన సిధ్యతికోఽత్ర-దోషః"

అనే ఆర్యోక్తి సుప్రసిద్ధమే కదా !

అయితే -ఈ మానవబల, దైవబలాలలో ఏది గొప్పది ? అని పరిశీలిస్తే దైవబలమే గొప్పదని చెప్పవలసి ఉన్నది.

ప్రతిభావంతులు, సర్వసమర్థులు అయినవారు ఉద్యోగంకోసం ప్రయత్నించి, ఆ ప్రయత్నం విఫలమైనప్పుడు దైవం అనుకూలించలేదనే అనుకోవాలి. అనర్హులకు ఉన్నత పదవులు లభించడంకూడా దైవానుకూల్యం వల్లనే ! శతాబ్దాలపాటు శాశ్వతంగా ఉండగలవనే ధీమాతో అధిక వ్యయప్రయాసలకోర్చి మేలైన వస్తుసామగ్రిని ఉపయోగించి కట్టిన భవనాలు తుఫానులు, భూకంపాలు మున్నగువానివల్ల నేలమట్టం కావడం చూస్తున్నాము. దైవం వక్రిస్తే సర్వనాశనమవుతుంది. అనుకూలిస్తే అల్పులు కూడా అత్యున్నతస్థితిని అందుకుంటారు. ఈ విషయాన్నే క్రింది శ్లోకం తెలుపుతున్నది.

"అ రక్షితం తిష్ఠతి దైవరక్షితం
సురక్షితం దైవహతం వినశ్యతి,
జీవత్యనాథోఽపి వనే విసర్జితః
'కృతప్రయత్నోఽపి గృహే వినశ్యతి "

ఏ రక్షణా లేనిదానినయినా దైవం రక్షిస్తుంది. గట్టిరక్షణ కలిగిఉన్నా దైవం అనుకూలించకపోతే నశిస్తుంది దిక్కులేక, అడవిలో విడువబడినవాడయినా దైవానుగ్రహంవల్లసుఖంగానే ఉంటాడు. సమస్త సౌకర్యాలూ కలిగిన ఇంటిలో ఉంటున్నా దైవం అనుకూలంగా లేకపోతే నశిస్తాడు- అని దీని అభిప్రాయం.

మానవ బలంకంటె దైవబలమే గొప్పది. అయినా నిరుత్సాహపడక యత్నించడం మన విధి.

- బులుసు వేంకటరమణయ్య

ప్రమేయమూ అంగీకారమూ లేకుండా పెద్దవాడు చేయబడిన నూకరాజు-

ఆటనీ పిల్లలనీ చూ... వాడి వయసుకి తగిన చిన్నవాడయి పోయాడు బాధ్యత బరువు పూచీ అన్నిటినీ విదిలించు కుని ఒక్కసారి వాడిలోని బాల్యం బయటపడింది

తానాడక పోయినా ఆటను చూస్తూనే అపరిమితానందం పొంద సాగాడు ఆట చూడటంలో మునిగి పోయాడు అలాగ తన వయసుకి సహజంగా మారడం నేరమని తెలియక ఆట చూడటంలో అన్నీ మరచి పోయాడు

లం కొడుకా! పన్నేసి ఎక్కువ తెమ్మంటే యిక్కడ నాటకా లాడు తున్నావా! ఆట చూస్తున్నావా! చెంప ఛెళ్ళుమనిపించిం తిట్లతో తృప్తి చెందని కన్న'తల్లి! నువ్విక్కడ కూకుంటే రేతిరి కుప్పసేప తెలాగొస్తయ్? తిట్టి కొట్టి తల్లి వెళ్ళి పోయిందో లేదో

"సోమరిపోతు నా కొడకా! పనిమాని గోళీలాట చూస్తూకూకున్నావా! ఇంక నువ్వేటి వృద్ధిలోకి వస్తావ్?

నూకరాజు వీపుమీద గుబీమని గుద్దులు, మనసు మీద తిట్లు

ఎళ్ళి పన్నేయ్ లేకపోతే రేతిరికి సంబరానికి కల్లు డబ్బులెలా? తండ్రి

"ఇక్కడ ఎచ్చావ్రా దొంగెదవా! నేచెప్పిన దేమిటి నువ్వు చేస్తున్న దేమిటి? టీ పట్టుకు రమ్మంటే ఆట చూస్తున్నావా? అక్కడ పనెవడు చేస్తాడ్రా నీ అమ్మ మొగుడు? చేతి కందిన చోటల్లా కొడుతూ తిట్లకి లంకించుకున్నాడు యజమాని

ఆ దెబ్బలకి నేలమీద పడి పోయాడు నూకరాజు ఏడుస్తూ

కన్నీటి పొరలలోంచే వాడికి- ఆడుకుంటున్న పిల్లలు కనిపిస్తున్నారు

వాళ్ళ ఆటని వాళ్ళ వయసుని చూస్తుంటే తనని తన పరిస్థితిని తలుచు కుంటూంటే

తొమ్మిదేళ్ళ నూకరాజుకి తానేం పోగొట్టుకున్నాడో ఎంత అమూల్యమైనది దోచుకోబడ్డాడో మొట్ట మొదటిసారిగా తెలిసి వొచ్చింది

ఆ పిల్లలలాగ తను ఆడుకోలేదు చాలా మంది పిల్లల లాగ తను మంచి బట్టలూ వేసుకోలేదు కాని వాడి బాధ నిజంగా అందుకు కానే కాదు ఆ మేరకి వాడు జీవితంతో రాజీపడి పోయాడు వాడని బాధిస్తున్న దొక్కటే తా నాడక పోయినా కనీసం వాళ్ళ ఆటని చూడడానికయినా నోచుకో లేదు! పి

తొమ్మిదేళ్ళ నూకరాజు ఒక్కసారి తొంభైయ్యేళ్ళ వాడిలాగ- ఏడుపులోనే- నిట్టూర్చాడు ఏం బతుకిది ఎదవ ఎతుకు ఇంతకి మించిన దౌర్భాగ్యపు వ్యవస్థ యింకేదీ ఉండదేమో పసితనంలోనే- పండు ముసలి లాగ- జీవితం మీద విరక్తి చెందడం!

నూకరాజు నలా చేస పొటలిన దెవరు?

మధురమయినదీ మళ్ళీరానిదీ అమాయకమయినదీ అతి విలువైనదీ అయిన బాల్యాన్ని దోచుకుంటూ క్షణ క్షణమూ వాడి నెత్తిన పెద్దరికపు ముళ్ళ కిరీటాన్ని తగిలిస్తున్న తల్లి తండ్రి యజమాని చిన్న పిల్లలని కూడా పనిలోకి పంపకపోతే పేదలకు రోజు గడవని వ్యవస్థ

వాళ్ళ కెవరు చెబుతారు? పిల్లల కష్టాన్ని దోచుకోడం కంటె కూడా వాళ్ళ బంగారు బాల్యాన్ని దోచుకోడం మరింత అమానుషమని చిన్న పిల్లలని చిన్నతనంలోనే పెద్దవాళ్ళని చేసే అత్యంత ఘోరమని

సీరియల్

ఆ అమ్మాయికి పెళ్ళవుతుందా?



కె. గోదావరి శర్మ

(గత సంచిక తరువాయి)

11

ఉదయం బాగా పొద్దెక్కేక లేచారు మిత్రు లిద్దరూ స్నానాలు పానాలూ ముగించి పదవు తుండగా రిక్షా ఎక్కి ఆడపిల్లల కాలేజీకి వెళ్ళేరు

కాలేజిదాకా వెళ్ళేకగానీ గుర్తు రాలేదు ఆ రోజు పబ్లిక్ హాలీడే అని అందుకేగదా ప్రసాద్ కిందటి రోజు పెర్మిషన్ తీసుకుని వచ్చేడు ఈ రోజు శలవు అవసరం లేకుండా! కాని ఈ రోజు కాలేజీకి కూడా శలవే అయివుంటుందని ఇద్దరికీ ఎందుకో తట్ట లేదు అనాలోచితంగా ఇంత తెలివితక్కువ పని చేసినందుకు ఇద్దరూ కాస్త చికాకు పడ్డారు

ఏం చెయ్యాలి? మర్నాటిదాకా వుండడానికి వీల్లేదు వాళ్ళ ఇంటికి వెళ్ళక తప్పదా? కృష్ణకి ఇష్టంలేదు ఇంటికెళ్తే ఆ అమ్మాయితో ప్రైవేట్‌గా మాట్లాడే అవకాశం వుండకపోవచ్చు పెద్దవాళ్ళ సమక్షంలో అవసరమైన ప్రశ్నోత్తరాలు ఏమీ జరగవు మహా అయితే తను మర్యాదగా ఒకటి రెండు ప్రశ్నలు వెయ్యడం ఆ అమ్మాయి అణకువగా జవాబు చెప్పడం – అందువల్ల ఒకరి గురించి ఒకరికి ఏమీ తెలియదు పెళ్ళి చేసుకోదలుచుకున్న యువతీ యువకులు గుడ్ మేనర్స్' ప్రదర్శిస్తే ప్రయోజనంలేదు నిర్మొహమాటంగా మాట్లాడుకో గలగాలి అన్ని విషయాలూ పెద్దవాళ్ళ సమక్షంలో అది అసంభవం

"ఆ శ్రీనివాస్‌ని పట్టుకుంటే? హఠాత్తుగా అన్నాడు కృష్ణ

ఆ ఆలోచన ప్రసాద్‌కి గత రాత్రే వచ్చింది శైలజని కలిసేముందు శ్రీనివాస్‌ని కలిసి వాళ్ళింటి పరిస్థితి అదీ యిటీవల ఎలావుందో కనుక్కోవాలనిపించింది కాని దానివల్ల అట్టే ప్రయోజనం వుంటుందని పించలేదు అదీకాక తాము ఈ ఊరొచ్చినట్టు శ్రీనివాస్‌కి తెలిస్తే నారాయణమూర్తి గారింట్లో అందరికీ తెలిసినట్టే అప్పుడు వెళ్ళకపోతే బాగుండదు వెళ్ళవలసిన అవసరం వుండక పోవచ్చు ఇవన్నీ ఆలోచించి శ్రీనివాస్ ప్రసక్తి ఎత్తలేదు ప్రసాద్

పట్టుకుని ఏం చేస్తాం? అన్నాడు కృష్ణ ప్రశ్నకి జవాబుగా

ఆ అమ్మాయిని యింటి దగ్గర కలుసుకుంటే బాగుంటుందా అని ఆలోచిస్తాం

ప్రసాద్ ఆలోచించాడు ఊం! సరే పద ఇంకో మార్గం ఏదీ కనబడడంలేదు ఇంతకీ యితను దొరుకుతాడో దొరకడో! ఇంటి ఎడ్రసు గుర్తుంది కదా?' అన్నాడు

ఇద్దరూ బయలుదేరారు కాలినడకనే అదృష్ట వశాత్తు వీళ్ళు వెళ్ళేసరికి శ్రీనివాస్ యింటి అరుగుమీద సైకిల్ రిపేరు చేస్తున్నాడు వీళ్ళని చూసేసరికి ఆనందంగా వచ్చేశాడు చేతిలో సూనెగుడ్డతోనే ఎగ్గట్టిన లుంగీ, కొద్దిగా మాసిన బనీను, ముఖంలో అమాయకత్వం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది

రండి లోపలకి అన్నాడు

వద్దు ఇక్కడే మాట్లాడదాం అన్నాడు ప్రసాద్

ఆశ్చర్యంగా చూశాడు శ్రీనివాస్ అదేం? ఇంత దూరం వచ్చి మా యింట్లోకి రారా? అస లెందుకు వచ్చారు – మా శైలజని చూడడానికేనా?ముందుగా లెటర్ రాయకపోయారా నాకు? ట్రైయిన్‌కి వచ్చే వాణ్ణిగా! ఇంతకీ ఏ ట్రియిన్‌లో వచ్చారు ఇప్పుడు? మా మామయ్యకి రాశారా వస్తున్నామని? యిలా అనేక ప్రశ్నలు వేశాడు కంగారుగా, కలగా పులగంగా

చెప్తాం అన్నీ తాపీగా చెప్తాం బట్టలు వేసుకురండి అలా బయటికి పోయి అన్నీ మాట్లాడుకుందాం అన్నాడు ప్రసాద్' వీలైనంత కాజువల్‌గా వుండడానికి ప్రయత్నిస్తూ గంబీరంగా అంటే వీళ్ళేదో గూఢపురాణీ కోసం వచ్చారని బయపడవచ్చు అర్భకుడు

వాళ్ళవైపు నిశ్శబ్దంగా ఒక్క క్షణం చూసి వస్తా వుండండి అని లోపలికెళ్ళాడు అయిదు నిము షాలలో బట్టలు వేసుకుని బయటకి వచ్చాడు

పదండి అలా పోయి కాస్త కాఫీ తాగుదాం అని దారితీశాడు ప్రసాద్

* * *

కాఫీ కప్పుమీదుగా మిత్రు లిద్దరూ విషయాన్ని టూకీగా చెప్పారు శ్రీనివాస్‌కి అవవతల వేరే ఒత్తిడి వుండడంవల్ల శైలజని కలిసి మాట్లాడి ఏదో ఒక నిర్ణయానికి రావడం మంచిదని ఇలా వచ్చామని చెప్పేరు అనుకోకుండా హఠాత్తుగా బయలు దేరడం వల్ల ముందు లెటర్ రాయలేకపోయా మన్నారు ఆ తర్వాత చెప్పారు – అసలు ఇంటికి వెళ్ళకుండా శైలజని కాలేజిలో కలుసుకుందా మన్న ప్లాన్ కాని తీరా ఇలాంటి పరిస్థితి ఎదురైంది

కృష్ణకి మెరుపులా ఓ ఐడియా తట్టింది. ప్రసాద్‌ని పిల్చి నెమ్మదిగా శ్రీనివాస్ వినకుండా అడిగేడు ఓ పని చేద్దామా? ఆ అమ్మాయీ వీళ్ళూ చుట్టాలేగా? పిలిపిస్తే వీళ్ళింటికి రాదూ? ఇక్కడే పెట్టుకోవచ్చు మీటింగ్" అన్నాడు

ప్రసాద్ ఒక్క క్షణం ఆలోచించాడు శ్రీనివాస్ గారూ! మీ యింట్లో ఎవరెవరు వుంటారు? అడిగేడు తర్వాత

ఈ ప్రశ్న ఎందుకొచ్చిందో అవగతంకాలేదు శ్రీనివాస్‌కి. ఏం? నేనూ మా అమ్మా అంతే ఇద్దరమే. ఏం? ఎందుకూ? అనడిగాడు

మేం మీ ఇంటిదగ్గర ఆ అమ్మాయిని కలుసుకుంటే? మీరు పిలిస్తే రాదూ మీ ఇంటికి? ఎందుకో చెప్పకండి ఊరికే రమ్మనండి చెప్పి చూశాడు కృష్ణ

శ్రీనివాస్ యిబ్బందిగా చూశాడు అడ్డంగా తలాడించాడు కష్టం నేనే తరచుగా వాళ్ళింటికి వెళుతుంటాను గాని తను ఎప్పుడోగాని రాదు మా ఇంటికి అయినా అలా పిలవడం బాగుండదు రమ్మంటే లక్ష ప్రశ్నలు వేస్తుంది ఎందుకో చెప్పేదాకా రాదు అబద్ధం చెప్పలేంకదా? వచ్చాకైనా తెలిసిపోతుంది మీ రొచ్చివున్నారు అంచేత అలావద్దు అన్నాడు నిస్సహాయంగా

సరే

పోనీ మనమే వెళ్దాం పదండి వాళ్ళింటికి నేను తీసుకెళ్తాను మిమ్మల్ని ఇంతదాకా వచ్చాక అనుమానం ఎందుకూ? ఇంతా వచ్చి తనని చూడకుండా, తేల్చుకోకుండా వెళ్ళిపోలేయ కదా అన్నాడు పెద్ద మనిషి తరహా తెచ్చిపెట్టుకుని

మిత్రు లిద్దరూ మౌనంగా ఆలోచిస్తున్నారు

అక్కడి పరిస్థితి ఎలా వుంటుందో! అంటే మనకి ఎలాంటి ట్రీట్‌మెంట్ ఎదురవుతుందో! హుం! సరే పదండి నిశ్చయంగా అన్నాడు కృష్ణ ఎలా అయితే అలా అవుతుంది ఏదో ఒకటి తేల్చుకునే

జరిగిన కథ – రెండు వారాలతో కృష్ణ, ప్రసాద్‌లు ఒకే గదిలో వుంటుంటారు. ప్రసాద్ సహాయంతో కృష్ణ ఖమ్మంలోని శైలజకి ప్రేమలేఖ వ్రాస్తాడు. శైలజ అన్నయ్య రమణారావు కృష్ణ దగ్గరికి వచ్చి వెళ్తాడు. తండ్రి ఆరోగ్యం సరిగా లేదని తెలిసి వాళ్ళ వూరు వెళ్ళి తిరిగి వస్తాడు కృష్ణ. ఆ తర్వాత ఒకనాడు స్నేహితులిద్దరూ కలిసి ఖమ్మం బయలుదేరుతారు.

వెళ్దాం అన్నాడు

ప్రసాద్ తలూపేడు

***

గేటు తీసుకుని ప్రవేశించారు ముగ్గురూ ఇల్లంతా ప్రశాంతంగా వుంది అలికిడిలేదు

అత్తయ్యా, అత్తయ్యా అని లోపలికెళ్తూ పిల్చాడు స్నేహితు లిద్దరూ వరండాలోనే నిలబడ్డారు

ఇంట్లో కామాక్షమ్మగారు ఒక్కర్తే వుంది వంటింట్లో పని చూసుకుంటూ బయటకొచ్చాక శ్రీనివాస్ వీళ్ళిద్దర్నీ పరిచయం చేశాడు మన శైలజకి లెటర్స్ రాశాడు ఈయనే అన్నాడు కృష్ణవైపు చూపిస్తూ

కృష్ణ కొంచెం యిబ్బందిపడ్డాడు ఆ పరిచయానికి

కామాక్షమ్మగారు ఏమీ సంతోషించినట్టు కనబడలేదు కూర్చోండి బాబూ అంది మధ్య గదిలో కూర్చున్నారు ఆయన లేరు మా గ్రామం వెళ్ళేరు పొద్దుటే ఇక్కడికి దగ్గరే పది పన్నెండు మైళ్ళుంటుంది రాత్రికిగాని రారు అంది కొంత సేపాగి అమ్మాయీ లేదు మార్నింగ్ షో సినిమా కెళ్ళింది వాళ్ళ స్నేహితురాళ్ళతో శలవు కదా యివాళ కాలేజీకి అంది

కృష్ణ వాచీ చూసుకున్నాడు పన్నెండున్నర కావస్తోంది ఇంక కొద్దిసేపట్లో రావచ్చన్న మాట తండ్రి లేకపోవడం మంచిదో కాదో తెలియదు ఈవిడ మాత్రం ఏమంత ఆసక్తి కనబరచడంలేదు

కూర్చోండి కాఫీ తెస్తాను అని ఆవిడ లోపలికెళ్తూ శ్రీనివాస్‌ని లోపలికి రమ్మన్నట్టు సైగ చేసింది

శ్రీనివాస్ ఆమె వెంటే లోపలికి వెళ్ళేడు భయంలేదు నే నున్నానన్నట్టు ఫ్రెండ్స్‌కి అభయం ఇస్తూ

గదినీ, వాతావరణాన్నీ పరిశీలిస్తూ కూర్చున్నారు మిత్రు లిద్దరూ కృష్ణ, ప్రసాద్ వంకకి వంగి లో గొంతుకతో ఇప్పుడు మనం ఎందుకు వచ్చామని చెప్తాం? అన్నాడు

ప్రసాద్ ఒక్కక్షణం అతడి ముఖంలోకి చూసి మా కొలీగ్ ఒకతని తోడల్లుడు -ఈ ఊరి డిప్యూటీ కలక్టరు అతనితో పని వుండి వచ్చాం సరే ఎలాగా ఈ వూరొచ్చాం కదా అని

అహా! అలాగా అన్నాడు కృష్ణ

మనవాడు ఏం చెపుతున్నాడో లోపల అంతా వున్నదున్నట్టు చెప్పెయ్యడు కదా అన్నాడు మళ్ళీ కృష్ణ

'చెప్పనీ! అదీ ఒకందుకు మంచిదే నిజం తెలియాలి మనం చెప్పలేం మరొకరి ద్వారా నైనా తెలియనీ" అన్నాడు ప్రసాద్

గుమ్మంలో అలి కిడైంది

శైలజ

ఎండలోంచి వస్తూనే పైటచెంగుతో ముఖం తుడుచుకుంటూ గదిలో ఎవరో వుండడం చూసి ఒక్కక్షణం ఆగిపోయింది చెప్పులు విడుస్తూ ఆశ్చర్యంగా చూసింది

మిత్రు లిద్దరూ ఒక్కక్షణం కంగారుపడ్డారు కుర్చీలోంచి లేవబోయాడు కృష్ణ అతడిని చేతితో వారించి ప్రసాద్ మేం వైజాగ్ నుంచి వస్తున్నాం మా ఫ్రెండ్ కృష్ణమోహన్ అన్నాడు స్నేహితుడిని పరిచయం చేస్తూ నా పేరు ప్రసాద్ అని కూడా చెప్పేడు

ఆనందం ఆశ్చర్యం సిగ్గు ఒక్కసారె ముంచెత్తాయి శైలజని ఏం మాట్లాడాలో తోచలేదు ఒక్క లిప్తపాటు కాలం అలా వాళ్ళకేసి చూస్తూ వుండిపోయింది వెంటనే తెప్పరిల్లి నమస్తే అంది చేతులు జోడిస్తూ

కృష్ణ మొహమాటంగా తలూపి నమస్తే అని గొణిగాడు

కూర్చోండి వస్తాను అని లోపలికి పరిగెత్తింది శైలజ

ప్రసాద ముఖంలోకి చూశాడు కృష్ణ ఎలా వుంది అన్నట్టు

ఊఁ! అన్నాడు ప్రసాద్ తల కిందికీ మీదికీ ఆడిస్తూ ఆ శబ్దంలో ప్రశంసకన్నా నిరుత్సాహమే ఎక్కువపాళ్ళు వున్నట్టు తోచింది కృష్ణకి

ఫొటోలో బాగా ఫెయిర్‌గా వున్నట్టుందని చెప్పేవుకదా అన్నాడు నానుస్తూ

ఎండలో తిరిగొచ్చింది కదా అన్నాడు కృష్ణ

ప్రసాద్‌కి నవ్వొచ్చింది స్నేహితుడి భుజం తట్టి మరీ ఇప్పటినుంచే సమర్ధించకు అలా అన్నాడు

కృష్ణ కొంచెం సిగ్గుపడ్డాడు

కొద్దిసేపట్లో శ్రీనివాస్ శైలజా బయటికొచ్చారు శైలజ చేతిలో ట్రేలో నాలుగు కప్పుల కాఫీ వెనకనే వచ్చింది కామాక్షమ్మగారు



ఈ అబ్బాయికి పెళ్ళవుతుందా?

ట్రే శైలజ చేతిలో వుండగానే రెండు కప్పులు తీసుకుని ప్రసాద్‌కీ కృష్ణకీ యిచ్చాడు శ్రీనివాస్ తరవాత వాళ్ళిద్దరూ రెండు కప్పులు తీసుకుని కుర్చీలో కూర్చున్నారు కామాక్షమ్మగారు మధ్య గదికీ, రేడియో గదికీ మధ్య ద్వారం దగ్గర నిలబడింది

మౌనంగా కాఫీలు ముగించారు శైలజ వంచిన తల ఎత్తలేదు

మీరూ కూర్చోండి కామాక్షమ్మ నుద్దేశించి అన్నాడు కృష్ణ పెద్దవారు మీరు నించోవడం బాగులేదు అన్నాడు మర్యాదగా

ప్రసాద్ చురుగ్గా చూశాడు కృష్ణ వైపు ఇతను మాటల్లో పెద్దవాళ్ళని ఖండిస్తాడుగాని నిజంగా పెద్దవాళ్ళెవరినైనా చూసేసరికి ఎక్కడలేని వినయమూ గౌరవమూ వచ్చేస్తాయి అసలే యీ చోట తాము మెత్తగా కనిపించకూడదు

కామాక్షమ్మగారు వచ్చి శైలజ పక్కనే కూర్చుని ప్రారంబించింది

మీ యింటి పేరు బాబూ?

చెప్పేడు

అంటే శాఖ?

చెప్పేడు

ఆహా! ఈ ఇంటి పేరు కూడా వుందన్నమాట మన వాళ్ళలో ఇటువైపు ఎవరికీ లేదులే మరి గోత్రం నాయనా?

కృష్ణకి ఇబ్బందిగా వుంది పెళ్ళి మాటల్లో ఏ ఎప్రోచ్ వదిలించుకుందామని ప్రయత్నించాడో అది తప్పడంలేదు చెప్పేడు

అయితే పరవాలేదు గోత్రాలు ఒకటైపోతే చూడు నప్పదు కదా! అంది

కొంప మునిగిపోతుంది కోపంగా మనసులోనే అనుకుని పైకిమాత్రం ఆక్‌పెర్డ్‌గా ఓ నవ్వు నవ్వేడు కృష్ణ

త్రయార్షేయమా నాయనా? అంది

తెలియదండీ అన్నాడు కృష్ణ వినయంగా పళ్ళు కొరుకుతూ తెలిసినా చెబితే పూర్తిగా ప్రవర చెప్పమంటుందేమో!

ప్రసాద్ ఆవిణ్ణి తినేసేటట్టు చూస్తున్నాడు స్నేహితుడ్ని చూస్తే కొంచెం జాలి కొంచెం కోపం కలుగుతున్నాయి

శైలజ తల వంచుకునే వుంది గోళ్ళకి వేసుకున్న నెయిల్‌పాలిష్ శ్రద్ధగా పరీక్షిస్తూ ఆ చెయ్యి కొద్దిగా వొణుకుతూంది బాగా నెర్వస్‌గా ఫీలవుతున్నట్టు వుంది

అందరికన్నా యిబ్బంది పడుతున్నవాడు శ్రీనివాస్ అతనికి ఏం చెయ్యాలో తోచడంలేదు మాట్లాడు తున్న వాళ్ళైనా ఆగి ఆగి మాట్లాడుతున్నారు మొత్తంమీద వాతావరణం ఉత్సాహకరంగాలేదు

మీ అమ్మా నాన్నగారు అంది కామాక్షమ్మ

మా గ్రామంలో వున్నారండీ కొంచెం వ్యవసాయం వుంది అది చూసుకుంటూ అక్కడే వున్నారు మా అన్నయ్యకూడా అక్కడే వుంటు న్నాడు మా నాన్నగారికి సాయంగా అన్నాడు కృష్ణ

అప్ప చెల్లెళ్ళు ఎంతమంది? అలా యింకేవేవో ప్రశ్నలూ జవాబులూ నడిచేయి ఏపీ ప్రయోజన కరమైన కావు అసహనంగా అటూ యిటూ కదులుతున్నాడు ప్రసాద్ శైలజ కూడా ఒకటి రెండు సార్లు తల్లికేసి విసుగ్గా చూసింది ఇప్పటికీ ఆ పిల్ల నోరెత్తలేదు ఆ అవకాశం రాలేదు ఉదయం సినిమా వెంటనే ఎండలో రావడం వల్ల కొంచెం తల దిమ్ముగావుంది కూడా ఈ సమయంలో తండ్రి వుంటే కొంత బా గుండుననిపించింది ఆమెకి

తిరగలి విసురుతున్నట్టు నడుస్తున్న కృష్ణ కామాక్షమ్మల సంబాషణ బోరుకొట్టింది ప్రసాద్‌కి మరి లాభంలేదు తను పీల్డ్‌లోకి దిగి ఈ జిడ్డు ఆట ఆపి ఎవరో ఒకరిని క్లీన్ బౌల్డ్ చెయ్యాలి

మీరు సంగీతం ఏమైనా నేర్చుకున్నారా? అనడిగాడు తనే సూటిగా శైలజకేసి చూస్తూ

శైలజ తలెత్తి చూసి కొంచెం తడిబడింది


ఊహుఁ అంటే కొన్నాళ్ళు వీణ ప్రాక్టీస్ చేశాను కాని బాగా రాదు అంది

కృష్ణ రక్షించావ్ అన్నట్టు ప్రసాద్‌కేసి చూశాడు శైలజకేసి తిరిగి కంటిన్యూ చెయ్యాల్సింది బాగుంటుంది వీణ అన్నాడు

శైలజ అతడివైపు విచిత్రంగా చూసింది డాక్టరు గారికి మంచి టేస్టులే వున్నట్టున్నాయే! మనిషి కూడా బాగానే వున్నాడు ఒద్దికగా కూర్చోవడం మాట తీరు చూస్తే మనిషి నెమ్మదస్తుడిలా వున్నాడు ముఖంలో తెలివితేటలు కనిపిస్తున్నాయి కళ్ళు మాత్రం ఏమిటో అంత తీక్షణంగా వున్నాయి తన చూపు అతని చూపుతో కలిసినప్పుడు ఒళ్ళు ఝల్లుమంది సిగ్గేసింది

కృష్ణా! నువ్వు ఆవిడతో ఏమైనా ప్రైవేటుగా మాట్లాడాలంటే అన్నాడు ప్రసాద్ – అలా

ఇటీవల విజయవాడలో అష్టలక్ష్మీ దర్శన ప్రదర్శన సందర్భంగా రచయిత శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిని బాగపతుల వేంకట రామశర్మ సన్మానించినప్పటి చిత్రం శ్రీమతివాసిరెడ్డి కనకదుర్గ (ముఖ్య అతిది)ను కూడ ఈ చిత్రంలో చూడవచ్చు



చెయ్యమని సూచిస్తూ

కృష్ణ కామాక్షమ్మవైపు చూశాడు ఆవిడ అయిష్టంగా ముఖంపెట్టింది కాని తెచ్చిపెట్టుకుని నవ్వి అలాగే శైలూ అతన్ని గదిలోకి తీసుకెళ్ళు అక్కడ కూచుని మాట్లాడుకోండి అంది వాళ్ళు లేచివెళుతూంటే ఈయనా ఇవాళే ఇంట్లో లేకపోవడం అని గొణుక్కుంది

తను కామాక్షమ్మకి దొరికిపోతాడేమో ననిపించింది ప్రసాద్‌కి కాని తప్పదు వెంటనే శ్రీనివాస్ వైపు తిరిగి ఆ ఏమండీ! ఏమైంది మీ వైజాగ్ ఇంటర్వ్యూ అంటూ సంభాషణ ప్రారంబించాడు

శ్రీనివాస్ ఏదో జవాబు చెప్పేడు ప్రసాద్ ఇంకేదో అడిగాడు ఈ విదంగా కామాక్షమ్మని సంబాషణలోకి రానివ్వకుండా జాగ్రత్తపడ్డాడు కొంతవరకు కాని తర్వాత తప్పలేదు

* * *

ఆ గది కొంచెం ఇరుగ్గా వుంది సగానికిపైగా పట్టెమంచమూ పరుపులే ఆక్రమించాయి మిగతా సగ బాగంలో ఓ వైపు టేబులూ కుర్చీ మరోవైపు ఆరడుగుల అల్మైరా టేబుల్‌మీద ఇక్ష్వాకుల కాలంనాటి రేడియో బొషాణం అంత వుంది క్రీం కలర్లో ట్యూనింగ్‌కీ దానికీ పియానోలా మెట్లున్నాయి రేడియోమీద ముందు ప్రక్కలా అనేకవస్తువులూ కాగితాలూ చెదిరి పడివున్నాయి

ఫ్యాను వేసింది శైలజ

కూర్చోండి అన్నాడు కృష్ణ మొదటగా

పర్వాలేదు

పర్వాలేదు కాబట్టే కూర్చోమంటున్నాను పర్వా వుంటే వద్దనేవాడినిగా! మొదట ఎవో కుజో కుల్లైనా వెయ్యాలి వాతావరణం తేలికపడితేగాని స్వేచ్ఛగా మాట్లాడుకోవడం కుదరదు

చూడండి! నేను మిమ్మల్ని క్రాస్ ఎగ్జామిన్‌చేసి మార్కులు వెయ్యడానికి రాలేదు అంచేత నిర్భయంగా స్వేచ్ఛగా మాట్లాడొచ్చు మీరు నెర్వస్‌గా ఫీల్ అవాల్సిన పనిలేదు అన్నాడు కృష్ణ

తలూపింది శైలజ

నా ఉత్తరం అందిందా? రెండోది? మీ దగ్గర్నుంచి జవాబు వస్తుందని చూశాను ఈలోగా ఇదిగో ఇక్కడికే రావాల్సివచ్చింది అన్నాడు

ఎందుకు రావాల్సివచ్చిందో అడగలేదు శైలజ సారీ రిప్లయి రాయలేదు అంటే మీ ఉత్తరం మా పేరెంట్స్‌కి పెద్దగా నచ్చలేదు కొంచెం గొడవ జరిగిందిలెండి అంది మెల్లగా

కృష్ణ శ్రద్ధగా వింటున్నాడు

ఇలా లెటర్స్ రాయడం మా వాళ్ళకి అంతగా ఇష్టంలేదు ముఖ్యంగా మా మదర్‌కి ఈ రెండో లెటర్ చూశాక మరి రాయొద్దనేశారు కొంచెం ట్రెడిషనల్ పీపుల్ కదా అంది

ఆ హాఁ! అన్నాడు కృష్ణ ఒక అమ్మాయితో

ఒంటరిగా మాట్లాడుతుంటే అందరూ అనుకునే టట్టుగా ఏమీ లేదే! మాట తడబడడం కాళ్ళు వణకడం చెమట పట్టడం – ఏమీ లేదు కూల్‌గా మామూలుగానే వున్నాడు తను అంతేకాదు ఎదురుగా వున్న పిల్ల భవిష్యత్తులో తనకి భార్య కావచ్చునన్న ఊహ కూడా తనలో ఏమీ చలనం కలిగించలేదంలేదు తన లాంటి రొమాంటిక్ భావాలు వున్నవాళ్ళకి ఈ సమయంలో ఎంత థ్రిల్ వుండాలి! మనసున మల్లెలు మాలలూగినట్టు కనిపించని వీణ లేవో కదలి మోగినట్టు ఏ జన్మలలోనో వాసనలు తలయెత్తి భావస్ఫురణ జనానాంతర సౌహృదాని అనిపించినట్టు – ఎలా వుండాలి! ఏమీ లేదే! ఎక్కడో ఏదో శృతి తప్పింది ఇద్దరి హృదయాలూ ఒకే అలవరుసలమీద పనిచెయ్యడంలేదు

కృష్ణ మౌనంగా వుండడంచూసి తనే మాట్లాడింది శైలజ నాకు మాత్రం మీ అభిప్రాయాలన్నీ నచ్చాయి మా వాళ్ళతో పోట్లాడి అయినా మీకు లెటర్ రాద్దామనే అనుకుంటున్నాను అంది ధైర్యం తెచ్చుకుని

కృష్ణకి ఏం మాట్లాడాలో తెలియలేదు అంటే తను ఆ పిల్లకి నచ్చేస్తున్నాడన్న మాట! మరి తన సంగతి?

కామాక్షమ్మగారు ద్వారంలో కొచ్చింది ఏం బాబూ! భోజనాలు చెయ్యకూడదూ – ఒంటి గంట దాటింది! అంది కృష్ణనుద్దేశించి

అబ్బే ఎందుకండీ కుర్చీలోంచి లేస్తూ అన్నాడు కృష్ణ ఇంతలో ఆమె వెనక్కి ప్రసాద్ వచ్చాడు వద్దని కృష్ణని సైగచేస్తూ

వెళ్ళిపోతామండీ! మా ఫ్రెండ్ ఆయన యెదురు చూస్తుంటాడు డిప్యూటీకలెక్టరు లెండి మా కోలీగ్‌కి తోడల్లుడు అన్నమాట వాళ్ళింటికే వచ్చాం. అతను ఎదరు చూస్తూంటాడు మా కోసం అన్నాడు ప్రసాద్

అదేమిటి! భోజనాల సమయంలో వెళ్ళిపోతారా? వాళ్ళింట్లో రాత్రి తిందురుగాని లెండి అంది కామాక్షమ్మ

లేదండీ సాయంకాలం ట్రెయిన్‌కి వెళ్ళిపోవాలి అన్నాడు కృష్ణ రేపు శలవులేదు మా ప్రసాద్‌కి కూడా అన్నాడు

నా కేనేమిటి? నీకూ ఏదో ముఖ్యమైన మేజర్ ఆపరేషన్ వుందన్నావుకదా రేపు! అన్నాడు ప్రసాద్ కన్నుగీటుతూ

ఇద్దరూ ఇబ్బందిగా మొహంపెట్టి నిలబడ్డారు

ఉండిపోండి అంది శైలజ మెల్లగా

ఆ గొంతులోని అభ్యర్థనకి లొంగిపోయాడు కృష్ణ సరె అన్నాడు

ప్రసాద్ కోపంగా చూశాడు అతని వంక

(ఇంకావుంది)

20 పాఠకులకో సవాల్! టిట్ ఫర్ టాట్

రేటెంతో తెల్సుకోకుండా యింటర్వ్యూ తీసేసుకోడమేనా?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ 'రిపార్టీ', గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్టవచ్చినట్లుండరాదు కార్డు మీద మాత్రం రాయాలి ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం ప్రచురించిన రెంటికి రు 25, రు 15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.

20–5–'89 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!

–సం.

చాలా మంది వెంటనే రిపార్టీల వర్షం కురిపించారు కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి వాగ్బాణాలు స్థలాభావం చేత వేయలేకపోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహ పడక మళ్ళీ ప్రయత్నించండి!

సం

మల్లెపూలు వద్దు, మంచి గంధం వద్దు అంటావ్! నువ్వేం రసికుడవయ్యా!

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"తగ్గు తగ్గు రంభా! నేనిప్పుడు విశ్వామిత్రుణ్ని!"

–ఆర్ మన్మధరావు (నల్గొండ)

★ రు 15 బహుమతి పొందిన రిపార్టీ :

"అయ్యప్ప దీక్షలో వున్న వాణ్ని పట్టుకొని ఏమిటా సరసం?"

–జి విజయలక్ష్మి (హిల్ కాలనీ)

మరికొన్ని వాగ్బాణాలు

"ముక్కు దిబ్బడేసింది! అవెందుకు ఖర్చు దండగ!" –జి. సోమశేఖర్ (తుని)

"గోంగూరా వద్దు.. ఆవకాయా వద్దు అంటావ్! నువ్వేం ఆంధ్రుడవయ్యా!"

–జి. శారద (విశాఖపట్నం)

"మత్తెక్కించే నీ కళ్ళు... మైమరపించే నీ వొళ్ళు చాలు!"

–చెన్నరాజు (కొత్తగూడెం).

లక్కీ పేర్లు

వి జయరామిరెడ్డి (కర్నూలు), వి. నరసింహస్వామి (రాజమండ్రి) మర్రి భాస్కరుణి (మెట్‌పల్లి), ఎం. శివశంకరప్రసాద్ (ధర్మవరం), ఎస్. పవన్‌కుమార్ (వేములవాడ), టి. రామకృష్ణ (విజయనగరం), సుధీర్‌బాబు (టంగుటూరు), ఎ. శ్రీనివాసరావు (పాలకొల్లు), కె రామారావ్ (హైదరాబాద్), పి సత్యనారాయణ (కొత్తవాడ), వై రాజశేఖర్ (ఏలూరు), బి ఎస్ కుమార్ (ఇంకొల్లు), ఎస్ ఏ జి. మోహనరావు (తామరకొల్లు), ఎన్. శివానంద్ (బెల్లంపల్లి), టి. సత్య (వరంగల్)

వారఫలం

12–5–1989 నుండి 18–5–1989 వరకు

మేషం: విందులతో, వినోదాలతో కాలక్షేపం రాజకీయ మిత్ర సమాగమం రాజకీయ వాదులతో గోష్టి కళారంగాభివృద్ధి క్రీంచిట్ కార్యసాధన ప్రతిబా సంపత్తులు వికసించుట 16, 17 తా లందు కార్య విజయం

వృషభం. ప్రయాణం చేయనున్నారు వృత్తియందు వికాసమున్నది సాదు సజ్జన సాంగత్యమున్నది రాజకీయంగా మేలున్నది మాటకు విలువ చేకూరనున్నది అనుకొన్న పనులు సానుకూలం కానున్నవి గ్రహించాలి, 19, 20 తా లందు యత్న కార్యానుకూలం

మిథునం. వారం పూర్వార్థం యోగదాయకం అనుకూల దాయకం ఆనందదాయకం శుబదాయకం ప్రయాణాలుంటాయి సబాగోష్టులు కాలక్షేపా దులతో కాల వ్యయం అయినా శుబదాయకమే 18 19, 20 తా లందు అప్రయత్న ధనలబ్ధి

కర్కాటకం ఏ విషయం ఎలాగున్నా మీ వ్యాపారానికి ఎలాంటి లోపంరాదు మాట చెలామణికి లోషం లేదు రాజకీయ వ్యవహారాలకు లోపంలేదు రవి బుధ, శుక్రులు అనుకూలించు వారం అబిప్రాయబేదాలు బందుమిత్రులతో రావచ్చు జాగ్రత్త! 16 17 తా లందు కళారంగ ప్రసిద్ధి

సింహం వారారంభంలో ప్రయాణాలుంటాయి అదిక వ్యయం ఆడంబరాలకు కావచ్చు బందు మిత్రులతో యిబ్బంది రావచ్చు కాలక్షేపాదులతో కార్య క్రమాలకు ఆటంకాలు రావచ్చు గ్రహించండి 19 20 తా లందు దూర ప్రాంతాలకు వెళ్ళుట సంబవం తద్వారా బహుళ ప్రసిద్ధి

కన్య. వారారంభంలో ప్రయాణాలు ఉంటాయి వస్తు వాహన సేకరణకు అనుకూలం విద్యావేత్తల సహాయ సహకారాలుంటాయి ప్రజారంగాన ప్రసిద్ధియున్నది ఉత్తముల సహకారమున్నది ఉద్యోగాలలో అమిత ప్రోత్సాహం వెల్లివిరుస్తుంది 16 17 తా లందు వృత్తియందుగాని వ్యాపారమందుగాని అదికాబివృద్ధి

తుల వృషబ గురుడు మిదున కుజుడు లాబదాయకుడు విందు వినోదాలతో కాలక్షేపం శుబకార్యాలోచనలుంటాయి వృత్తి ఉద్యోగాలందు వికాసం రాజకీయానందం 15 16 తా లందు దనలబ్ధి

వృశ్చికం ముఖ్య వ్యాపార వ్యవహారాలు శనివారంలోగా ముగించండి బందుమిత్రులు సహకరింపనున్నారు అప్రయత్న దనలబ్ధి ఆరోగ్య వృద్ధి ఐశ్వర్యాబి వృద్ధికి ఆస్కారం 18 19 తా లందు సబా గౌరవం దనవృద్ధి

ధనుస్సు ఎవరు మిత్రులో ఎవరు కారో తెలియక యిబ్బంది పడతారు ఆదాయ లోపంరాదు ప్రయాణం చేయాలని ఉబలాట పడుతారు కాని సాగిరావు కార్యానుకూలత యున్నది రాజకీయ రంగాన అబివృద్ధికరమైన వారంగా గ్రహించాలి 19 20 తా లందు సుఖశాంతులు స్త్రీమూలకానందం

మకరం నల్గురిలో ప్రతిష్ఠకు ఆకరం ఆరోగ్యాబివృద్ధి ప్రజారంగాన అబివృద్ధి కృషి లోపం జరగనిచో సర్వ విధాల అనుకూలమే శనివారమందు యత్నకార్య సిద్ధి, కళారంగాబి వృద్ధి సినీ రంగాన చేసిన యత్నాలు సర్వ శుబదాయకం 18, 19 20 తా లందు అదికాదాయం ఉత్సాహజనకం

కుంభం. నూతన మిత్రులను కలిసికొంటారు నూతన వ్యాపారమందు మీ తెలివితేటలు పది మందిలో శ్లాఘనీయం అధికార వృద్ధి చెప్పదగిన దినం రాజకీయాలందు అదిక గౌరవం 'దీపం ఉండగనే యిల్లు చక్కదిద్దుకోవాలి' మీరెరుగరా! 17 18, 19 తా లందు గృహ వసతి, ఆనందోత్సాహాలు

మీనం: ఆదాయమున్నది వ్యాపార లాబమున్నది ప్రయాణాలు సుకరంగా సాగిపోతాయి వృత్తి యందు వికాసమున్నది అబిమానించేవారున్నారు గ్రహించండి 18 19 20 తా లందు సబారంగాన ప్రసిద్ధి కార్యానుకూల్యత గ్రహించాలి

- విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

"ఆస్కార్" కథ

ప్రతి యేడాది ఉత్తమ చిత్రాలకు యిచ్చే ఆస్కార్ అవార్డు 1988 వ సంవత్సరానికి రెయిన్ మ్యాన్ కు లభించిన విషయం పాఠకులకు విదితమే

అసలు ఆ ఆస్కార్' అనే మాట ఎలా వచ్చింది, ఎందుకు వచ్చింది దాని పుట్టు పూర్వోత్తరాలేమిటో ఎంత మందికి తెలుసు?

ఉత్తమ చిత్రం ఉత్తమ నటన మొదలగు వాటికి 'అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వారు బహుమతిగా యిచ్చే విగ్రహాన్ని ఆస్కార్' అని అంటారు 1928 లో సెడ్రిన్ గిబ్బన్స్ అనే కళాకారుడు ఈ విగ్రహానికి రూపకల్పన చేశాడట 13 అంగుళాల ఎత్తు, ఎనిమిది పౌనుల బరువు గల మెటల్‌తో తయారు చేయబడిన ఈ విగ్రహంపై బంగారు పూత పూస్తారు ఇలినాయిలోని డాడ్జ్ ట్రాఫీ కంపెనీనే గత 60 సంవత్సరాలుగా ఈ విగ్రహాన్ని తయారు చేసి యిస్తున్నదట


ఈ విగ్రహాన్ని చూడగానే అకాడమీ ఆఫీసులోని లేడీ లైబ్రేరియన్ మార్గరెట్ 'ఆ ముఖం అచ్చు మా అంకుల్ ఆస్కార్ లా ఉన్నది అన్నదట బెట్టీ డేవిస్ తను విడాకులిచ్చిన మొదటి భర్త పేరు హార్మాన్ ఆస్కార్ నెల్సన్ అని ఆ విగ్రహాన్ని ఆస్కార్‌తో పోల్చిందట అందుకని అప్పటి నుంచి ఆ విగ్రహానికి 'ఆస్కార్ అని పేరు వచ్చిందని కథలుగా చెప్పుకుంటారు

ఈ అవార్డును అందజేసే అకాడమీని 1927 లో హాలీవుడ్‌లోని 36 మంది కలిసి స్థాపించారట సినిమా అనేది చవకబారు వినోదం అందించేదన్న దురబిప్రాయాన్ని తొలగించటం ధ్యేయంగా పెట్టుకొని ఈ అకాడమీ స్థాపించబడిందట దీనికి ప్రథమ అధ్యక్షుడిగా డగ్లస్ ఫెయిర్ బాంక్స్ వున్నాడు ఈ అవార్డుల పోటీలో పాల్గొనే చిత్రం కనీసం ఒక వారం రోజులు లాస్ ఏంజిలిస్‌లో ప్రదర్శింపబడి వుండాలట ఫిలిం పరిశ్రమ నామినేషన్‌లు దాఖలు చేస్తుంది నిర్ణయం మాత్రం అకాడమీ సభ్యులదే బహుమతి ఎవరికి వచ్చింది చాలా రహస్యంగా వుంచుతారట

రోగి డాక్టరుపై చిరాకు పడ్డాడు
మీరిచ్చే మందుతో ఈ జ్వరం తగ్గేట్టు లేదు బాగా చెమటపడితే జ్వరం దిగిపోతుందట, అందువల్ల చెమట పట్టేందుకు ఏమైనా వ్రాసివ్వండి
అయితే అలా కూర్చోండి నా ట్రీట్‌మెంట్‌కు బిల్లులేసి యిస్తాను


* * * * *

టీచర్ అడిగాడు పిల్లల్ని
చంద్రుడిపై వ్యాసం రాయమంటే అలా కూర్చున్నారేం?
ఈ రోజు అమావాస్య సార్ ఠక్కున చెప్పారు అందరూ



రాము ఎర్రకోట ఎక్కడ వుందో చెప్పు
తెలీదు సార్
తెలీదు అయితే బెంచీ ఎక్కి నిలబడు
సార్ బెంచీ ఎక్కినా కనబడడంలేదు
ఆఁ ?!
–కె వి మధుసూదనరావు

అడిగిన ప్రశ్నకు సమాదానం చెప్పకుండా కొక్కొరోక్కో అంటావేమిట్రా? టీచర్ గద్దించింది
కాదండీ వీళ్ళ నాన్నగారు కోళ్ళమీద రీసెర్చ్ చేస్తుండగా పుట్టాడండీ వీడు, అసలు



సంగతి చెప్పాడు ప్రక్కబెంచీ కుర్రాడు
కొక్కొరోక్కో అన్నాడు 'అవునండీ' అన్నట్టు!

* * * * *

ఏంటో దినా ఉన్నట్టుండి యింత నల్లగా మారిపోయా



రేంటి?
ఈ మధ్య బ్యూటీ పార్లర్‌కి వెళుతున్నాగా!
–కోలపల్లి


మీ పెద్దమ్మాయి సంగీత మినహా మిగతా యిద్దరమ్మాయిలు తెల్లగా చాలా



అందంగా వున్నారండి' పొగుడుతూ అన్నది రాణి
'మా పెద్దమ్మాయి సంగీత పుట్టిన తరువాతే మా ప్రక్క పోర్షన్‌లోకి రామారావుగారు అద్దెకు దిగారు అని చెప్పి నాలిక్కరుచుకుంది లక్ష్మి

* * * * *

అన్ని సబ్జెక్టులలో జీరో మార్కులే వచ్చాయేం? గద్దించి అడిగాడు తండ్రి కృష్ణమూర్తి
అన్నింటికీ సమంగా న్యాయం చేకూర్చాను వినయంగా చెప్పాడు కొడుకు నాగేంద్ర
–శ్రీకొండ



అర్ధరాత్రి వేళ పైగా అమావాశ్య దొంగతనమెలా చేసావ్ అడిగాడు లాయర్ సందేహంగా
వచ్చే అమావాస్య రానీండి చేసి చూపిస్తా అన్నాడు ముద్దాయి అలవాటుగా
–ఎల్ పి చంద్ర

కస్టమర్ 'ఏమయ్యా సర్వరూ! పప్పులు, నూనెదర తగ్గి వారం రోజులైనా మీ హోటల్లో గారెల దర తగ్గలేదెందుకని?
సర్వరు 'మరి ఈ గారెలు నూనె దర తగ్గకముందు చేసినవి కదండీ!'
కస్టమర్ 'ఆఁ !?'
–ఎస్ శ్రీనివాసమూర్తి

పుస్తకాల పేజీ

★ శ్రీరామ నామ మహిమ

అనువాదకుడు పురాణపండ రాధాకృష్ణమూర్తి పుటలు 18 వెల అయిదు రూపాయిలు ప్రతులకు పురాణపండ రాదాకృష్ణమూర్తి జయశ్రీ టాకీస్ కుడివైపు సందులో రాజమండ్రి-4

★ విశ్వదాత, గౌతమబుద్ధ (నాటకాలు)

కర్త శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి పుటలు 35 వెల పది రూపాయలు ప్రతులకు చక్రవర్తి ప్రచురణలు సి-132 హెచ్ ఎ ఎల్ కాలనీ హైదరాబాద్- 500042 లేదా శ్రీమతి చక్రవర్తి జయలక్ష్మి ప్లాట్ నెం 104 లలితానగర్ హైదరాబాద్- 500044

★ సైబ పద చిత్రాలు (కావ్య సంపుటి)

నిజామాబాద్ ఇందూరు బారతి వారి రూపకల్పనే ఈ సంపుటి వెల ఎనిమిది రూపాయిలు ప్రతులకు ఇందూరు బారతి అకృతి ఆర్ట్ స్టూడియో జవహర్ రోడ్ నిజామాబాద్ -503001

★ నటనదీక్షాపరుడు డా చంద్ర శేఖరం

రచయిత కృష్ణానంద్ పుటలు 248 వెల నలభై రూపాయిలు ప్రతులకు రంగజ్యోతి బుక్స్ అబిరామపురం మద్రాస్- 600018 తెలుగు నాటక రంగంలో ప్రఖ్యాతులైన వారిని గూర్చిన పుస్తకాలు లేవనే కొరతను ఈ పుస్తకం తీర్చగలదు

★ వినోద వీధి (సమస్యా పూరణములు)

రచయిత కొవలిపురపు రామచంద్రరావు పుటలు 78 వెల పది రూపాయలు, ప్రతులకు కొవలిపురపు రామచంద్రరావు కేరాఫ్ పెమ్మరాజు బాపిరాజుగారు పెమ్మరాజు వీధి అత్తిలి -534134 ప గో జిల్లా

★ శ్రీరామ రక్షాస్తోత్రమ్

సంచాలకుడు పురాణపండ రాదాకృష్ణమూర్తి వెల ఉచితం, ప్రతులు కావలసిన వారు పోస్టేజి నిమిత్తం ఓ రూపాయి విలువ గల పోస్టల్ స్టాంపును పంపాలి ప్రతులకు పురాణపండ రాదాకృష్ణమూర్తి జ్ఞాన మహాయజ్ఞ కేంద్రం రాజమండ్రి

★ శివరంజని (ఖండకావ్య సంపుటి)

రచయిత కె రామచంద్రరావు పుటలు 94 వెల పన్నెండు రూపాయలు ప్రతులకు కె రామచంద్రరావు కేరాఫ్ పెమ్మరాజు బాపిరాజు గారు, పెమ్మరాజువారి వీధి అత్తిలి- 534134

★ భావగోపి (పద్యకృతి)

రచయిత శ్రీ కూచి సూర్యప్రకాశశర్మ పుటలు 88 వెల పది రూపాయలు ప్రతులకు కె సూర్య ప్రకాశ శర్మ రిటైర్డు స్పెషలు గ్రేడు తెలుగు పండితుడు శాఖవీధి అనకాపల్లి విశాఖపట్నం జిల్లా

★ హాస్య రస లతాంతం- కొంతం

రచయిత్రి శ్రీమతి ఎం సీతారమాదేవి పుటలు 150 వెల ఇరవై రూపాయలు ప్రతులకు శ్రీమతి ఎం సీతారమాదేవి కేరాఫ్ ఎల్ రాంప్రసాద్ హెచ్ నెం 13 12 10, సాయిబాబా గుడి వీధి తాడేపల్లి గూడెం ఏదో ఒక సందేశం అందించాలన్న తలంపు ముని మాణిక్యం రచన ద్వారా సిద్ధింప చేసుకున్నారు రచయిత్రి పరిశోధనల కోసం సమర్పించే సిద్ధాంత వ్యాసాలలో వుండదగిన ప్రమాణాలతో బాటుగా ఒక కథ లాగా నవల లాగా చదివించిన సీతాదేవి గారి విశ్లేషణా సామర్థ్యానికి ఈ గ్రంథం ఒక మచ్చు తునక

★ చెన్నకేశవ సూక్తావళి

రచన మల్లెం చెన్నకేశవులు పుటలు 44 వెల పది రూపాయలు ప్రతులకు మల్లెం జయలక్ష్మీ దేవి 9/185 నబీకోట కడప నేటి సమాజానికి అద్దం పట్టే రచన

★ "బుద్ధం శరణం గచ్ఛామి" (నాటికల సంపుటి)

రచన ఎం జానకిరామ్ వెల అయిదు రూపాయలు ప్రతులకు శ్రీమతి ఎం శ్యామలాదేవి 10 204 రవీంద్రనగర్ కడప-516003 అశోకుని జీవితంలో కల్గిన ముఖ్య పరిణామ ఘట్టం ఈ బుద్ధం శరణం గచ్ఛామి

★ సోమలింగ శతకం

రచన కన్నెకంటి ప్రబాకరశాస్త్రి పుటలు 26 వెల మూడు రూపాయలు ప్రతులకు కె ప్రబాకర శాస్త్రి పార్వతీ సదన్ 12 16 17/3 ప్రకాష్ నగర్ నరసరావుపేట- 522602

★ వెలుగు రేఖలు


రచయిత కన్నెకంటి ప్రబాకరశాస్త్రి పుటలు 36 వెల రెండు రూపాయలు ప్రతులకు కె ప్రబాకరశాస్త్రి పార్వతీ సదన్ 12-16 17/3, ప్రకాష్‌నగర్ నరసరావుపేట- 522602 వెలుగు రేఖలు నిజానికి వ్యాసాలు కావు బావ తరంగాలు

★ యుగపురుషుడు శ్రీకృష్ణుడు

సంకలనకర్త సంధ్యా వందనం శ్రీనివాసరావు పుటలు 59 వెల అయిదు రూపాయలు ప్రతులకు గాయత్రీ ఆశ్రమం వ్యాస్ వైదిక సేవా సమాజము 12 10 586/6 వ్యాస్ నగర్ సీతాఫల మండి సికింద్రాబాద్- 500361 దీనిని చదివిన పాఠకులు దర్మ సంస్థాపనకై కృషి సలిపిన శ్రీకృష్ణుడు ఎంతటి గొప్పవాడో తెలుసుకొని మహాపురుషుల జీవిత చరిత్రలను కలుషితం చేస్తున్న రచనలను రచయితలను ప్రోత్సహిస్తున్న పత్రికలను ఎదుర్కొని సాహితీ కాలుష్యం తొలగించాలని రచయిత ఆశ

★ ద్రావిడ సాహిత్య సేతువు ఆచార్య చల్లా

రచయిత ద్వా నా శాస్త్రి పుటలు 80 వెల పది రూపాయలు ప్రతులకు డి దుర్గ చల్లావారి వీధి అమలాపురం- 533291 తూ గో జిల్లా



సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ళ నుడి కట్టు –10

ఆధారాలు

నిలువు


1 రాజుల రక్షణ దీనిమీదే ఆదారపడి వుంటుంది
2 రావణుని అన్న డబ్బున్నవాడు
3 కాళిదాసు యక్షుడు వీడితో నే ప్రేమ సందేశం పంపాడు క్రింద నుండి
4 మన మూల పురుషుడి చరిత్ర
6 గిరీశం దీంట్లో వున్నాడు
7 అదది కాలు జారితే ఇలా అంటారు
8 పల్లిలో అందరికి తెలియాలంటే ఇది వెయ్యాలి
12 క్రిందనుండి పోరాడండి
14 మోసగాడ్ని ఇలా అంటారు
15 తో డుగా వుండటం

అడ్డం

1 అభిమానదనుడు
4 కవ్వములో అక్షరం మార్చండి కోమలంగా ఉంటుంది
5 విశ్వామిత్రుడి పేరు చెప్పగానే ఈమె గుర్తుకు వస్తుంది
7 కాలు జారితే ఇదే జరుగుతుంది
9 సైన్యాధిపతి
10 కుక్క తిరగబడ్డది
11 ఎనిమిది నిలువు కొద్దిగా మారి మ్రోగింది
13 దేవతలు రాక్షసులు పాల సముద్రాన్ని ఈ పని చేశారు
15 తూణములో వుండేది
16 వట్టిదయిపోవటం

ఆదారాలున్నాయి నుడికట్టు గళ్ళు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపినవారికి రు 200/- లు బహుమతి లభిస్తుంది- ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు ఆన్సర్లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది తుది నిర్ణయం సంపాదకునిదే! – సం

గడువుతేది : 18-5-1989



ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన వారిపేరు

పూర్తి చిరునామా

పిన్‌కోడ్

సాహితీ పజిల్

గళ్ళ నుడి కట్టు –8

బహుమతులు

1 సా	గ	ర	2 ము	■	3 స	త్య	భా	4 మ
రం	■	■	క్కె	■	ర	■	■	నో
గ	■	■	5 ర	6 ధ	ము	■	■	జు
7 ము	ఖా	8 రి	■	ర	■	9 చె	వు	డు
■	■	10 పు	లి	■	11 గూ	న	■	■
12 భ	ద్రు	డు	■	13 క	■	14 టి	ర	15 అ
వ	■	■	16 ఇ	ను	17 ము	■	■	తి
భూ	■	■	రు	■	ర	■	■	బ
18 తి	మ్మ	రు	సు	■	19 శ	కుం	త	ల

వందలాది పాఠకులు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు వారందరికీ మా అభినందనలు! కాని సరియైన సమాదానం ఈసారి ఒక్కరూ పంపలేకపోవడం ఆశ్చర్యంగావుంది! అయితే ఒక్క తప్పుతో 26 మంది పంపించారు! లాటరీ తీయగా యీ క్రింది పదిమంది పేర్లు వచ్చాయి! బహుమతి మొత్తం రు 200/- లను ఈ పదిమందికి సమానంగా పంచగా ఒక్కొక్కరికి రు 20/-లు చొప్పున వచ్చాయి త్వరలో ఈ బహుమతులు నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి! ఒకరు ఎన్ని కూపన్ లైనా పంపవచ్చును, కాని తెల్లకాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు – సం

ఒక్క తప్పుతో పంపి బహుమతి పొందినవారు

బి టి రంగారావు (శ్రీకాకుళం), డాక్టరు శివభూషణం (కర్నూలు), సుసరాపు సింహాచలం (విశాఖపట్నం), జి రామ లింగేశ్వరరావు (తాడిపత్రి), ఎం వేంకటరామాచార్య (విజయవాడ), ఇ ఆర్ కె శాస్త్రి (వారణాసి), టి దినేష్ (గుర్తూర్), పి వి ఎన్ ప్రభాకరశర్మ (నాగాయలంక), డి ఫణికుమార్ (హైదరాబాద్), ఎస్ మాధవి (వరంగల్)

సరియైన జవాబులు

నిలువు

1 సారంగము
2 ముక్కెర
3 సరము
4 మనోజుడు
6 ధర
8 రిపుడు
9 చెనటి
12 భవభూతి
13 కను
15 అతిబల
16 ఇరుసు
17 మురశ

అడ్డం

1 సాగరము
3 సత్యభామ
5 రథము
7 ముఖారి
9 చెవుడు
10 పులి
11 గూన
12 భద్రుడు
14 టిరఅ
16 ఇనుము
18 తిమ్మరుసు
19 శకుంతల

బహుమతి పొందిన లేఖ

ఆశ్చర్యం

పత్రిక స్థాపించి 81 సం.లు అయినదంటే చాలా ఆశ్చర్యంగా వున్నది ఎందుచేతనంటే నాకు తెలిసినంత వరకు అన్ని కష్ట, నష్టాలను భరించి ఇన్ని సంవత్సరాలు దిగ్విజయంగా నడచిన పత్రిక, ఇది ఒక్కటే అని నా నమ్మకము. మనకు స్వాతంత్ర్యం రాకపూర్వమే ఇది స్థాపించబడిన దంటే స్వాతంత్ర్యసమర పోరాటంలో పత్రిక కూడ తన వంతు కర్తవ్యాన్ని దిగ్విజయంగా నెరవేర్చినదన్నమాట. మన స్వాతంత్ర్య సమర పోరాటయోధులు ఏ ఆశయంతోనైతే మనకు స్వాతంత్ర్యం తీసుకు వచ్చారో అది నెరవేరకపోగా మన దేశ భవిష్యత్తు నానాటికీ దిగజారి పోతున్నది కానీ పత్రిక 1908 సం.లో ఏ ఆశయంతో నైతే తన సంస్థను స్థాపించినదో దానికి కట్టుబడి ఎన్ని ఒడిదుడుకులు లొచ్చినా తన పంథాను మార్చుకొనకుండా ఈ మధ్య వస్తున్న అనేక పత్రికలలో తనదైన ప్రత్యేకతతో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించినది. ఘనత చరిత్ర కలిగిన పత్రిక గురించి వ్రాయాలంటే నా వయస్సు చాలదని జంకుగా వుంది ఇన్నాళ్లు ఒక్క అభిప్రాయం వ్యక్తం చెయ్యటానికి కూడ సాహసించలేక పోయాను ఎటువంటి, అసభ్యత లేకుండా అటువంటి రచనలకు తావివ్వకుండా ప్రింటింగ్ విషయంలో ఎంతో నీట్‌గా, సంపాదకీయం అద్భుతంగా చిన్న పెద్ద అందరికీ గౌరవప్రదమైన పత్రికగా దిగ్విజయంగా 81 సం లు పూర్తి చేసుకుని సమధికోత్సాహంతో మరెన్ని వసంతాలు పూర్తి చేసుకోవాలని వువ్విళ్ళూరుతూ నిత్య నూతనంగా వెలుగొందుతున్న మా అభిమాన పత్రికా నీ కివే మా ధన్యవాదాలు పత్రికలో వచ్చిన మార్పులు గురించి సోదర పాఠకులు తెలియ జేస్తున్నారు.

– నేలపూడి రేణుక, అంబాజీపేట

నామం

14–20 పత్రికలో 47వ పేజిలో శ్రీదేవి నామమెంతో రుచిరా అన్న సినీ బిట్ చదివా శ్రీదేవి పేరులోని శ్రీ అని పెట్టుకుంటే ఆమెలా పేరొస్తుందని చాలా మంది శ్రీ అని వచ్చేట్టు పెట్టుకుంటున్నారు నాకంత పేరు రాకూడదని నాపేరులో 'శ్రీ తీసేశాను

– నివాస్, కొత్తగూడెం

పంచశూలమ్

డియర్ ఎడిటర్ 7-13 ఏప్రిల్ ఉగాది సంచికలో ప్రారంభించిన విఖ్యాత రచయిత

వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

విశ్వప్రసాద్‌గారి "పంచశూలమ్" సీరియల్ అమితవేగంగానే సాగుతోంది ఇటువంటి సీరియల్స్ "సీరియల్ నవలా పుస్తక పథకం" ప్రకారం ప్రచురించితే మీ పాఠకులు నవలను ఫైల్ చేసుకొని ఒక పుస్తకంగా మార్చుకొని చదువ కలుగుతారు మా(మి) పత్రికకుకించిత్ "యిది"గా కూడా వుంటుంది

-యం జి మోహన్, ధర్మవరం

* ఇప్పుడు మాత్రం? మీరు కత్తిరించి ఫైలు చేయవచ్చునే (సం)

కథలు కావాలి

మీరు మీ (మా) పత్రికలో 5 సీరియల్స్ వేస్తున్నారు సీరియల్స్ తగ్గించి కథలు ఎక్కువగా వేయమని ప్రార్థన

– యు శ్యామసుందర్ పృథివాకనగరం ●

Printed and published by S Nageswararao for Nageswararao Estates L'
at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA 520 003
Editor VEERAZEE, Chief Editor S RADHAKRISHNA
Phones Editorial 75667 Business 61247 61248



త్రివేణి నేటి పౌడర్ సంస్థ వారు తయారు చేసిన సరిక్రొత్త తీపి వక్కపొడి'ని యిటీవల విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో త్రివేణి అధిపతి శ్రీ దేసు వెంకట సుబ్బారావు మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నప్పటి దృశ్యం

'సోన' మసాలా పొడులు

బ్రూక్‌బాండ్ ఇండియా లిమిటెడ్‌వారు ప్రత్యేకమైన బంగారు రంగు పాలిథిన్ కవర్లలో భద్రపరుపబడిన తాజాదనం, కమ్మని వాసన గల ఆరు రకాలయిన మిశ్రమ మసాలా పొడులను విడుదల చేస్తున్నట్టు కంపెనీ ఉపాధ్యక్షులు శ్రీ.

అప్-ఇప్-అప్స్

ఎమ్ జి ఎమ్ రట్నెన్ తెలియజేశారు

కొనుగోలుదారుని అవసరాలకు తగినట్టు వివిధ రకాల వస్తువులను ఉత్పత్తి చేసి బ్రూక్‌బాండ్ కంపెనీ పేరు గాంచింది ఆ కంపెనీ కాఫీ టీలకు అదనంగా 1971 లో మసాలా పొ[illegible] చేయడం ప్రారంభించింది 1982 [illegible] నుంచి కంపెనీవారు ఈ మసాలా 'పొడులను 'సోన' అ[illegible] పేరుతో అమ్మకం చేస్తున్నారు [illegible]ంభ దశలో కేవలం నాలుగు పట్టణాలలో అమ[illegible] ప్రారంభిం[illegible] నేడు దేశవ్యాప్తమయింది

ఈ రోజు భారతీయ గృహిణుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గరమ్ మసాలా కూరపొడి



మీట్ మసాలా, సాంబార్ పొడి చారుపొడి చనా మసాలా మిశ్రమ పొడులను ఇంట్లో తయారు చేసుకున్న దానితో సమానమయిన స్వచ్ఛమయిన కారం పొడి, పసుపుపొడి, మిరియాలపొడి మొదలైన పొడులను ఈ కంపెనీ అందజేస్తున్నది

నెలరోజులయినా వాసన చెక్కు చెదరక పోవడం ఈ పొడుల ప్రత్యేకత ●